# వరంగల్ వార్త



వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 08, ఆగష్టు 2024 | 16 పేజీలు


## చేనేత వస్త్రాలు చిరస్థాయిగా నిలిచిపోవాలి



జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా 16లో..

# సస్పెన్షన్ అన్యాయం...



2లో..

## కండక్టర్‌కు అండగా తోటి ఉద్యోగుల ఆందోళన

## బస్టాండ్‌లో నిలిచిన బస్సులు

**జనగామ టౌన్, ప్రభాతవార్త :** గర్బిణీ మహిళకు కండక్టర్ సీటు ఆపినందుకు ప్రయాణీకులతో తలెత్తిన వివాదం చివరకు సదరు కండక్టర్‌ను సస్పెండ్ చేసే వరకు వచ్చింది. దీంతో కండక్టర్ భూక్యశంకర్‌కు మద్దతుగా తోటి ఉద్యోగులు బస్‌డిపోలో విధులను బహిష్కరించి ధర్నాకు పూనుకున్న సంఘటన జనగామ జిల్లాకేంద్రంలోని బస్టాండ్‌లో బుధవారం నెలకొంది. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఈనెల 1వ తేదీన జనగామ ఆర్‌టీసీ డిపోకు చెందిన ఎక్స్‌ప్రెస్ బస్సు హన్మకొండ నుంచి ఉప్పల్‌కు వెళ్లుతుంది. ఈ క్రమంలో దేవన్నపేట గ్రామానికి చెందిన అఖిల అనే మహిళ ఉప్పల్ వెళ్లేందుకు గాను హన్మకొండ బస్టాండ్‌లో బస్సుఎక్కి కండక్టర్ సీటువెనుకాల కూర్చోగా ఈమె పక్కనే మరోక మహిళ ఒక చిన్నబాబుతో కూర్చున్నట్లు తెలిసింది.

## ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడమే లక్ష్యం



2లో..

- రాష్ట్ర ఆర్థిక సంఘం ఏర్పాటు
- ఆర్థిక సంఘం కమీషనర్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య

**హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త:** గ్రామీణ స్థానిక సంస్థల, పట్టణ స్థానిక సంస్థల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర ఆర్థిక సంఘం కమీషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య పేర్కొన్నారు. గ్రామీణ పట్టణ స్థానిక సంస్థల అభివృద్ధికి కావలసిన విధులను సమకూర్చుకునేందుకు కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సులు చేయడం జరిగిందని కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్ర స్థానిక సంస్థల అభివృద్ధికి గాను నిధుల మంజూరులో జాప్యం లేకుండా సిఫార్సు చేసిన నిధులను మంజూరయ్యేలా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి వరంగల్ జిల్లా 2వ ఆర్థిక సంఘం సమీక్షా సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమీషనర్లు, జడ్పీసీఈవో, ఎంపిడివో, డిపివోలు, ఇతర శాఖల అధికారులతో తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, స్థానిక,పట్టణ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు.

## ఆహార భద్రత చట్టం పటిష్టంగా అమలు చేయాలి

రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్



2లో..

**హనుమకొండ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :** ఆహార భద్రత చట్టం పటిష్టంగా అమలు చేయాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, రాష్ట్రఫుడ్ కమిషన్ సభ్యులు సభ్యులు ఓరుగంటి ఆనంద్, మౌకుంట్ల భారతి,రంగినేని శారద, బి.జ్యోతిలతో కలిసి అధికారులతో ఆహార భద్రతపై సమీక్ష నిర్వహించారు.




# ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడమే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తమ ప్రాంతాలల్లో చేసిన అభివృద్ధి పనులపై పూర్తి సమాచారం అడిగి తెలుసుకున్నారు. 73,74 రాజ్యాంగ సవరణ ద్వారా స్థానిక సంస్థలకు నిధులు కేటాయించడం జరిగింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 2431, 243వై ఆదేశం ప్రకారం స్థితిగతులను సమీక్షించడానికి, ఆర్థిక వనరుల పంపిణి సిఫార్సు చెయ్యడానికి రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ప్రగామపంచాయతీల అధికారుల, విధులు తెలంగాణ పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 52 ప్రకారం గ్రామ పంచాయతీల విధులు, బాధ్యతలు ఎవరు మర్చిపోకూడదని అన్నారు. మన రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వచ్చేలా మీరు మీ కృషి గొప్పదని కొనియాడారు. తదనంతరం తమ తమ ప్రాంతాల్లో చేసిన అభివృద్ధి పనుల వివరాలు పూర్తి సమాచారం మీ దగ్గర భద్రపరుచుకునేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రంలోని ఆస్తి పన్నుపై మళ్లీ పూర్తి రివ్యూ చేయ్యలని కోరారు. విద్యుత్ చార్జీల భారం పడకుండా ప్రతిచోట సోలార్ పవర్ ప్లాంట్లను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి జాతర సమయాల్లో హోడింగ్స్ పై పన్నులు వసూలు చేయాలని, ప్రతి గ్రామ పంచాయతీలలో క్రమం తప్పకుండా ప్రతి 60 రోజుల్లో గ్రామ సభ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్య, ఇతర అభివృద్ధి పనులకు గాను సకాలంలో నిధులు అందుబాటులో ఉన్నట్లయితే ప్రతి పనులను త్వరితగతిన పూర్తి చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆ దిశగా ఆర్థిక సంఘం జిల్లాలకు స్పెషల్ ఫండ్ అనేవి మంజూరు చేయాలని కోరారు. బకాయిలో ఉన్న ప్రతి గ్రామ పంచాయతీకి ప్రభుత్వ పనుల చెల్లింపులు వాటికి అయిన నిధులు వెంటనే మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం సెక్రటరి అండర్ మెంబర్ సెక్రటరి స్మితసబర్వాల్, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, ఆర్థిక సంఘం మెంబర్స్ రమేష్, నెహ్రూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆహార భద్రత చట్టం పటిష్టంగా అమలు చేయాలి

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజులుగా జిల్లాలో పర్యటించి అంగన్‌వాడీ కేంద్రాలు వసతి గృహాలు, రేషన్ దుకాణాలను తనిఖీ చేశామన్నారు. పేదలు, విద్యార్థులు, గర్భిణిలుకు ఆహార భద్రత కింద అమలుచేస్తున్న కార్యక్రమాలు ప్రభుత్వం నిరేదశించిన ప్రమాణాల మేరకు అందాలని చైర్మన్ గోలి శ్రీనివాస్ తెలిపారు. అంగన్‌వాడీ వ్యవస్థ మరింత మెరుగుపడాలన్నారు. ప్రభుత్వ పాఠశాల, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనం సక్రమంగా మెను ప్రకారం నాణ్యంగా పౌష్టిక ఆహారం అందేలా చూడాలనానరు. సరైన ఆహారాన్ని అందించకపోతే పై అధికారులకు ఫిర్యాదు చేయవచ్చన్నారు. నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలి, విధిగా మెనూను అమలు చేయాలన్నారు. కేజీబీవీలో విద్యార్థుల ఎత్తుకు అనుగుణంగా బరువు లేకపోవడం గమనించడం జరిగిందని, అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికలు రక్తహీనత ఉన్నట్లు గమనించామని, వారికిపౌష్టికమైన ఆహారం అందించాలన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, అంగన్‌వాడీల్లో అందుస్తున్న పౌష్టికాహారం, వసతి గృహాల్లో ఆహార పదార్థాలు సక్రమంగా అమలు చేయాలని తద్వారా రాష్ట్రానికి మంచిపేరు తీసురావాలన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ వసతి గృహాల్లో ఆహారం అందించడంలో ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. వృద్దులకుబయోమెట్రిక్‌లో వేలు ముద్ర పడకపోవడం వల్ల రేషన్ షాప్ నుండి బియ్యం తీసుకోలేకపోతున్నామని కమిషన్ దృష్టికి రాగా, పై అధికారుల దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ రాష్ట్ర ఫుడ్ కమిషన్ క్షేత్ర స్థాయి తనిఖీలలో గుర్తింఇన లోటు పాట్లను సంబంధిత శాఖల అధికారులను తక్షణమే సరి చేసుకోవాలి అన్నారు. కేజిబివి విద్యార్థుల హాస్టల్లకు మెను కొరకు 2017 సంవత్సరంలో నిర్ణయించిన ధరల ప్రకారం నిత్యవసర వస్తువులు మంజూరు చేస్తున్నారని దీనిని రివైంజ్ చేయాల్సిన అవసరం ఉందని కోరారు. రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు మోహన్ మాట్లాడుతూ ఆహారభద్రత చట్టముపై ప్రభుత్వ అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి వుండాలని అన్నారు. ఏమైనా సమస్య ఉంటే లిఖిత పూర్వకంగా జిల్లా కటెక్టర్ మరియు కమిషన్‌కు పంపిస్తే మా వంతు కృషి చేస్తామని అన్నారు. ఫుడ్ కమిషన్ సభ్యురాలు రంగినేని శారద మాట్లాడుతూ ఆహార భద్రత చట్టం పటిష్టంగా అమలు చేసేలా అధికారులు బాధ్యతగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇన్సిట్యూటిషన్లలో హాస్టల్స్‌లో ఫిర్యాదులుపెట్టే ఏర్పాటు చేయాలని, చౌక ధరల దుకాణంలో పంపిణీ చేస్తున్న సరుకుల వివరాలు ప్రదర్శించాలని, ప్రభుత్వ వినతి గృహ పాఠశాల్లో అవసరమైన కిచెన్ గార్డెన్స్ పెంచాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్డిఓ కౌసలాయదేవి, జడ్పీసీఈవో రాంరెడ్డి, డీఎస్ఓ శివప్రసాద్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, సివిల్ సప్లై అధికారులు, సంబంధిత శాఖ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సస్పెన్షన్ అన్యాయం...



మొదటి పేజీ తరువాయి

బస్సు కాజిపేట స్టేజీవద్దకు రాగానే అక్కడ గర్బవతితో ఉన్న మరో మహిళ బస్సు ఎక్కి నిలబడి ఉండగా బస్సులో ఉన్న ప్రయాణీకులు మహిళ గర్బవతితో ఉన్నదని తెలుపడంతో కండక్టర్ శంకర్ కూడా లేవమనడంతో ఇద్దరి మధ్య జరిగిన వాగ్వాదం అనంతరం బస్సును నిలిపివేయించిన మహిళ అఖిల మడికొండ వద్ద కండక్టర్ ఫోటోలు, బస్‌నెంబర్ ఫోటోలు తీసి ఈవిషయమై ట్విటర్‌లో ఆర్‌టీసీ ఎండి సజ్జన్నార్‌కు పోస్టుచేసినట్లు తెలిసింది. దీంతో ఎండి ఆదేశాల మేరకు జనగామ డీఎం రెండురోజుల క్రితం అఖిలను జనగామ డిపోకు పిలిపించి జరిగిన విషయమై రాతపూర్వకంగా తీసుకుని మంగళవారం రాత్రి కండక్టర్ భూక్యశంకర్‌ను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. దీంతో ఎలాంటి విచారణ లేకుండా మహిళ ఇచ్చిన పిర్యాదుపై సస్పెండ్ చేయడం సరైంది కాదని బాధిత కండక్టర్ శంకర్ తన భార్యాపిల్లలతో కలిసి బుధవారం టీఎంయు జనగామ ఆర్‌టీసీ డిపోసెక్రటరీ వీఎస్ఆర్.రెడ్డి, ఎస్‌డబ్ల్యుఎఫ్ జనగామ డిపో యూనియన్ అధ్యక్షులు ఎనగందుల సతీష్ ఆధ్వర్యంలో ఆర్‌టీసీ డిపో మెయిన్‌గేట్‌ముందు ధర్నాకు దిగడంతో బస్టాండ్‌లోని బస్సులు అన్ని ఎక్కడివక్కడే నిలిచిపోయాయి. దీంతో ప్రయాణీకులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. కాగా, ధర్నా విషయం తెలిసిన వరంగల్ రీజినల్ మేనేజర్ సంఘటన స్థలానికిచేరుకుని కార్మికులతో చర్చించి 15రోజుల్లో సస్పెన్షన్ ఎత్తివేసి ఇదే డిపోలో తిరిగి పోస్టింగ్ ఇస్తాం అని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. దీంతో బస్సులు యధావిధిగా అన్నిరూట్లలో బయలుదేరాయి.

# ట్విట్టర్ ఆర్టీసి కార్మికుల పాలిట కట్టరే అయ్యింది

## ఆందోళనలో ఆర్టీసి కార్మికులు
## జనగామ డిపోలో హై టెన్షన్
## రగులుతున్న జనగామ డిపో
## ఎక్కడి బస్సులు అక్కడే నిలిపివేత
## కార్మిక సంఘం నాయకుల ఖండన

ప్రభాతవార్త- బాలసముద్రం:

ఆర్టీసి బస్సుల్లో ఎక్కె కొంత మంది ప్రయాణికులు వారు చేసే తప్పుని కప్పిపుచ్చుకుంటూ డ్రైవర్ కండక్టర్‌లపై తప్పుడు రిపోర్టర్‌తో ఆర్టీసి ఎండి వీ.సజ్జనార్‌కి ట్విట్టర్‌లో పెట్టడంతో ఎండి వి.సజ్జనర్ స్థానిక అధికారులకు రిపోర్ట్ చేస్తూ ఎంక్వయిరీ పెట్టమని చెప్పడం స్థానికంగా ఎంక్వయిరీ చేసే అధికారులు ప్రాథమికంగా సరైన విచారణ చేయకుండానే ఆర్టీసి నిబంధనలు ఎంవియాక్ట్‌కు విరుద్దంగా ఒకేసారి చార్జిషీటు సస్పెన్షన్ ఆర్డర్ ఇస్తున్నాడు. తాజాగా జనగాం డిపోలో 02-08-2024న ఒక మహిళ నిండు గర్భిణీతో బస్సు ఎక్కింది. బీ.శంకర్ అనే కండక్టర్ గర్భిణీ స్త్రీలకు కేటాయించిన సీట్లలో కూర్చున్న మహిళని సీట్ ఇవ్వాలని బస్సులోని ప్యాసింజర్లతో పాటు కండక్టర్ కోరగా ఆ మహిళా ఆగ్రహించి అందర్ని తన ఇష్టం వచ్చినట్లు తిట్టి తిరిగి ఉల్టా కండక్టర్‌పై ట్విట్టర్లో ఎండికి ఫిర్యాదు చేస్తే ఎండి ఆదేశించిన జనగామ డిపో అధికారులు వాస్తవాలు పరిశీలించకుండా డిపోలో జరిగిన ప్రాథమిక విచారణలో కండక్టర్‌ది తప్పు లేదని తెలిసినప్పటికి అన్యాయంగా సస్పెండ్ చేయడాన్ని టిజిఎస్ఆర్టీసి జక్ ఖండించింది. ఇట్టి సంఘటనపై ఉన్నతాధికారులు చొరవ తీసుకొని సరైన విచారణ జరపకుండానే అక్రమంగా సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ అక్రమ సస్పెన్షన్ను ఎత్తివేసి జనగామ డిపో కార్మికులు చేప్టి అంతేకాక చీటికి మాటికి ప్రతి ఒక్కరు కండక్టర్లపై డ్రైవర్లపై కొంత మంది ప్రయాణికులు ట్విట్టర్‌ను ఆయుధంగా ఉపయోగించి ఎండికి తప్పుడు ఫిర్యాదు చేస్తూ అనేక మంది ఉద్యోగాలు ఉడబీకే విధంగా ప్రయాణికులు ప్రవర్తించడాన్ని యావత్ ఆర్టీసి కార్మికులు నిరసిస్తున్నారు. ఎండి ఆర్టీసి కార్మికులపై వచ్చిన ఫిర్యాదును ట్విట్టర్ వేదకగా తీసుకోకుండా ప్రయాణికులు చేసే కంప్లైంట్ వ్రాతపూర్వకంగా ఉండాలని ప్రాథమిక విచారణకు కంప్లైంట్ చేసే వారు తప్పకుండా వచ్చి ఎంక్వయిరీ ఇవ్వాలని అలాంటి ఆర్డర్ను ఎండి ఇవ్వాలని ఆర్టీసి కార్మికులు కోరుతున్నారు. అంతేగాని ట్విట్టర్ను వేదికగా తీసుకొని సరైన సాక్షాదారాలు లేకుండా అక్రమ సస్పెన్షన్లు చేయవద్దని యావత్ తెలంగాణ ఆర్టీసి కార్మికులు ఎండిని కోరుతున్నారు. ఉద్యోగ భద్రత లేని ఉద్యోగాలతో దినదిన గండం నూరేళ్ల ఆయుష్షుగా ఉందని ఏ జన్మలో ఏ పాపం చేశామో ఆర్టీసి కార్మికులపై పుట్టాము అంటూ తమ యొక్క ఆవేదన వెలిబుచ్చుతున్నారు. ఇప్పటికైనా పై అధికారులు కింది అధికారులకు తగిన సూచనలు ఇవ్వాలని వారు కోరుతున్నారు.

# చేనేత వారసత్వ సంపదను కాపాడుకోవాలి

## పోపా అధ్యక్షులు డాక్టర్ పోతాని రాజేశ్వరప్రసాద్

పరకాల, ఆగస్టు 7, ప్రభాతవార్త

చేనేత వారస్వ సంపదను కాపాడుకోవాలని, చేనేత కార్మికులకు వచ్చే అన్ని సంక్షేమ పథకాలను అభిశృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పరకాల పోపా అధ్యక్షులు డాక్టర్ పోతాని రాజేశ్వరప్రసాద్ కోరారు. బుధవారం జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని పద్మశాలీ సేవా సంఘం పోపా ఆధ్వర్యంలో చేనేత కార్మికులకు సన్మానం, స్వీట్లు పంపిణి చేశారు. వెల్లంపల్లి చేనేత సొసైటి, పరకాల శ్రీనివాస చేనేత సొసైటి చేనేత కార్మికులకు బట్టలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా డా.రాజేశ్వరప్రసాద్ మాట్లాడుతూ చేనేత వస్త్రాల వల్ల ఆరోగ్యం వస్తుందని, చర్మ వ్యాదులు రావని, అంతేకాక శరీరాన్ని చల్లగా ఉంచుతాయని అందువల్ల ప్రతి ఒక్కరు చేనేత వస్త్రాలను ధరించి చేనేత రంగాన్ని కార్మికులను కాపాడాలని, చేనేతలకు ప్రోత్సాహం ఇవ్వాలని కోరారు. చేనేత రంగంలో సమస్యలు కళ్ల ముందు కనిపిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సమగ్ర కార్యచరణ ఊసే లేదని పేర్కొన్నారు.

ప్రభుత్వ వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహిస్తున్నట్టుగా చేనేత రంగాన్ని ఆదుకోవాలని కార్మికులు కోరారు. ప్రభుత్వ సిబ్బంది యూనిఫామ్‌లకు కళ్యాణలక్ష్మి, షాదిముబాకర్, గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫారాలకు చేనేత వస్త్రాలు అందజేసిన చేనేత కార్మికులకు పని కల్పించి ఆదుకోవాలని కోరారు. చేనేత కార్మికులకు వర్క్ షెడ్‌తో కూడిన ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, చేనేత సహకార సంఘాలకు చేనేత కార్మికుల బ్యాంకు రుణాలు మాఫీ చేసి వెంటనే 80 శాతం సబ్సిడీ ద్వారా రెండు లక్షల రూపాయల రుణాలు ఇవ్వాలని కోరారు. చేనేతరంగ అభివృద్ధికి బడ్జెట్లో 2000 కోట్లు నిధులు కేటాయించి ఖర్చు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు మార్త బిక్షపతి, సీనియర్ జర్నలిస్ట్, పద్మశాలి సేవా సంఘం మాజీ అద్యక్షుడు మెందు రవీందర్, శ్రీనివాస్, చేనేత సొసైటి చైర్మన్ మంత్రి రాజేందర్, పోపా ప్రధాన కార్యదర్శి దుంపేటి నాగరాజు, ఉపాధ్యక్షుడు కొమాకుల రాజేందర్, ప్రచార కార్యదర్శి రాచర్ల శ్రీధర్, పద్మశలి సంఘం రూరల్ అధ్యక్షుడు ఐత సాంబయ్య, వెల్లంపల్లి సొసైటి చైర్మన్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం... పచ్చదనంలో పాల్గొనాలి

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత
## పరకాల శాసన సభ్యుడు రేవూరిప్రకాష్‌రెడ్డి

పరకాల, ఆగస్టు 7, ప్రభాతవార్త

ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంపై అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుదవారం పరకాల మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ కమీషనర్ నర్సింహా కౌన్సిలర్లతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పచ్చదనం- పచ్చదనం కార్యక్రమంలో అందరు కలిసికట్టుగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ఒక్కరు వారి యొక్క బాధ్యతగా తీసుకొని స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని తమ తమ వార్డుల్లో విస్తృతంగా నిర్వహించాలన్నారు. వర్షాకాలంలో నిత్యం ప్రజలు డెంగీ మలేరియా జ్వరాల భారిన పడుతుండడంతో వారి గురించే ప్రతిష్టాత్మకంగా చేపట్టామన్నారు. నియోజకవర్గ ప్రజలు అనునిత్యం వారి యొక్క పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఎలాంటి జబ్బున భారిన పడకుండా జాగ్రత్తలను వహించాలని ఎలాంటి చిన్న జ్వరం వచ్చినా అజాగ్రత్త వహించకుండా తక్షణమే డాక్టర్లను సంప్రదించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని, తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాదులపై ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, వైద్యశాలల ఆవరణంలో విధిగా నిత్యం పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సంబంధిత అధికారులు సిబ్బందిని ఆదేశించారు. అందరి భాగస్వామ్యంతో పచ్చదనంలో భాగంగా ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటాలన్నారు. పట్టణంలోని వార్డులలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు మొక్కలు నాటే కార్యక్రమాలను ముమ్మరం చేయాలని ఆయన దేశించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు మొక్కలు నాటే కార్యక్రమాలు, ప్రతి ఇంటలో మొక్కలు నాటే విధంగా చూడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు ఆయా శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేను నిద్రపోను మిమ్మల్ని నిద్రపోనివ్వను

### తీసుకునే వేతనాలకు న్యాయం చేయాలి
### చేసే పనులు ప్రజలకు ఉపయోగపడాలి
### సమీక్షా సమావేశాలకు రాకుంటే సహించేది లేదు



*గూడూరు, ఆగస్టు 7, ప్రభాతవార్త*

'నేను నిద్రపోను...మిమ్మల్ని నిద్రపోనివ్వ ను...ఈ ఐదేళ్లు నన్ను భరించాల్సిందే...ప్రజా సమస్యల పరిష్కారం కొరకు పూర్తి స్థాయిలో ధృష్టి సారించి విధులు నిర్వహిం చాలి...ప్రభు త్వానికి మంచి పేరు తేవాలి..విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు' అంటూ మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అధికారులను ఆదేశించారు. గూడూరు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో మాట్లాడారు. వివిధ శాఖల పని తీరు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ వర్షాకాలంలో ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా ఉండే విధంగా అధికార యంత్రాంగం వారిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సీజనల్ వ్యాధుల బారి నుండి తప్పించుకునే విధంగా ప్రజలకు అవగాహన కలిగించే లక్ష్యంతోనే ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. కేవలం ఫోటోలకు, సోషల్ మీడియాలకు మాత్రమే పరిమితమయ్యే విధంగా తూతూ మంత్రంగా పని చేయకుండా చేసే ప్రతి పని ప్రజలకు ఉపయోగ పడే విధంగా అంకితభావంతో చేయాలన్నారు. తీసుకునే వేతనాలకు న్యాయం చేయాలన్నారు. ప్రతి నెల మండలంలో వివిధ శాఖల అధికారుల పనితీరుపై సమీక్షలు నిర్వహిస్తానన్నారు. సమావేశాలకు హాజరు కాని అధికారులపై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. అవసరమైతే సస్పెన్షన్‌కు కూడా వెనకాడేదిలేదన్నారు. తాను కష్టపడతానని అదేవిధంగా అధికారులు కూడా కష్టపడాలని అన్నారు. ఈ వర్షాకాలం సీజన్‌లో మూడు మాసాలు గ్రామ స్థాయిలో పంచాయతి కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు, వైద్య సిబ్బంది సమన్వయంతో సమిష్టిగా భాధ్యతలు నిర్వహిస్తే ఏ సమస్య కూడా ప్రజల దరికి చేరదన్నారు. ఇప్పటికే డెంగీ, మలేరియాలు పాజిటివ్ కేసులు గుర్తించిన ప్రాంతాలను రెడ్ జోన్‌లుగా ప్రకటించి యుద్ధ ప్రాతిపదికన నివారణ చర్యలు చేపట్టాలన్నారు. మంచినీటి వనరుల క్లోరినేషన్, మురికాలువలు శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లడం, నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమలు వ్యాప్తి చెందకుండా ఆయిల్ బాల్స్ వేయడం వంటి చర్యలు చేపట్టాలని, కనీసం నెలకొకసారైనా గ్రామాల్లో ఫాగింగ్ చేయించాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత పాటించే విధంగా ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. వర్షాలకు కుంట కట్టలు, చెరువు కట్టలు తెగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పారిశుద్య పనుల నిర్వహణ విషయంలో తాను క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేపడతానని, ఎక్కడ లోపం కనిపించినా అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఐసిడిఎస్, విద్యా విభాగాల సమీక్ష సందర్భంగా ఎమ్మెల్యే పలు సూచనలు చేసారు. ప్రభుత్వం నూతనంగా అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుందని, ఎల్‌కెజి నుండి 3వ తరగతి వరకు అంగన్వాడీ కేంద్రాల్లో పూర్తి చేసుకున్న విద్యార్థులు 4వ తరగతి నుండి డిగ్రీ వరకు ఒకే ప్రాంగణంలో పూర్తి చేసే విధంగా ఇంటిగ్రేటెడ్ క్యాంపస్‌లు ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదన్నారు. డ్రాపౌట్స్ అనే వారు లేకుండా విద్యాశాఖాధికారులు పూర్తి స్థాయిలో కృషి చేయాలన్నారు. అదే విధంగా అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహార లోపంతో భాధపడుతున్న పిల్లలను గుర్తించి వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. వర్షాకాలంలో రోడ్లు ధ్వంసం కాకుండా చూసుకోవాలని, ప్రధానంగా కెజి వీల్స్‌తో ట్రాక్టర్లు రోడ్లపై తిరగకుండా చేయాలని, చెప్పినా వినకుండా అదే విధంగా చేస్తే నేరుగా జరిమానాలు విధించాలని అధికారులను కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కన్నా విద్యుత్ వినియోగం ఇప్పుడే మెరుగ్గా ఉందని తాజా లెక్కలు తేల్చాయని, అయితే క్షేత్రస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా విద్యుత్ సరఫరా విషయంలో ప్రభుత్వం బదనాం అయే పరిస్థితి ఉందని, అధికారులు దీనిపై ధృష్టి సారించి గ్రామాలలో విద్యుత్ వినియోగదారుల సమస్యలకు వెంటనే స్పందించి పరిష్కరించాలని, విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. విద్యుద్దీకరణకు దూరంగా ఉన్న గ్రామాల్లో వెంటనే విద్యుత్ లైన్ల ఏర్పాటుకు సర్వే చేసి చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలో ఆరు రూట్లలో ఆర్టీసి బస్సులను పునరుద్దరించేందుకు ప్రతిపాదించడం జరిగిందని, మహబూబాబాద్ జాతీయ రహదారిపై ఉన్న నక్కబండ నుండి ఎర్రకుంటతండా మీదుగా మట్టెవాడ, గూడూరుకు బస్సు సర్వీస్ ప్రారంభించాలని నర్సంపేట డిఎంను కోరారు. అదేవిధంగా మండలంలోని భూపతిపేట గ్రామం వద్ద గతంలో ఉన్న బస్‌షెల్టర్ మాయమైందని, ఆ స్థానంలో హోటల్ పెట్టారని, నెలరోజుల్లో అక్కడ తిరిగి బస్‌షెల్టర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డిఎంను ఆదేశించారు. గూడూరు-కేసముద్రం, గూడూరు-నెక్కొండ రూట్లలో బస్సులు ప్రారంభించాలన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను తమ ప్రభుత్వం ఒకటొకటిగా నెరవేరుస్తూ వస్తున్నదని, రైతు రుణమాఫీ అమలు చేస్తున్నదన్నారు. వ్యవసాయ రుణం పొందిన ప్రతి రైతుకు రుణమాఫీ వచ్చేలా అధికారులు ధృష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 52 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పంపిణి చేసారు. ఈ సమీక్షా సమావేశంలో డిటిడిఓ మాలోతు సైదా, తహసిల్దార్ స్వేత, ఎంపిడిఓ వీరస్వామి, విద్యుత్ ఎడి కవిత, మార్కెట్ వైస్‌చైర్మన్ నరేష్‌రెడ్డి, నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి, ఎంపిఓ సత్యనారాయణ, ఎటిడిఓ భాస్కర్, ఐబి డిఇ ఉపేందర్, వైద్యాధికారులు యమున, రాంబాబు, ఎసిడిపిఓ విజయలక్ష్మి, ఎన్ఓ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా తీజ్ నమిజ్జన వేడుకఅలరించిన బిందె నృత్యాలు

*గూడూరు, ఆగస్టు 7, ప్రభాతవార్త*



తీజ్ ఉత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం గూడూరులో తీజ్ నిమజ్జన వేడుకలను వైభవంగా నిర్వహించారు. గత నెల 30న గూడూరులో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సామూహిక తీజ్ వేడుకలను ప్రారంభించారు. ఈ క్రమంలో పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో అప్పటి నుండి బుధవారం వరకు నిత్య వేడుకలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఉత్సవాలు ప్రారంభమైనప్పటి నుండి ముందుగా నిర్ణయించిన ప్రకారంగా వారం రోజుల పాటు ఘవ్ గాలెరో, తీజ్ బోయేరో, బోరేడి తీజ్, డమోలీ, గణ్‌గౌర్ తీజ్ కార్యక్రమాలు నిర్వహించారు. చివరిరోజైన బుధవారం తీజ్ వెరాయేరో, కడావో తీజ్ పేరుతో ముగింపు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ఖమ్మం నుండి పిలిపించిన బిందెల బృందం వారి నృత్యాలు ప్రత్యేకతను సంతరించుకున్నాయి. ఈ వేడుకల్లో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ ముఖ్య అతిథిగా పాల్గొనగా ఊరేగింపు నిర్వహించారు. తొలుత తీజ్ శిబిరం నుండి పోలీస్‌స్టేషన్ రోడ్డు వరకు అక్కడి నుండి శిబిరం వరకు ఎమ్మెల్యేతో కలిసి ఊరేగింపు నిర్వహించారు. అనంతరం శిబిరం వద్ద భోగ్‌బండారో వేడుక నిర్వహించి తీజ్ దేవతలకు నైవేద్యాలు సమర్పించారు, ఆ తర్వాత మంచెపై ఉంచిన తీజ్ బుట్టలను తీసుకొని డిజె పాటలు, నృత్యాల నడుమ పట్టణ శివారులోని పాకాల వాగు వద్దకు ఊరేగింపుగా వెళ్లి అక్కడ తీజ్‌లను నిమజ్జనం చేసారు. ఎమ్మెల్యే మురళీనాయక్ ఈ ఊరేగింపును ప్రారం భించారు. రమేష్‌నాయక్, భరత్‌నాయక్, బాలునాయక్, ధర్మా నాయక్, కొమ్మాలునాయక్, వాల్యానంద, లక్ష్మణ్‌నాయక్, సురేష్‌నాయక్ మహిళలు, పూజారులు, శివసత్తులు పలువురు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

*కేసముద్రం రూరల్,ఆగస్టు7,ప్రభాతవార్త*

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం అని మండలంలోని ముత్యాలమ్మతండా అంగన్వాడి టీచర్ వినోద అన్నారు. బుధవారం అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లిపాల వలన కలిగే లాభాలపై తల్లులకు అవగాహన కల్పించారు. పుట్టిన బిడ్డకు మొదటగా ముర్రుపాలు త్రాగించాలన్నారు. ముర్రుపాలు బిడ్డకు సంజీవని లాంటివన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, దేవెంద్ర, ఆశావర్కర్ సునిత, స్కూల్ టీచర్ విజిత, గర్భిణి స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.






## భాధ్యతలు చేపట్టిన ఎస్ఐ

*గూడూరు, ఆగస్టు 7, ప్రభాతవార్త*



గూడూరు పోలీస్‌స్టేషన్‌కు నూతనంగా బదిలీపై వచ్చిన ఎస్ఐ బి గిరిధర్‌రెడ్డి బుధవారం భాధ్యతలు చేపట్టారు. జిల్లాలో ఇటీవల జరిగిన ఎస్ఐల బదిలీల్లో భాగంగా ఇక్కడ ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న సిహెచ్ నగేష్ మహబూబాబాద్ టౌన్ పిఎస్‌కు బదిలీ కాగా ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం నుండి గిరిధర్‌రెడ్డిని గూడూరుకు కేటాయించారు. కాగా బుధవారం గిరిధర్‌రెడ్డి విధుల్లో చేరగా నగేష్ రిలీవయ్యారు. అంతకు ముందు నూతన ఎస్ఐ గిరిధర్‌రెడ్డి జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్‌ను మర్యాద పూర్వకంగా కలిసారు.

## వామ్మో ఎలా వేగేది..

### ఒకపక్క కుక్కలు-మరో పక్క కోతులు


*గూడూరు, ఆగస్టు 7, ప్రభాతవార్త*



మండలంలోని గ్రామాల్లో కోతులు, కుక్కల బెడద విపరీతంగా తయారైంది. ఎప్పుడు వేటి దాడిన పడాల్సివస్తుందోనని భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. వీధుల్లో గుంపులుగుంపులుగా తిరుగుతున్న కోతులు, కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల కొన్ని గ్రామాల్లో పలువురు వీధి కుక్కల కాటుకు గురై ఆసుపత్రుల్లో చికిత్సలు పొందారు. గూడూరు మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో వీటి బెడద విపరీతంగా ఉందని అంటున్నారు. మండలంలో కోతులు లేని గ్రామం లేదంటే అతిశయోక్తి కాదు. ఇళ్లల్లో చొరబడి ఆగం చేయడమే కాకుండా పంట చేలను కూడా ధ్వంసం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలి కొన్ని సంవత్సరాలుగా కోతుల బెడద నుండి కాపాడే చర్యలు లేకపోవడంతో వాటి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నదని, దీంతో ప్రజలకు వాటితో ఇబ్బందులు నిత్యకృత్యంగా మారిపోయాయంటున్నారు. కోతుల కారణంగా ఇళ్ల ఆవరణల్లో ఖాళీ స్థలాల్లో ఒక కూరగాయ మొక్క పెట్టుకునే భాగ్యానికి కూడా నోచుకోకుండా ఉందన్నారు. ప్రతి నిత్యం పొద్దంతా ఇళ్ల మధ్యనే తిరుగుతున్న కోతులు ఇళ్లల్లోకి చొరబడుతున్నాయని, బయటకు కొట్టే ప్రయత్నం చేస్తే దాడి చేసి కరుస్తున్నాయని, ఈ మధ్య కాలంలో కోతుల దాడిలో పలువురు గాయాలపాలయ్యారని వాపోతున్నారు. అదేవిధంగా ఈ మధ్యకాలంలో కుక్కల సంఖ్య కూడా విపరీతంగా పెరిగి రోడ్లపై నడిచి వెళ్లలేని పరిస్థితి తయారైందంటున్నారు. రోడ్లపై గుంపులుగా తిష్ట వేస్తున్న కుక్కలు ద్విచక్రవాహన దారుల వెంట పడుతున్నాయని, ఆ భయానికి వాహనదారులు ప్రమదాలకు గురయ్యే పరిస్థితులు కూడా ఉంటున్నాయన్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు కూడా కుక్కలు, కోతుల దాడులకు గురవుతున్నట్లు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాలలో నెలకొని ఉన్న కోతులు, కుక్కల బెడదను తొలిగించి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

## ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

*కేసముద్రం రూరల్,ఆగస్టు7,ప్రభాతవార్త*



మండలంలోని అర్పణపల్లి గ్రామానికి చెందిన ఉపాధిహామీ క్షేత్రసహాయకుడు కల్వగూరి రవి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మరణించాడు. అతనికి బార్య, యాకాంత, కుమారుడు అరవింద్, కూతురు ఉన్నారు. కాగా గ్రామ క్షేత్ర సహాయకుని మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

# తల్లిపాల ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

**-అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వీణ**

**-గ్రామాల్లో కొనసాగిన తల్లిపాల వారోత్సవాలు**

*కాటారం, ఆగష్టు 7, ప్రభాతవార్త*



ప్రతి ఒక్కరూ తల్లిపాల ప్రాధాన్యతను గుర్తి తెలుసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వీణ అన్నారు. బుధవారం కాటారం మండలంలోని రేగులగూడెం, ఒడిపిలవంచ, దామెరకుంట, దేవరాంపల్లి, రఘుపల్లి, జాదరావుపేట, విలాసాగర్, ధర్మసాగర్, గొల్లపల్లి, వీరాపూర్ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్ర నిర్వాహకులు ఘనంగా తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..బాలింతలు తమ బిడ్డలకు తల్లిపాలు పట్టడం విస్మరించవద్దని సూచించారు. ఈమేరకు తల్లిపాల ఆవశ్యకతపై గ్రామాల్లో అవగాహన ర్యాలీలను నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్నప్రాసన, అక్షరభ్యాస కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమాల్లో సూపర్‌వైజర్ వీణ, అంగన్‌వాడీ టీచర్లు అన్నపూర్ణ, కమలాదేవి, దివ్య, రోజా, ప్రమీలతో పాటు ఆయా గ్రామాలకు చెందిన అంగన్‌వాడీ సెంటర్ల టీచర్లు, ఆయాలు, రేగులగూడెం పంచాయతీ కార్యదర్శి క్రిష్ణవేణి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, ఆశావర్కర్లు, బాలింతలు, గర్భిణీలు, విద్యార్థులు, చిన్నారులు, పాల్గొన్నారు.




కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శ

*కాటారం, ఆగష్టు 7, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రమైన గారెపల్లిలో ఇటీవలే మృతి చెందిన కట్కూరి శ్రీనివాస్, మొగిలి గట్టయ్య కుటుంబాలను బుధవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. అధైర్యపడొద్దని అండగా ఉంటామని మృత కుటుంబాలకు భరోసా కల్పించారు. మృతుల ఆత్మశాంతి చేకూరాలని మృత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పరామర్శలో వారివెంట బిఆర్ఎస్ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మందల లక్ష్మారెడ్డి, ఎస్సీసెల్ నియోజకవర్గ ఇంచార్జ్ పంతకాని సదువలి, ఎస్సీసెల్ సబ్ డివిజన్ అధ్యక్షుడు తైనేని సతీష్, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు కొండగొర్ల వెంకటస్వామి, ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి జాడీ శ్రీశైలం, నాయకులు పసుల శంకర్, మేడిగడ్డ దుర్గారావు, మానేం రాజబాపు, పోడేటి లింగయ్య, అడువాల మొగిలి, సింగనవేన బాపు, గుండ్లపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల భారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి

**-కాటారం తహాశీల్దార్, స్పెషల్ ఆఫీసర్ ఏ.నాగరాజు**

**-రేగులగూడెంలో స్వచ్ఛదనం-పచ్చదనం**

*కాటారం, ఆగష్టు 7, ప్రభాతవార్త*



సీజనల్ వ్యాధుల భారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాటారం తహాశీల్దార్, రేగులగూడెం స్పెషల్ ఆఫీసర్ ఏ.నాగరాజు సూచించారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం రేగులగూడెం గ్రామంలో సైడ్ డ్రైనేజీలను శుభ్రపరిచారు. నీల్వ ఉన్న నీటిని తొలగింపజేశారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, వ్యాధుల భారిన పడకుండా తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని అన్నారు. ఒగులగూడెం పంచాయతీ కార్యదర్శి క్రిష్ణవేణి, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యవసాయాధికారి రామకృష్ణ బదిలీ

*కాటారం, ఆగష్టు 7, ప్రభాతవార్త*

రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న బదిలీల్లో భాగంగా వ్యవసాయ శాఖ నుండి కాటారం మండల వ్యవసాయాధికారిగా విధులు నిర్వర్తించిన గిరి రామకృష్ణ పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలానికి బదిలీ అయ్యారు. కాగా కాటారం మండలంలో వ్యవసాయాధికారిగా రామకృష్ణ అందరిని సమన్వయంతో కలుపుకొని తమ విధులను నిర్వర్తించారని ఆయన సేవలను పలువురు రైతులు కొనియాడారు.

## హలో మాల..ఛలో ఢిల్లీ ప్రతుల ఆవిష్కరణ

*మహాముత్తారం, ఆగష్టు 7, ప్రభాతవార్త*



మాల మహానాడు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా జాతీయ అధ్యక్షులు డాక్టర్ పసుల రామ్మూర్తి ఆదేశాల మేరకు మాలమహానాడు ఆఫ్ ఇండియా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు పక్కల రాజబాబు ఆధ్వర్యంలో మహాముత్తారం మండలకేంద్రంలో బుధవారం హలో మాల ఛలో ఢిల్లీ ప్రతులను ఆవిష్కరింపజేశారు. ఆగష్టు 12, 13 తేదీలలో జంతర్‌మంతర్‌లో ఆందోళన బిజేపి ప్రభుత్వానికి వ్యతిరేఖంగా చేయడానికి వేలాదిమంది కదలి రావాలని మాలల ఉపకులాలకు, అంబేద్కర్‌వాదులకు డాక్టర్ పసుల రామ్మూర్తి పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ పట్ల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై 9మంది జడ్జీలచే అప్పలకు వెళతామని అన్నారు. ఏడుగురు జడ్జీలతోని ఇచ్చిన తీర్పును 341ఆర్టికల్‌ను మర్చిపోవడం భావ్యంకాదన్నారు. క్రిమిలేయర్ పద్ధతి ఎస్సీ వర్గీకరణలో చూపించడం మనువాదానికి రిజర్వేషన్ రద్దుకు అనుకూలంగా ఉందని మండిపడ్డారు. కార్యక్రమంలో మహాముత్తారం మండల మహిళా అధ్యక్షురాలు మండల పోచమ్మ, మండల ఉపాధ్యక్షులు పుట్టల మల్లయ్య, కోశాధికారి లింగమల్ల దుర్గయ్య, యువజన విభాగం గుండు సంజీవ్, లింగమల్ల అంజి, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆదేశాలతో గుర్రంపేటలో జిల్లా అధికారుల బృందం

**-ఓపెన్‌కాస్ట్ వల్ల దెబ్బతిన్న ఇండ్ల పరిశీలన**

*భూపాలపల్లి రూరల్, ఆగష్టు 7, ప్రభాతవార్త*



భూపాల పల్లి మండల ంలోని గుర్రంపేట గ్రామ ఎస్సీ కాలనీలో జిల్లా అధికారుల బృందం బుధవారం సందర్శించింది. సింగరేణి ఓసీ త్రీ మూలంగా అనేక ఇబ్బం దులు పడుతున్నట్లు గత కొంతకాలంగా ఆకాలనీవాసులు, గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈనేపథ్యంలోనే ఇటీవల కాలంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పందించి జిల్లా స్థాయిలోని వివిధ శాఖల అధికారులను బృందంగా నియమించారు. దీంతో వారు గ్రామానికి వెళ్లి ఓపెన్‌కాస్ట్ వల్ల కలుగుతున్న నష్టాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పరిసర ప్రాంతాలలోని ఇండ్లను, పంటలను పరిశీలించి బాంబ్ బ్లాస్టింగ్ మూలంగా ఇండ్లు బీటలు వాలుతున్నాయని, బొగ్గుపెల్లలు, పెద్దపెద్ద బండరౌతులు ఇండ్లపై పడుతున్నాయని, దుర్వాసన వెదజల్లుతుందని కాలనీవాసులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అలాగే చాలామంది అనారోగ్యం పాలవుతున్నా ఎప్పుడు ఏప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందని అధికారులకు చెప్పగా ఆవివరాలన్నింటిని అధికారులు నమోదు చేసుకున్నారు. కలెక్టర్‌కు పూర్తిస్థాయిలో నివేదిక అందించ నున్నట్లు అధికారులు వెల్లడించారు. ఆర్డీఓ మంగిలాల్, జిల్లా వ్యవసాయాధికారి విజయభాస్కర్, పంచాయతీ అధికారి నారాయణ రావు, భూపాల పల్లి తహాశీల్దారన శ్రీనివాసులు, జిఎం ఇండస్ట్రీస్ ఈశ, ఆర్అండ్‌బి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు

**-ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**-పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక**

**-గ్రామాల్లో కొనసాగుతున్న ఉచిత వైద్య శిబిరాలు**

*కాటారం, ఆగష్టు 7, ప్రభాతవార్త*



సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా బుధవారం కాటారం పిహెచ్‌సీ పరిధిలోని ఒడిపిలవంచ గ్రామంలో పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక ఆదేశాల మేరకు వైద్య సిబ్బంది ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. గ్రామంలోని ప్రతి ఇంటింటా తిరుగుతూ జ్వర సర్వేను నిర్వహించారు. అదేవిధంగా సీజనల్ వ్యాధుల భారిన పడకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలను ఇంటింటా తిరుగుతూ సూచనలు చేశారు. వర్షాకాలం నేపథ్యంలో దోమలు, ఈగలు వాలిన పదార్థాలను భుజించరాదని అన్నారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా ఉండాలంటే ఇంటి పరిసరాల చుట్టూ నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని, వేడి వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. కొబ్బరి బొండాలు, ప్లాస్టిక్ బ్యాగ్‌లు ఇంటి చుట్టూ ఉండకుండా చూసుకోవాలన్నారు. పాత టైర్లలో నీటినిల్వలు ఎక్కువగా ఉండి దోమలు తయారవుతాయని కావున అలాంటి వాటిని ఇంటి పరిసర ప్రాంతాల్లో ఉండకుండా చూసుకోవాలన్నారు. ప్రతి శుక్ర, మంగళవారాల్లో డ్రైడేనే తప్పనిసరిగా పాటించాలన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పర్యటిస్తూ డ్రైడేను నిర్వహించారు. మురికి నీటి గుంటలలో నీటినిల్వ ఉన్నచోట స్ప్రే చేశారు. వైద్య శిబిరంలో ఎంఎల్‌హెచ్‌పి తిరుపతి, హెల్త్ అసిస్టెంట్ తేజావత్ సమ్మయ్య, ఏఎన్ఎంలు పద్మావతి, శ్యామల, పంచాయతీ కార్యదర్శి అపర్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ మురళి, ఆశావర్కర్ అంజు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు మార్కెట్ చైర్‌పర్సన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం

*చిట్యాల, ఆగష్టు 7, ప్రభాతవార్త*



చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా గుమ్మడి శ్రీదేవి, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో గురువారం జరుగుతుందని మార్కెట్ కార్యదర్శి కనక శేఖర్ తెలిపారు. ఇటీవల ప్రభుత్వం చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని నియమించడం జరిగింది. ఈమేరకు గురువారం ఉదయం 10గంటలకు జరిగే ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరుకానున్నట్లు చెప్పారు. రైతులు, డైరెక్టర్లు హాజరుకావాలని ఆయన కోరారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రజలు భాగస్వాములు కావాలి

**- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి**

*సంగెం, ఆగస్టు 7, ప్రభాతవార్త*

గ్రామాలాభివృద్ధికి ప్రజలు భాగస్వాములు కావాలని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుదవారం రోజున సంగెం మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి పాల్గొని గ్రామ ముఖ్య కూడలిలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి పట్టణాల స్థాయి వరకు అభివృద్ధి సాధించాలంటే ప్రజలు ప్రభుత్వ అధికారులతో భాగస్వాములు అయినప్పుడే అట్టి పల్లెలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయని ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచాలనే లక్ష్యంతో పల్లెలు పట్టణాల్లో స్వచ్ఛదనం- పచ్చదనం అనే కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని దీనిని ప్రతి గ్రామాల్లోనూ పట్టణాల్లోనూ ప్రజలు, ప్రభుత్వ అధికారులతో స్వచ్ఛందంగా పాల్గొని ఇట్టి



పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం సూచించిన నిర్దేశిత సూచనల ప్రకారం త్రాగునీటి సరఫరా, పైపుల లీకేజి ఇంకుడు గుంతల నిర్మాణం, మురికి కాల్వలను, నీటి నిల్వ ప్రాంతాలను గుర్తించి త్వరితగతిన శుభ్రం చేయాలని రోడ్లపై ఉన్న గుంతలను తక్షణమే పూడ్చాలని గ్రామాల్లో విద్యుత్‌పై ఆటంకాలు కలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. గ్రామాల్లో డెంగ్యూ, మలేరియా, పైలేరియా, విషజ్వరాలు ప్రభలకుండా వైద్యాధికారులు నిరంతర ప్రక్రియగా తగిన చర్యలు తీసుకుంటూ ప్రజలకు ఆరోగ్య విషయాలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి తగు సూచనలు ఇస్తూ ప్రతి రోజు ఫాగింగ్ చేయాలని ప్రజా ఆరోగ్యంపై నిర్లక్ష్యం తగదని సీజనల్ వ్యాదుల నియంత్రణకు వైద్య, పంచాయతీరాజ్, మున్సిపల్, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా అవగాహన కల్పించాలని వైద్య అధికారులు గ్రామాల్లో నిరంతరం పర్యవేక్షించి నివేదికలను ఎప్పటికప్పుడు జిల్లా అధికారులకు సమర్పించాలని ఆయన సూచించారు. ఆగస్టు 8న సీజనల్ వ్యాదులు వీది కుక్కల దాడుల నివారణకు చర్యలు చేపట్టాలని ఆగస్టు 9న డ్రైడేగా ప్రభుత్వ సంస్థలను పరిశుభ్రంగా ఉంచే కార్యక్రమం చేపట్టాలని తెలిపారు. ప్రజా జీవన మనుగడ కోసం గ్రామాల్లో ప్రతి ఇంట్లో కనీసం ఆరు మొక్కలను నాటాలని పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపిడివో, ఎంపివో, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కందకట్ల నరహరి, సోమిడి అంజన్‌రావు, జనగాం రమేష్, మెట్టుపల్లి రమేష్, వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితర నాయకులు పాల్గొన్నారు.


## పోలీసులు విధి నిర్వహణలో సక్రమంగా పనిచేయాలి

*పర్వతగిరి, ఆగస్టు 7, ప్రభాతవార్త*

పోలీసులు విధి నిర్వాహణలో సక్రమంగా పనిచేయాలని మామునూరు ఏసీపీ తిరుపతి అన్నారు. బుదవారం పర్వతగిరి పోలీస్టేషన్‌లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మండలంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా విధులు నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాస్, ఎస్ఐ ప్రవీణ్, సిబ్బంది పాల్గొన్నారు.

## బంగారు వినేష్ ఫోగెట్‌కు కలిసి రాని కలం

*ప్రభాతవార్త- సుబేదారి:*



ప్యారిస్ ఒలంపిక్స్‌లో స్వర్ణంపై ఎన్నో ఆశలతో 140 కోట్ల భారతీయులు ఆశగా ఎదురుచూసే రోజున వినేష్‌పై ఐవోసి 50 కిలోల రెజ్లింగ్లో 100 గ్రాములు ఎక్కువగా ఉండటంతో అనర్హత వేటు పడింది. అయినప్పటికి దినేష్ పొగట్ చూపిన సాహసం మరువలేనిదని ఆమె చూపిన తెగువ సాహసానికి భారతదేశ ప్రభుత్వం 140 కోట్ల భారతీయ జనాభా హర్షం వ్యక్తం చేశారు.

## ఆర్ట్స్ కాలేజీలో మండల్ డే

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 7 ప్రభాతవార్త :*



వెనుకబడిన తరగతులకు కేంద్ర విద్యా ఉద్యోగాలలో 27శాతం రిజర్వేషన్ల ను పార్లమెంట్‌లో నాటి ప్రధాని విశ్వనాత్ ప్రతాప్ సింగ్ ప్రకటించినట్లు ఆగస్టు 7న మండల్ డే గా జరుపుకుంటున్నామని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునారి శేషు తెలిపారు. మండల్ డే సందర్భంగా యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళావాలలో బీపీ మండల్ కి నివాళులర్పించిన సందర్భంగా డాక్టర్ శేషు మాట్లాడుతూ మండల కమిషన్ నివేదిక వలనే దేశంలో ఉన్న 57శాతం వెనుకబడితన తరగతులకు 27శాతం రిజర్వేషన్లు అందుతున్నాయని అభిప్రాయపడ్డారు. మండల్ కమిషన్ రిపోర్టు ప్రకారంగా వెనుకబడిన తరగతులకు 27శాతం రిజర్వేషన్లు కల్పించాలని కానీ ఇప్పటికీ కేంద్ర విద్యా ఉద్యోగాలలో 11శాతం రిజర్వేషన్లు కూడా వెనుకబడిన తరగతులు పొందలేకపోతున్నారని, వెనుకబడిన తరగతుల సమగ్రాభివృద్ధికోసం మండల్ తన కమిషన్ రిపోర్ట్‌లో 40 సిఫారసులు చేస్తే ప్రభుత్వాలు కేవలం రెండుసిఫారసులను మాత్రమే అమలు చేస్తున్నాయని, కేయూ జంక్షన్‌లో మండల విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి జిల్లా అధికార యంత్రాంగాన్ని అనుమతి కోరుతామని తెలియచేశారు.

## రెడ్ క్రాస్ సొసైటి ప్రాంగణంలో స్వచ్ఛధనం- పచ్చదనం

*హన్మకొండ జిల్లాబ్యూరో-ప్రభాతవార్త:*



హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటి ప్రాంగణంలో బుదవారం రోజున స్వచ్ఛధనం- పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, పాలకవర్గం పాల్గొని స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా రెడ్ క్రాస్ ఆవరణంలో మొక్కలు నాటారు. అనంతరం తలసేమియా సెంటర్‌ను సందర్శించి పిల్లలకు పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ మొక్కలను అధిక సంఖ్యలో నాటి వాటి సంరక్షణలో సైతం పాలుపంచుకుంటే భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగమన్నారు. కాలుష్యాన్ని నివారించాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని సూచించారు. తలసేమియా సెంటర్‌లోని బాధితులకు ఉచిత రక్తంతో పాటు రెడ్ క్రాస్ నిర్వహిస్తున్న రక్త కేంద్రం, జనరిక్ మందుల షాపు, టైలరింగ్ ట్రైనింగ్ సెంటర్, డిసాస్టర్ మేనేజ్మెంట్, జూనియర్, యూత్ రెడ్‌క్రాస్‌తో చేస్తున్న సామాజిక సేవలకు గాను రెడ్ క్రాస్ సొసైటి పాలకవర్గాన్ని అభినందించారు. నేను సైతం రెడ్ క్రాస్ సొసైటి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డా.పి.విజయచందర్‌రెడ్డి, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ.వి శ్రీనివాసరావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణుగోపాల్, డా.యం.శేషుమాదవ్, పొట్లపల్లి శ్రీనివాసరావు, రెడ్‌క్రాస్ డాక్టర్లు జె.కిషన్‌రావు, డా.టి. మధన్‌మోహన్‌రావు, డా.మొహమ్మద్‌తహార్ మసూద్, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధల మధ్య అమ్మవారికి బోనాల సమర్పణ

*రాయపర్తి ఆగస్టు 6 ప్రభాతవార్త :*

రాయపరినత మండలకేంద్రంలో శ్రావణమాసం బుధవారం బోనాల పండుగను పురస్కరించుకుని రాయపర్తి గ్రామ ప్రజలు ఆనందోత్సవాలతో అమ్మవార్లకు బోనాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా అమ్మవార్లకు బోనాలను తీసుకవెళ్లే నైవేద్యం సమర్పించి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం పిల్లాపాపలు, పాడిపంటలు సల్లంగా ఉండాలని, ఆ మారమ్మ తల్లి ముత్యాలమ్మ తల్లి దీవెనలతో రాయపర్తి గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆ అమ్మవార్లను రాయపర్తి గ్రామప్రజలు వేడుకుంటూ బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు.




## శంకర్ అక్రమ సస్పెన్షన్ను వెంటనే ఎత్తివేయాలి

**-జేపీసీ చైర్మన్ ఈదురు వెంకన్న**

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



జనగామ డిపో కండక్టర్ బీ.శంకర్ అక్రమంగా సస్పెండ్ చేయడాన్ని ఖండిస్తున్నామని ఆర్టీసి జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ఈదురు వెంకన్న అన్నారు. ఒక గర్భినీ మహిళా సీటు కోసం కండక్టర్ శంకర్ తాపత్రపడిన ఫలితం అధికారుల అక్రమ సస్పెన్షన్ అని దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ట్విట్టర్‌లో వచ్చిన ప్రతీది తప్పుగా ఆలోచిస్తూ సరైన విచారణ చేయకుండానే తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్న అధికారులపై కూడా పై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. జనగామ డిపో కార్మికులకు అండగా జేఏసీ ఉంటుందని ధైర్యంగా ఉండాలని వారు జనగామ డిపోకు వచ్చి కార్మికులకు మనోధైర్యాన్ని నింపారు.

## కాళోజి కళాక్షేత్రం పనులను ఆగస్టు 20లోపు పూర్తి చేయాలి

*హన్మకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త:*



కాళోజి కళాక్షేత్రం పనులను ఆగస్టు 20వ తేది లోపు పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను, నిర్మాణ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ బలసముద్రంలో నిర్మాణంలో ఉన్న కాళోజి కళాక్షేత్రంలో జరుగుతున్న నిర్మాణ పనుల గురించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాళోజి కళాక్షేత్రం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఆగస్టు 20లోగా అన్ని పనులు పూర్తి చేయాలన్నారు. విషయంపై సూచనలు చేశారు. అదనంగా పని వారిని నియమించి షిఫ్ట్ వారిగా పని చేయించాలని అధికారులను, నిర్మాణ సంస్థ ప్రతినిదులను ఆదేశించారు. జరుగుతున్న పనులపై ఎప్పటికప్పుడు సమాచారం తెలపాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జీడబ్ల్యూఎంసీ కమీషనర్ అశ్వినితానాజీవాకడే, కూడా ఈఈ భీమ్రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## న్యూశాయంపేటలో ధనుశ్రీ బెంగుళూరు బేకరీ నూతన బ్రాంచ్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ మామిళ్ల రాజు

*ప్రభాతవార్త- సుబేదారి:*

బుదవారం ఉదయం హనుమకొండలోని హంటర్‌రోడ్డులోని న్యూశాయంపేట ధనుశ్రీ బెంగుళూరు బేకరి నూతన బ్రాంచ్ ప్రొ మునిస్వామి ఆధ్వర్యంలో కార్పొరేటర్ మామిళ్ల రాజుతో ప్రారంభించారు. గత 20 సంవత్సరాలుగా ధనుశ్రీ బెంగుళూరు బేకరీ ఆధ్వర్యంలో మంచి క్వాలిటీ కలిగిన బేకరీ ఐటమ్స్‌ను అందిస్తూ కస్టమర్ల యొక్క నమ్మకాన్ని నిలబెడుతూ హనుమకొండలో సుస్థిర స్థానాన్ని సంపాదించారు. ఈ కార్యక్రమానికి వివిధ కంపెనీల డిస్ట్రిబ్యూటర్లు కస్టమర్లు పాల్గొన్నారు.



# వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం సిఎస్ఆర్ నిధులు వెచ్చించండి





– కార్పొరేట్ కంపెనీలను కోరిన మంత్రి సీతక్క

*ములుగు జిల్లా, ఆగస్టు 07, ప్రభాతవార్త :*

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కార్పొరేట్ కంపెనీలు తమ వంతు సహకారం అందించాలని రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు. చివరి వరుసలో వున్న వారి అభివృద్ధి కోసం సామాజిక బాధ్యతగా కంపెనీలు ముందుకు రావాలని కోరారు. ఒక్కో కార్పొరేట్ కంపెనీ .. ఒక్కో గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి పరచాలని సూచించారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో మంత్రి సీతక్క సెర్ప్ సి.ఇ.ఒ. దివ్యా దేవరాజన్, ములుగు కలెక్టర్ దివాకర్‌లతో ఐటి దిగ్గజ కంపెనీలైన మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్, కాగ్నిజెంట్, క్వాల్కమ్, బోష్, గ్రాన్యుల్స్ ఇండియా, టీసీఎస్, ఉషా, నిర్మాన్ తదితర కంపెనీల ప్రతినిధులతో బుధవారం బేటీ అయ్యారు ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మనతోపాటు చుట్టూ ఉన్న వాళ్లు సంతోషంగా ఉండాలన్న లక్ష్యంతో కార్పొరేట్ కంపెనీలు పనిచేస్తే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్పొరేట్ కంపెనీలు ఒక్కో గ్రామాన్ని దత్తత తీసుకొని స్థానిక సమస్యలను పరిష్కరించడంతోపాటు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేలా స్కిల్ డెవలప్‌మెంట్ కార్యాక్రమాలను నిర్వహించాలన్నారు. ఆదివాలాబాద్, ములుగు వంటి ప్రాంతాల్లో ఇప్పటికే కార్పొరేట్ కంపెనీలు కొన్ని గ్రామాలను దత్తత తీసుకొని మార్పుచేసి చూపించాయని మంత్రి గుర్తు చేశారు. విద్య, వైద్యం, ఉపాధి, పారిశుద్ధ్యనిర్వహణ, మంచినీరు, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాల్లో చేయూత నిచ్చేలా కంపెనీలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రజలకు సహాయం చేస్తే గుండెల్లో పెట్టి చూసుకుంటారని పేర్కొన్నారు. ప్రజాసేవలో సంతృప్తి పొందిన వారే అసలైన శ్రీమంతులని తెలిపారు. ములుగు జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులను, అవసరాలను, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాను కలెక్టర్ దివాకర్ వివరించారు. మంత్రి పిలుపుమేరకు ములుగు వంటి నియోజకవర్గల్లో సిఎస్ఆర్ నిధులను వెచ్చించేందుకు అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకునేందుకు కంపెనీలు ముందుకు వచ్చాయి. ఆయా కంపెనీలను మంత్రి సీతక్క అభినందించారు.

# ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

–ఏఐష్టఇడబ్ల్యూ హనుమకొండ జిల్లా కన్వీనర్ మాస్ సావిత్రి

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్ని అమలుపరచాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య ఏఐఎఫ్‌డీడబ్ల్యూ హనుమకొండ జిల్లా కన్వీనర్ మాస్ సావిత్రి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అఖిల భార ప్రజాతంత్ర మహిళా సమాఖ్య తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా హనుమకొండ మండల తహసీల్దారన విజయ్‌కుమార్‌కి మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా మాస్ సావిత్రి మాట్లాడుతూ కేసిఆర్ ఇస్తున్న పెన్షన్ పెరిగిన ధరలకు ఖర్చులకు ఏమాత్రం సరిపోవు కొర్రీలు పెట్టి ఇంట్లో ఒక్కరికే పెన్షన్ ఇస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి వస్తే ఒక ఇంట్లో ఇద్దరికి పెన్షన్ ఇస్తాం అదేవిధంగా 4000 రూపాయలు పింఛన్ ఇస్తామని ఆట్టహాసంగా ఆర్భాటంగా ప్రచారం చేసి ఓట్లు దండుకున్నారు. అదేవిధంగా వికలాంగులకు 6వేల రూపాయలు పెన్షన్ ఇస్తామని చెప్పి దానిని చేయూతగా పథకం అని నామకరణంగా మార్చారు కానీ ఇంతవరకు పెంచి ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నోట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టారు. వర్షాకాల శాసనసభ సమావేశాలలో పూర్తి బడ్జెట్ ప్రవేశపెట్టి ఆరు గ్యారంటీల పథకాలను అరకొరగా విడుదల చేస్తున్నారు. తక్షణమే అర్హులైన అందరికి పెన్షన్ అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ మహిళా సంఘం కమిటీ సభ్యులు ఎన్‌రెడ్డి రాజేంద్ర, గడ్డం సుధారాణి, బండారి మమత, తదితరులు పాల్గొన్నారు.

# క్లిష్టమైన చికిత్స చేసి ప్రాణాలు కాపాడిన మెడికవర్ హాస్పిటల్ వైద్య బృందం

*ప్రభాతవార్త- సుబేదారి:*

హనుమకొండ హంటర్ రోడ్డులోని మెడికవర్ హాస్పిటల్‌లో 56 సంవత్సరాల వ్యక్తికి అత్యంత క్లిష్లమైన శస్త్ర చికిత్స అన్యూరిజం క్లిప్పింగ్ మరియు ఎక్సిసన్ చేసి రోగి ప్రాణాలను కాపాడిన మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు 56 సంవత్సరాల మహిళ తలనొప్పితో న్యూరో ఫిజిషియన్ దగ్గర చూపించుకోవడం జరిగింది. న్యూరో ఫిజీషియన్ ఆదేశాల మేరకు సిటి స్కాన్ చేయించారు. సిటీ స్కాన్‌లో మెదడు పొరలలో రక్తస్రావం జరిగిందని తెలిపారు. తరువాత మెడికవర్ హాస్పిటల్ వరంగల్ ఎమర్జెన్సీ డిపార్టెంట్‌కి రావడంజరిగింది. డాక్టర్ ప్రియాంక న్యూరో ఫిజిషియన్, డాక్టర్ ప్రదీప్‌రాజన్న, డాక్టర్ లక్ష్మిదీపక్, ఎమర్జెన్సీ అండ్ క్రిటికల్ కేర్ వీరి ఆధ్వర్యంలో పేషెంట్‌కి సిటి బ్రేయిన్ విత్ యాజియోగ్రామ్ పరీక్ష చేయడం జరిగింది. స్కాన్ లో కూడి వైపు ముఖ్యమైన రక్తనాళానికి అన్యూరిజం ఉండటం గమనించడం జరిగింది. డా.టి.సంజయ్ న్యూరో సరజన్, డాక్టర్ అవినాషన అనస్తిసియా విభాగం ఆధ్వర్యంలో అన్యూరిజం క్రిప్పింగ్ తొలగించడం జరిగింది. ఈ అన్యూరిజం క్లిప్పింగ్ అండ్ ఎక్సిసన్ అనే శస్త్ర చికిత్స అతి సున్నితమైన చికిత్స అని వివరించారు. అనంతరం క్లస్టర్ హెడ్ మెడికవర్ హాస్పిటల్స్ సిద్ధారెడ్డి మాట్లాడుతూ అత్యాధునిక సదపాయాలు 24/7 ఎమర్జెన్సీ వైద్య సేవలు అనుభవజ్ఞులైన డాక్టర్స్ వల్లనే ఇటువంటి సాధ్యమవుతాయని తెలిపారు.



# పరిశోధనలో పారదర్శకతే ప్రామాణికం

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 7 ప్రభాతవార్త :*



కేయూలోని ప్రభుత్వ పాలన, మానవ వనరుల విభాగం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలన, మానవ వనరుల విభాగం పరిశోధక విద్యార్థుల ప్రయోజనార్థం విభాగం అధిపతి ప్రొ.పెదమల్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పీహెచ్‌డీ విద్యార్థులకు ఐదురోజుల గెస్ట్ లెక్చర్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం మూడవ రోజులో భాగంగా బుధవారం ప్రభుత్వ పాలన రిటైర్డ్ ప్రొ.యం.విద్యాసాగర్‌రెడ్డి హాజరై సామాజిక శాస్త్రల పరిశోధన స్వభావం, ప్రాముఖ్యత అనే అంశంపై మాట్లాడుతూ సామాజిక శాస్త్ర పరిశోధనలు చాలా క్లిష్టమైనవని, మానవ ప్రవర్తనా సరళిని అంచనావేయడం చాలా కష్టంగా తయారు అయినందువలన సామాజిక శాస్త్ర పరిశోధకులు పరిశోధనలో పారదర్శకంగా నిష్పాక్షిత శాస్త్రీయ పద్ధతుల ఆధారంగా సమస్యలకు పరిష్కార మార్గాలను అన్వేషించాలని తెలియచేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాలన సీనియర్ ప్రొ.చైర్మన్ బోర్డు ఆఫ్ స్టడీస్ ప్రొఫెసర్ తోపుచర్ల యాదగిరిరావు, విభాగం అధ్యాపకులు డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు, డాక్టర్ చీకటి శ్రీను, డాక్టర్ బండి శ్రీనివాస్, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## పీజీ రెండవ సెమిస్టర్ పరీక్షల పరిశీలన

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 7 ప్రభాతవార్త :*



కేయూ పీజీ రెండవ సెమిస్టర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహచారి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ బీఎస్ఎల్ సౌజన్య ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని కాకతీయ డిగ్రీ కాలేజీ సెంటర్‌లో పరీక్షా తీరుతెన్నులను పరిశీలించినట్లు, వాగ్దేవి పరీక్షా కేంద్రంలో ముగ్గురు డిబార్ అయినట్లు వారు తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయురాలికి సన్మానం



**పరకాల, ఆగస్టు 7, ప్రభాతవార్త** పరకాల పట్టణంలోని దళిత వాడలోని ఉన్నత పాఠశాలలో 14 ఏళ్ల సుధీర్ఘ కాలంగా విధులు నిర్వహించి, ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయు రాలు గజ్జి సునందను బొమ్మకంటి రుద్రమాదేవి చంద్రమౌళి శాలువాతో ఘనంగా సన్మానించారు. బుధవారం ఉన్నత పాఠశాలలో బదిలీ అయిన ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బొమ్మకంటి చంద్రమౌళి మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఏ పాఠశాలకు వెళ్లిన సమయపాలన పాటిస్తూ అంకితభావంతో విధులు నిర్వహించాలన్నారు. ఉత్తమ విద్య బోధనతోనే ఉపాధ్యాయులు ప్రత్యేక గుర్తింపు పొందుతారని పాఠశాలలు బలోపేతానికి కేఋషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వీవో బొట్ల సునీత, అంగన్వాడీ టీచర్ జ్యోతి, అయాలు, మల్లమ్మ సునిత, లావణ్య, మమత, రాధమ్మ, సారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో పోలీస్ క్వార్టర్స్

–ప్రమాదపు అంచుల్లో పోలీస్ కుటుంబాలు

**పరకాల- ప్రభాతవార్త** పరకాల పోలీస్ స్టేషన్‌లో 2000 సంవత్సరంలో పోలీస్ సిబ్బంది కోసం పోలీస్ క్వార్టర్స్‌ను ఏర్పాటు చేశారు.పోలీసుల కొరకు ఏర్పాటు చేసిన ఈ క్వార్టర్స్‌లో పోలీస్ కుటుంబాలు నివాసం ఉండేందుకు ఇక్కడ క్వార్టర్స్‌ను ఏర్పాటు చేయడం చేశారు. పోలీసులతో పాటు ఎస్ఐ, సిఐ ఉండేందుకు నివాస గృహాలు ఏర్పాటు చేశారు. 2000 సంవత్సరంలో ఏర్పాటు చేసిన పోలీస్ క్వార్టర్స్ కాలక్రమమైన సంవత్సరాలు గడిచే కొద్దీ శిథిలావస్థకు చేరుకున్నాయి. పోలీసులకు ఏర్పాటు చేసిన ఈ క్వార్టర్స్ ఒక్కొక్కటిగా శిథిలావస్థకు చేరుకున్నది. కొంత మంది పోలీస్ కుటుంబాలు మాత్రం శిథిలావస్థకు చేరిన పోలీస్ క్వార్టర్స్ నివాసాల్లోనే జీవనం సాగిస్తున్నారని సమాచారం. ఎప్పుడు ప్రమాదం జరుగుతుంతో తెలియని ఈ క్వార్టర్స్‌లో పోలీసులు నివాసం ఉండటం ఎప్పటికైనా ప్రమాదమే. క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న కుటుంబాలకు ప్రభుత్వం తరుపున హెచ్ఆర్ఏ కూడా ఇవ్వడం జరుగుతుందని శిథిలావస్థలో ఉన్న నివాసాల్లో పోలీస్ కుటుంబాలు నివాసం ఉంటూ హెచ్ఆర్ఏలు కూడా తీసుకుంటూ ప్రమాదం అంచుటల్లో నివాసము ఉండటం చాలా ప్రమాదకరమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పోలీస్ కుటుంబాలకు ప్రభుతవం నుంచి హెచ్ఆర్ఏ అలవెన్స్ ఇస్తున్నప్పటికి శిథిలావస్థలో ఉన్న ఈ క్వార్టర్స్‌లో ఉన్న పోలీస్ కుటుంబాలు హౌస్ రెంట్ అలవెన్స్‌లు తీసుకుంటూ ప్రమాదంగా మారిన పోలీస్ క్వార్టర్స్‌లో నివాసం ఉండటం ఎప్పటికైనా ప్రమాదమే అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. శిథిలావస్థలో ఉన్న పోలీస్ క్వార్టర్స్ ఇక్కడ నివాసం ఉంటున్న పోలీస్ కుటుంబాలు జాగ్రత్తపడి ప్రమాదాలు చోటు చేసుకోక ముందే అక్కడి నుంచి క్వార్టర్స్‌ను ఖాళీ చేసే విధంగా పోలీస్ అధికారులు చర్యలు చేపట్టాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# మేడారం ఏరియా ప్రజలు అప్రమత్తం ఉండాలి





**ముంపు ప్రాంతాల్లో డిఎంఅండ్ హెచ్‌బో సుడిగాలి పర్యటన**

**నార్లాపురం, మేడారం ఏరయాల్లో పారిశుధ్య పనులు**

**స్వచ్ఛదనం- పచ్చదనం పాటిస్తేనే ప్రజలకు మనుగడ**

**మేడారం, ఆగష్టు 7, ప్రభాతవార్త:**

గత రెండు రోజులుగా ఎడ తెరపి లేకండా కుండ పోత వర్షాలు కురుస్తున్నాయి .దీంతో వాగులు, వంకలు, తోగులు పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ క్రమంలో మేడారం సమీపంలోని జంపన్నవాగు వరద ప్రహావంతో పొంగి ప్రవహిస్తుంది. అంచనాలకు మించి వరద రావడంతో పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అంతే కాకుండా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అందుబాటులో ఉన్నట్లయితే ప్రమాదం పొంచి ఉన్న గామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో మండల స్పెషల్ అధికారి డిఎం అండ్ హెచ్ఓ అలెం అప్పయ్య మేడారం ఏరియాలో సుడిగాలి పర్యటన చేశారు. మేడారం రెడ్డిగూడెం, నార్లాపురం,పడిగాపురం కాజ్‌వే, ఊరట్టం ఏరియాల్లో పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవిందరాపుపేటలోని లక్నవరం చెరువుకు మత్తడి పడింది ఈ వరద ప్రవాహం అంతా జంపన్నవాగులో కలుస్తుంది. ఈ క్రమంలో జంపన్నవాగుకు వరద పెరిగి ముందే ప్రమాదం ఉంది. దీంతో ప్రజలు నష్ట పోయే అవకాశాలున్నాయి. ముందు జాగ్రత్త చర్యగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. మేడారం, నార్లాపురం, ఊరట్టం పంచాయతీ కార్యదర్శులను అప్రమత్తం చేశారు. జంపన్నవాగు వద్దకు ఎవరూ వెల్లకుండా ముళ్ల కంచెలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇదిలా ఉండగా, పచ్చదనం .. స్వచ్ఛదనం పాటిస్తేనే ప్రజలకు మనుగడ ఉంటుందని అయన అన్నారు. ఏ వ్యాధుల భారిన పడకండా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో భాగస్వాము్యలు కావాలన్నారు. రెడ్డిగూడెం, మేడారం, నార్లాపురం గ్రామాల్లో ప్రజల భాగస్వామ్యంతో పారిశుధ్య పనులు చేయించారు.

## ఏటూరునాగారం వార్త

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

# సాటుసారా రవాణ చేస్తున్నా వ్యక్తిపై కేసు నమోదు

**... గుడుంబా విక్రయిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు, యస్ఐ వెంకటేశ్**

**ప్రభాతవార్త కన్నాయిగూడెం**



నాటుసారా రవాణ చేస్తున్నా బుట్టాయిగూడెం గ్రామనికి చెందిన కావిరి అంజన్‌రావు అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు సబ్ఇన్స్పెక్టర్ వెంకటేశ్ తెలిపారు.యస్ఐ వెంకటేశ్ తెలిపిన వివరాల ప్రకారం అంజన్‌రావు అర్ధరాత్రి సత్తిస్ఘట్ రాష్ట్రం నుండి తుపాకులగూడెంలో గల పొలీస్‌స్టేషన్ ముదునుండి 180 లీటర్ల ప్రభుత్వ నిషేధిత నాటుసారాను రవాణ చేస్తుండగా స్వాధినపరుచుకోని అంజన్‌రావుపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు.మండలంలోని గ్రామల్లో ఎవరైనా ప్రభుత్వ నిషేధిత నాటుసార అమ్మిన,ఇతర ప్రాంతలకు తరలించినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.పలుగ్రామల్లో పేద ప్రజలు నాటుసారా తాగి మరణించండం వలన వారి కుటుంబలు చిన్న భిన్నమైన సంఘటనలు ఉన్నాయని అన్నారు.

# చేనేత కార్మికుల్ని సన్మానించిన పోపా !

**పోపా ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం !**

**పరకాల, ఆగస్టు 07, ప్రభాతవార్త :**



జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని చేనేత కార్మికులను పరకాల పద్మశాలి సేవా సంఘం, పరకాల పోపా సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. పరకాల పోపా అధ్యక్షులు డాక్టర్ పోతని రాజేశ్వర ప్రసాద్ నేతృత్వంలో వెల్లంపల్లి, పరకాల శ్రీనివాస్ చేనేత సొసైటీల చేనేత కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పరకాల పోపా అధ్యక్షులు డాక్టర్ పోతాని రాజేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ ముందుగా చేనేత కార్మికులందరికీ జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా మానవుని మాన ప్రాణాలకు కవచంగా దుస్తులను నేసినటువంటి ఒక గొప్ప చరిత్ర చేనేత కార్మికులందని పోతాని కొనియాడారు. పద్మశాలి వంశానికి చెందిన చేనేత కార్మికులు చాలా కష్టపడుతూ పోగు పోగును జోడించి దుస్తుల్ని తయారు చేసినటువంటి ఒక గొప్ప ఘనత పద్మశాలి సామాజిత వర్గానికే దక్కిందని పోతాని అన్నారు. ప్రజల మానవప్రాణాలకు కవచకుండళంగా ఉండటానికి దుస్తులను తయారు చేస్తున్న పద్మశాలీ చేనేత కార్మికులు ఇప్పటికి దీన స్థితిలో ఉండటం విచారకరమని పోతాని రాజేశ్వర ప్రసాద్ ఆవేదన వ్యక్త ం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కార్మికుల దినోత్సవాలను జరిపి చేతులు దులుపుకోవడం కాకుండా చేనేత కార్మికుల వేతలను పరిగణలోకి తీసుకొని ఆదుకోవాలని పోతాని రాజేశ్వరప్రసాద్ డిమాండ్ చేశారు. ఖాయిలాపడిన చేనేత కార్మికుల సహకార సంఘాలను పునరుద్దరించి ఎన్నికలు జరుపాలని పోతాని కోరారు. చేనేత కార్మికులకు చేతినిండా పని కల్పించాలని, చేనేత కార్మికులు నేసినటువంటి వస్త్రాలను ప్రభుత్వము తగిన ధరలు చెల్లించి కొనుగోలు చేయాలని పోతాని రాజేశ్వరప్రసాద్ కోరారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అధికారులు వారంలో ఒకరోజు చేనేత కార్మికులు నేసినటువంటి వస్త్రాలను ధరించే విధంగా చట్టాలను తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. పరకాల నియోజకవర్గం పరిధిలోని చేనేత కార్మికులకు అవసరమైన ఆరోగ్యపరమైన సమస్యలు పరిష్కరించడానికి తమ లలితా నర్సింగ్ హోం హాస్పిటల్ ద్వారా కృషి చేస్తానని డాక్టర్ పోతాని రాజేశ్వరప్రసాద్ హామీ ఇచారు. ఈ మేరకు చేనేత కార్మికులకు హెల్త్ కార్డులు జారీ చేశామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణం పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు మార్త బిక్షపతి, సీనియర్ జర్నలిస్టు, పద్మశాలి సేవా సంఘం మాజీ అధ్యక్షులు మెండు రవీందర్, శ్రీనివాస చేనేత సొసైటీ ఛైర్మన్ మంత్రి రాజేందర్ పోపా ప్రధాన కార్యదర్శి దుంపేటి నాగరాజు, పోపా ఉపాధ్యక్షులు కోమాకుల రాజేందర్, ప్రచార కార్యదర్శి రాచర్ల శ్రీధర్, పద్మశాలి సంఘం రూరల్ అధ్యక్షులు ఐతే సాంబయ్య, వేల్లంపల్లి సొసైటీ ఛైర్మన్ రాజయ్య తదితరులు పాల్గోన్నారు.

# వణికిస్తున్న సీజనల్ వ్యాధులు

**పరకాల- ప్రభాతవార్త** పరకాల డివిజన్ వ్యాప్తంగా సీజనల్ వ్యాప్తంగా వణికిస్తున్నాయి. పారిశుద్ధ్య పనులు సక్రమంగా జరగకపోవడం మరుగు నీరు, చెత్త పెరిగిపోవడంతో దోమలు, ఈగలు వ్యాపించి ప్రజలను వ్యాదులకు గురి చేస్తున్నాయి. విషజ్వరాలబారిన పడిన ప్రజలు ఆసుపత్రులకు కూడ్యా కడుతున్నారు. పరకాల పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి రోగులతో కిక్కిరిసిపోయింది. ప్రభుత్వ ఆసుపత్రిలో ఓపి కోసం రోగులు బారులు తీరుతున్నారు. ఉదయం 9గంటల నుంచే క్యూలైన్‌లో ఓపి కోసం రోగులు వేచి ఉండి వైద్యం కోసం క్యూ కట్టాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. అయితే గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఈ వ్యాధుల తీవ్రత మరింత ఎక్కువయ్యే ప్రమాదం ఉంటుంది. పల్లెలు, పట్టణాలు, అనే తేడా లేకుండా విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు సక్రమంగా జరగకపోవడం దోమల నివారణకు ఫాగింగ్ యంత్రాలు ఉపయోగించుకోవడంతో పాటు పలు గ్రామాల్లో నిధులు లేక పారిశుద్ధ్య పనులు అస్తవ్యస్తంగా మారాయి. దోమల నివారణకు ఫాగింగ్ చేసేందుకు అవసరమైన నిధులు లేకపోవడంతో వాటిని ఉపయోగించుకోలేని పరిస్థితి నెలకొంది. ఫాగింగ్ యంత్రాలు ఉన్నప్పటికి వాటిని అధికారులు ఉపయోగించుకోలేకపోతున్నారు. దీంతో దోమలు పెరిగి డెంగ్యూతో పాటు టైఫాయిడ్, మలేరియాతో పాటు విషజ్వరాల బారిన పడుతున్నారు. ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు వైఫల్యం కారణంగా విషజ్వరాల విజృంభన కొనసాగుతుంది. బాధితులు ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. దోమల బెడదతో సరిగ్గా నిద్రపోలేని పరిస్థితి నెలకొంది. ప్రతి రోజు ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేటు ఆసుపత్రులు నిండుకుంటున్నాయి. శుద్ధమైన తాగునీరు అందుబాటులో లేకపోవడంతో అతిసార వ్యాధులు కూడా ప్రబలుతున్నట్లు తెలుస్తోంది. తాగునీరు కలుషితమవడం, పలుచోట్ల డ్రైనేజీల నుండే తాగునీటి పైప్‌లైన్లు పోవడం ఇందుకు దోహదపడుతుంది. డెండీ వ్యాదులు సోకుతున్నప్పటికి తగు చర్యలు తీసుకోవడంతో వైద్యాధికారులు విఫలమవుతున్నారు. అధికారులు సీజనల్ వ్యాధుల విషయంలో శ్రద్ద తీసుకొని పారిశుద్ధ్య నిర్వాహణతో పాటు క్లోరినేషన్ ఫాగింగ్ చేయడం లాంటి పనులను సత్వరమే చేపట్టి విష జవరాలు మరింత విజృంభించకుండా సత్వరమే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**-అధికారుల అలసత్వం....** పరకాల మున్సిపాలిటీలో పారశుద్ధ్య లోపం కళ్లకు కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. క్షేత్రస్థాయిలో అధికారుల పనితీరు వల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.డ్రైనేజీల్లో ఎక్కడిక్కడే మురికి పేరుకుపోయింది. డ్రైనేజీల నిర్వాహణ కోసం ప్రతి సంవత్సరం మున్సిపాలిటీలకు రూ.6లక్షలు కేటాయిస్తున్నారు. ఈ నిధుల వినియోగం సక్రమంగా జరగటం లేదన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అదేవిధంగా మున్సిపాలిటిలో ఫాగింగ్ మిషన్లు ఉన్నాయి. అయినా ఎక్కడా ఫాగింగ్ మిషన్లు తిరిగిన దాఖలాలు కనిపించడం లేదు. దీంతో దోమల విజృంభించి డెంగీ సోకుతోంది. ఉన్నతాధికారులు సత్వరం చర్యలు తీసుకొని ఫాగింగ్ నిర్వాహణ డ్రైనేజీల శుభ్రత పనులు చేపడితేనే సీజనల్ వ్యాదుల నుంచి కాపాడినవారమవుతామన్నారు.

# పచ్చదనం పరిశుభ్రతకు పాటుపడాలి

**-రెండో వార్డు కౌన్సిలర్ ఒంటేరు చిన్న సారయ్య**

**పరకాల, ఆగస్టు 7, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చధనం కార్యక్రమాన్ని విజయవంం చేయాలని పరకాల మున్సిపల్ కౌన్సిలర్ ఒంటేరు చిన్న సారయ్య సూచించారు. బుధవారం పట్టణంలో నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ఆయన పాల్గొని పలు కాలనీల్లో ప్రజలకు చైతన్యపరిచారు. మున్సిపాలిటీకి సంబంధించిన ట్రాక్టర్ ఇంటి ముందుకు వస్తుందని దాంట్లో వేస్ట్ చెత్తను వేయాలన్నారు. పిచ్చి కుక్కలను తరిమేందుకు కృషి చేస్తామన్నారు. కుక్కల సంతాన ఉత్పత్తి చెందకుండా ఆపరేషన్ చేయడానికి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. వాటిని సంరక్షించాలన్నారు. రోడ్లపై చెత్త వేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పట్టణాన్ని పరిశుభ్రత పట్టణంగా మార్చాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ రవి, జావాన్, నాగరాజు, ఆర్పీ పూర్ణిమ, ఆశ వర్కర్ ఒంటేరు జ్యోతి, మున్సిపల్ సిబ్బంది వార్డు ప్రజలు పాల్గొన్నారు.

**-14 వార్డులో పచ్చదనం పచ్చదనం....** బుదవారం పరకాల మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు పరిధిలో మున్సిపల్ వార్డు అధికారి శుభ్రపరిచే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తడిచెత్త పొడి చెత్తలను వేరు చేసి మున్సిపల్ చెత్త బండికి అందించాలని కోరారు. అలాగే వర్షాకాలంలో సీజనల్ వ్యాదులు ప్రభలకుండా మన ఇంటి వద్ద ఉన్న పాడైన కూలర్లు, టైర్లలో పూలతొట్లలో ఉన్న నీటిని తరుచు తీసివేయాలని కోరారు త కార్యక్రమంలో వార్డు అధికారి రమాదేవి, ఆర్వో రఘు, ఆర్‌పి రుక్మిణి వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# విద్యార్థులకు మెరుగైన విద్య, నాణ్యమైన ఆహారం అందించాలి...

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి...

గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు కల్పనపై కెజిబివి, ఎస్సి, బిసి, గిరిజన సంక్షేమ, గురుకుల పాఠశాలలు, వసతి గృహ సంక్షేమ అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్





ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి

విద్యార్థులకు మెరుగైన విద్య నాణ్యమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశ మందిరంలో కేజిబివి, ఎస్సి, బిసి జిల్లా అధికారులు, గిరిజన, గురుకుల, మహాత్మా జ్యోతిభా పులే, మోడల్ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాల్స్, వసతి గృహ సంక్షేమ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థుల సంఖ్య గైర్హాజరు శాతం, మౌలిక సౌకర్యాలు కల్పన, సిబ్బంది వివరాలు, మెనూ ప్రకారం భోజనం అందజేయుట తదితర అంశాలపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని గురుకుల, సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన విద్య అందించాలని ఆదేశించారు. ఎస్సి 11, బిసి 7, కెజిబివిలు 11, మోడల్ పాఠశాలలు 5, అర్బన్ రెసిడెన్సియల్ పాఠశాల 11, గిరిజన సంక్షేమ23, మైనార్టీ9 నిర్వహించబడు తున్నాయని వాటిలో 8795 మంది విద్యార్థులు విద్య నభ్యసిస్తున్నట్లు తెలిపారు. అన్ని సంక్షేమ వసతి గృహాల్లో విద్యుత్ సరఫరా, తరగతి గదుల సంఖ్య, ఆర్.ఓ ప్లాంట్, సోలార్ వాటర్ హీటర్లు ప్రహరీలు, మౌలిక వసతులు, భవనాలు, మంచినీటి బోర్లు,మిషన్ భగీరథ నల్లా కనెక్షన్, మురుగునీటి నిల్వలు, డ్రైనేజీ సమస్యలు వంటి సమస్యల పరిష్కారానికి ప్రతిపాదనలు ఇవ్వాలని, అట్టి ప్రతిపాదనలు ఆధారంగా ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి అంచనా నివేదికలు తయారు చేయనున్నట్లు ఆయన తెలిపారు. వసతి గృహాలకు సరఫరా చేయు నిత్యావసర సరుకుల్లో నాణ్యత ఉండాలని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందించాలని స్పష్టం చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అన్నారు. వంట చేయు ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఆహారాలను తనికీ చేయాలని ఎవరైనా విద్యార్థులు జ్వరాలు, ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతుంటే సంబంధిత వైద్య శాఖ అధికారులకు సమాచారం అందించి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, బీసీ, మైనారీటీ శాఖ అధికారి శైలజ, ఎస్సీ అభివృద్ధి అధికారి సునీత, గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వసతి గృహ సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళకు చేయూత

-జిల్లా సివిల్ జడ్జి చేతుల మీదుగా కుట్టు మిషన్ పంపిణీ



భూపాలపల్లి రూరల్, ఆగష్టు 7, ప్రభాతవార్త

ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద ముస్లీం మహిళకు బుధవారం కుట్టు మిషన్‌ను జిల్లా సివిల్ జడ్జ్ జయరాం రెడ్డి చేతులమీదుగా ఫౌండేషన్ సభ్యులు మహిళకు అందజేశారు. భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని రాజీవ్‌నగర్ కాలనీకి చెందిన నిరుపేద మహమ్మద్ కైరున్ చిన్న వయసులోనే భర్తను కోల్పోయి అలాగే తనకు ఒక చిన్నపాప ఉండడతంఓ అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నానని ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్‌ను ఆశ్రయించారు. ఉపాధి కోసం ఒక కుట్టు మిషన్ కావాలని ఫౌండేషన్ వారిని ఆశ్రయించగా వారు స్పందించి ఆమహిళకు కావలసిన రూ.9వేల కుట్టు మిషన్‌ను కొనుగోలు చేసి బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా సివిల్ జడ్జ్ జయరాం రెడ్డి చేతుల మీదుగా నిరుపేద ముస్లీం మహిళకు అందజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి జయరాంరెడ్డి మాట్లాడుతూ..ఇటువంటి మంచి కార్యక్రమానికి మ్మల్ని భాగస్వామ్యం చేసినందుకు ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్, సభ్యులను అభినందించారు. భవిష్యత్తులో ఫౌండేషన్ యొక్క సేవలు రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాలని కొనియాడారు. అలాగే కార్యక్రమానికి జూనియర్ సివిల్ జడ్జ్ రామచందర్ రావు, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ బల్ల మహేందర్, జయశంకర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రసిడెంట్ సాంభరాతి పోషన్న, చింతకింది రాజు, అఫ్రోజ్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# దళిత మహిళపై పోలీసులు థర్డ్ డిగ్రీ అమానుషం

విచారణ పేరుతో వివస్త్రను చేసిన పోలీసులను డిస్మిస్ చేయాలి.

సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి.

కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్

వరంగల్ క్రైమ్, ఆగష్టు 07, ప్రభాతవార్త :



దళిత మహిళపై థర్డ్ డిగ్రీ అమానుషమని ఘటనకు బాధ్యులైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మందసంపద డిమాండ్ చేశారు. బుధవారం కాజీపేట మండలం ఆర్.ఇ.సి. స సెంటర్‌లో జిల్లాకేంద్రంలో కెవిపిఎస్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో నిరసన తెలపడం జరిగింది. అనంతరం కె.వి.పి.యస్. జిల్లా అధ్యక్షులు సాంబయ్య అధ్యక్షత వహించగా మంద సంపత్ (కెవిపియస్) జిల్లా కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ షాద్‌నగర్‌కు చెందిన దళిత మహిళ సునీత ఇంటి పక్కన గల నాగేందర్ అనేవ్యక్తి ఇంట్లో బంగారం దొంగిలించిదనే నెపంతో రాత్రి 8 గంటల సమయంలో పోలీస్ స్టేషన్ పట్టుకొచ్చి పిలిపించి పురుష పోలీసులు చీర విప్పి నెక్కర్ తొడిగి మరీ కర్రలతో కొట్టడం సిగ్గు చేటు అని అన్నారు. షాద్ నగర్ ఇన్స్‌పెక్టర్ రామ్ రెడ్డితోపాటు నలుగురు పోలీసులు దొంగతనం పేరు మీద తన భర్త భీమయ్యను మొదట్లో కొట్టి వదిలేసి తన చిన్న కుమారుడు మైనర్ లుడు తొమ్మిదో తరగతిచదువుతున్న జగదీష్‌ను సైతం కర్రలతో కొట్టడం చాలా బాధాకరం ఒకే కుటుంబంలో భర్త, భార్య, కుమారుడు ముగ్గరిని వదలకుండా చితక బాధారని బాధిత దళిత మహిళను ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఒక స్త్రీగా తను చెప్పలేని చోట కొట్టారని దెబ్బలు తట్టుకోలేక దాహం వేస్తే నీళ్ల తాగించి మరీ కొట్టారని బూటు కాళ్లతో తొక్కి బెల్ట్‌లతో చితక బాధారని చెపాపరు. నేరం ఒప్పుఉకోవాలంటు కన్న తల్లి ముందే కుమారుడు జగదీష్‌ను చిత్రహింసలు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. బంగారం దొంగతనం జరిగిందని అనుమానితులనుఅదుపులోకి తీసుకున్న పోలీసులు నిర్దాక్షిణ్యంగా నిజం ఒప్పుకోవాలని తన కన్న కొడుకు ముందే తల్లి కొడుకులను దారుణంగా కొట్టారు. కొట్టిన దెబ్బలకు స్పృహ తప్పి మూర్ఛపోగా పోలీస్ స్టేషన్ ఆవరణలోని ఫిర్యాదుదారుడితో బాధితురాలి తలకు కాళ్లకు జండ్ బామ్ వ్రాయించారు. ఫిర్యాదుదారుడి కారులోనే బాధితులను అర్ధరాత్రి ఇంటికి హుటాహుటిన తరలించారు. షాద్‌నగర్ పట్టణంలోని అంబేద్కర్ కాలనీ పక్కింట్లో నివాసముంటున్న నాగేందర్ అనే వ్యక్తి వీరిపై గత నెల 24వ తేదీన షాద్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు తమ ఇంట్లో బంగారం దొంగతనం జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ రామ్ రెడ్డి మరో నాలుగురు పోలీసు సిబ్బంది రఫి, మోహన్ లాల్, కరుణాకర్, అఖిల అనే మొత్తం ఐదు మంది పోలీసులు సునీత, భీమయ్య దంపతులను మొదట అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత భర్త భీమయ్యను వదిలేసిన పోలీసులు కుమారుడు 13 ఏళ్ల జగదీష్ తొమ్మిదవ తరగతి చదువుతున్నాడు తల్లి కొడుకులను అదుపులోకి తీసుకొని పోలీసులు తమదైన శైలిలో ఇంటరాగేషన్ చేరశారు. డిఐ రాంరెడ్డి సునీతను చిత్రహింసలకు గురి చేసినట్టు బాధితురాలు పేర్కొంది పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చిన రాత్రి తనను బట్టలు విప్పించి కాళ్ళ మధ్యన కర్రలు పెట్టి బూటు కాళ్లతో తొక్కుతూ చిర విప్పించి చెడ్డి తొడిగించి మరి కన్నకొడుకు జగదీష్ ముందే చితకబాదారు. దొంగతనం ఒప్పుకోకపోవడంతో ఆమె కొడుకు అయిన జగదీశ్వర్‌ను కూడా అరికాళ్లపై లబ్బర్ బెల్ట్‌తో కొట్టినట్టు బాధితులు పేర్కొన్నారు. కొడుతున్న దెబ్బలకు తాళలేక పోయానని బాధిత మహిళ పేర్కొన్నట్లు చెప్పారు. దళిత మహిళ సునీతపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన సంఘటనపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి. థర్డ్ డిగ్రీ ప్రయోగించిన సిఐ రామ్‌రెడ్డి మరో నలుగురు కానిస్టేబుళ్లను తక్షణమె డిస్మిస్ చేయాలి వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి ఆ కుటుంబానికి ఎక్స్ గ్రేసియా అందించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దూడపాక రాజేందర్, జిల్లా కమిటీ సభ్యులు గబ్బేట రాంకుమార్, వేల్పుల రవి, రేణుకుట్ల చేందర్, నకరకంటి సుఖర్ణ, జోగు అనిత, సురేష్, కోమల తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా, ఆగష్టు 07, ప్రభాతవార్త :

ములుగు జిల్లా పరిషత్ పాలకవర్గం,జెడ్పీ చైర్మన్ పదవీ కాలం మంగళవారంతో గడువు ముగియడంతో రాష్ట్రప్రభుత్వం ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.కు ములుగు జిల్లా పరిషత్ పాలక వర్గానాకి ప్రత్యేక అధికారిగా నియమించగా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ సంపత్ రావు, డిప్యూటీ సీఈఓ (ఎఫ్‌ఏసి) జి.జవహర్ రెడ్డి, ములుగు ఎంపిడిఓ రామక్రిష్ణ జిల్లా పరిషత్ అధికారులు దివాకర టిఎస్‌ను కలిసి పూల మొక్కను అందజేసి శాలువాతో సత్కరించారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. జిల్లా కలెక్టర్ దివకర్ టి.ఎస్.

ములుగులోని బండారుపల్లి రోడ్డు, కృష్ణ కాలనీలలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మూడవరోజు చేపట్టిన సైడ్ డ్రైనేజీ క్లీన్ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గ్రామాలలో పరిశుభ్రత పచ్చదనం పెంపొందించడం లక్ష్యంగా ప్రభుత్వం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని చేపట్టినదని తెలిపారు. మూడవ రోజు చేపట్టాల్సిన మురుగు కాల్వలు పూడిక మురుగు నీరు నిల్వ ఉండకుండా చేయటం, లోతట్టుప్రాంతాల్లో పారిశుద్ధ్యం పనులు, గుంతలు పడిన రహదారులను గుర్తించి గుంతలను పూడ్చే పనులు చేపట్టుట త్రాగునీటి చేతిపంపులు వద్ద మురుగునీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. నిర్దిష్ట లక్ష్యాన్ని చేరుకునే విధంగా రోజువారి కార్యచరణ ప్రకారం అధికారులు అన్ని మండలాలలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రామకృష్ణ, ఎంపిఓ రహిమొద్దిన్, గ్రామ పంచాయితీ కార్యదర్శి రఘు తదితరులు పాల్గొన్నారు.



# ఢిల్లీకి బయలుదేరిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు



ప్రభాతవార్త ఎల్కతుర్తి:

ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయ కులు మాట్లాడుతూ.. జంతర్ మంతర్‌లో జరిగే ఎమ్మార్పీఎస్ ధర్నాకు జిల్లా తరలి నాయకులు ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మేడి పాపయ్య ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగే ధర్నాకు రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు బుధవారం ఉదయం ఢిల్లీకి బయలుదేరినట్లు వారు తెలిపారు. వారిలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలుమారి బాలస్వామి మాదిగ మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి సాతూరి కొమల జిల్లా కన్వీనర్ గంగారపు సుమన్ కుమార్, జిల్లా కార్యదర్శి పొలుమారి గోపి, జిల్లా నాయకులు గంగరపు యశ్వంత్, నాగరాజు తదితర ఎమ్మార్పీఎస్ నాయకులు బయలుదేరినట్లు వారు తెలిపారు.

## వరంగల్ తూర్పు తెలుగు దినపత్రికల జర్నలిస్టుల సంఘం ఏర్పాటు

**కమిటీ కన్వీనర్‌గా అలువాల సదాశివుడు... మనహక్కులకై మనం సమిష్టిగా పోరాడుదాం.**

**పోచమ్మ మైదాన్ కార్పోరేషన్, ప్రభాతవార్త :**
వివిధ తెలుగు దినపత్రికలలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు సమిష్టిగా నూతన సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బుధవారం శివనగర్‌లోని సాయి కన్వెన్షన్ హాల్‌లో జరిగిన సమావేశంలో వరంగల్ తూర్పు తెలుగు దినపత్రికల జర్నలిస్టుల సంఘం ఏర్పాటు చేసి దానికి అడహాక్ కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీకి కన్వీనర్‌గా అలువాల సదాశివుడు, కో-కన్వీనర్లుగా కొత్త రమేష్, బజ్జూరి ప్రభాకర్, కర్పన స్వామి చిన్నబాబు, మైదం వెంకన్న, ఈద శ్రీనాథ్, బాదావత్ బాలాజీ, ఈర్ల సురేందర్, మేరుగు అశోక్‌ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ సోషల్ మీడియాలో వస్తున్న పోస్టింగ్‌ల పట్ల ఎదుర్కొంటున్న సమస్యలపై కులంకుశంగా చర్చించారు. అదే విధంగా తెలుగు దినపత్రికల జర్నలిస్టుల హక్కుల సాధనకై సమిష్టిగా పోరాడాలని విమర్శలు ప్రతి విమర్శలతో కాలాయాపన చేయకుండా కలిసికట్టుగా ఉండాలని ముఖ్యంగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల మంజూరి కోసం అధికార పార్టీ నేతలను, ప్రభుత్వ పాలన యంత్రాంగాన్ని కలిసి పరిష్కరించేందుకు కమిటీ కృషి చేస్తుందని ఈఎలిపారు. ఈ సమావేశంలో వి.రాంచందర్, బి.శ్రీనివాస్, ఎం.రాజేంద్రవప్రసాద్, బి. వెంకటేశ్వర్లు, వి.శ్రీనివాస్, కె. రమేష్, టి.నరేష్, ఆర్.ఉపేందర్, ఎం.డి. జాఫర్, పి.వేణు, కె.భరత్, బి.కిరణ్, నరేష్, పి.నర్సయ్య తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.








## లింక్ ఓపెన్ చేస్తే ఖాతా ఖాళీ కావడం ఖాయం

**ఎస్.బి.ఐ. ఖాతాదారులకు రివార్డు పాయింట్స్ పేరుతో నకిలీ మేసేజ్‌లు**

**వరంగల్ క్రైమ్, ఆగస్టు 07, ప్రభాతవార్త :**




సైబర్ నేరగాళ్లు (సైబర్ క్రిమినల్స్) మరో కొత్తరకం మోసానికి తెరతీశారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఖాతాదారులను లక్ష్యంగా చేసుకున్న కేటుగాళ్ళు ఎస్‌బీఐ రివార్డు పాయింట్స్ పేరుతో ఒక నకిలీ మేసేజ్‌ను సర్క్యులేట్ చేస్తున్నారని సైబర్ క్రైమ్ పోలీసులు పేర్కొన్నారు. "ప్రియమైన వినియోగదారులారా ! మీ ఎస్‌బీఐ నెట్ బ్యాంకింగ్ రివార్డు పాయింట్లు (9980.00) గడువు నేటితో ముగుస్తుంది వెంటనే ఎస్‌బిఐ రివార్డ్ యాప్ ఇన్‌స్టాల్ ద్వారా రిడీమ్ చేసుకోండి నేరుగా మీ ఖాతాలో నగదు డిపాజిట్ అవుతుంది. అంటూ నకిటీ మేసేజ్‌లు పంపిస్తున్నారు. వచ్చిన మేసేజ్ నిజమని నమ్మి లింక్‌ను ఓపెన్ చేసి ఎస్‌బీఐ రివార్డు యాప్ డౌన్‌లోడ్ చేసుకుంటే వెంటనే మీ ఫోన్‌ను సైబర్ నేరగాళ్ళు హ్యాక్ చేస్తారు. దాంతో మీ ఫోన్ కంట్రోలింగ్ వారి చేతికి వెళ్తుంది ఫోన్‌లో మీరు ఎస్‌బీఐ ఖాతా వివరాలు నమోదు చేయగానే వారు ఖాతాలో ఉన్న డబ్బు ఖాళీ చేస్తారని కాబట్టి ఇలాంటి లింకులు ఓపెన్ చేయకూడదని సైబర్ క్రైమ్ పోలీసులు హెచ్చరిస్తున్నారు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, ఆగస్టు 07, ప్రభాతవార్త :**
జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా బుధవారం కొత్తవాడ ప్రాంత పరిధిలోని కొండ లక్ష్మణ్ బాపూజీజంక్షన్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు 23వ డివిజన్ మాజీ కార్పొరేటర్ యెలుగం లీలావతి సత్యనారాయణ చేనేత కార్మికులతో కలిసి నేత కార్మిక మగ్గం యొక్క ప్రతిమకు పూలమాలలు వేయడంజరిగింది. ఈ సందర్భంగా యెలుగం లీలావతి సత్యనారాయణ చేసేత కార్మికులను ఘనంగాసత్కరించారు. ఇట్టి కార్యక్రమంలో భాషకర్ల హరిక్రిష్ణ పటేల్, లక్సర్స్ మోగిళి, రావుల రాజీవ్, అక్బర్ చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.





## స్వచ్ఛదనం - పచ్చదనంలో అందరూ భాగస్వాములు కావాలి.

**వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్**



**వరంగల్ క్రైమ్, ఆగస్టు 07, ప్రభాతవార్త :**
స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వరంగల్ ఏసిపి నందిరామ్‌నాయక్ పిలుపునిచ్చారు. స్వచ్ఛదనం - పచ్చదనంలో భాగంగా బుధవారం వరంగల్‌లోని శ్రీ భద్రకాళి దేవాలయ ఆవరణలో పూల మొక్కలు నాటిన ఏసీపి నందిరాంనాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని వరంగల్ ఏసిపి నందిరాంనాయక్ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి మరియు సహాయ కమిషనర్ శ్రీమతి శేషు భారతి, ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషు, సీఐ తుమ్మ గోపి, ఎస్సై నవీన్ కుమార్, ఆలయ పర్యవేక్షకులు అద్దంకి విజయ్ కుమార్, ఫిజికల్ డైరెక్టరు తుమ్మ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నడకూడ ప్రభుత్వ భూములను సందర్శించిన ఎమ్మెల్యే రేవూరి

**స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే**

**నడికూడ జెడ్పిఎస్ఎస్ పాఠశాల సందర్శన**

**సీజనల్ వ్యాదుల నివారణకు అధికారులకు సూచన**

**నడికూడ, ప్రభాతవార్త:**
నడికూడ మండల కేంద్రంలోని ప్రభుత్వ భూములను బుదవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అధికారులతో సందర్శించారు. హద్దులను గుర్తించి వెంటనే బౌండరీస్ ఏర్పాటు చేయాలని అధికారులకు తెలిపారు. మండల అభివృద్ధి కోసం ప్రభుత్వ భూములను ఏ విదంగా ఉపయోగించుకోవాలనే దానిపై పరిశీలించడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. అలాగే మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి అక్కడ కావాల్సిన వసతులపై విద్యాశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా జిల్లా పరిషత్ పాఠశాలలో టాయిలెట్స్, డైయినింగ్ హాల్ ఇతర వసతులు కావాల్సి ఉందని పాఠశాల ప్రధానోపాద్యాయులు తెలుపుతూ ఎమ్మెల్యేకు పాఠశాల ప్రధానోపాద్యాయులు మెమోరాండం ఇచ్చారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా అసంపూర్తి పనులను వెంటనే పూర్తి చేయాలని వాటి వివరాలను తెలపాలని అధికారులను ఆదేశించారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నడికూడ గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలను నాటారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలోని పలు సమస్యలపై కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని అదికారులకు ఆదేశించారు. ఆగష్టు 7న మురికి కాలవలు నీటి నిల్వ ప్రాంతాలను శుభ్రం చేయడం, గుంతలను పూడ్చడం, ఆగష్టు 8 సీజనల్ వ్యాదుల నియంత్రణపై అవగాహన, వీది కుక్కల దాడుల నివారణ చర్యలు, ఆగష్టు 9న డ్రైడే ప్రభుత్వ సంస్థలను శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. ప్రజలు ఆనారోగ్య బారిన పడకుండా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉండలని, సమర్ధవంతంగా పారిశుద్య నిర్వహణ ద్వారా ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిపి కిషోర్‌కుమార్, ఎమ్మార్వో నాగరాజు, ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంఈఓ రమాదేవి సంబందిత శాఖల అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా చేనేత దినోత్సవం

**ముఖ్యఅతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్**

**భీమదేవరపల్లి ప్రభాతవార్త:**
మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్‌లో జాతీయ చేనేత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బుధవారం సీనియర్ పద్మశాలి సంఘ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఊస కోయిల ప్రకాష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిధిగా హాజరై కొండ లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం బిసి కుల వృత్తుల వ్యవస్థను పటిష్టం చేసి ఆర్థికంగా పరిపుష్టి పొందడం కోసం దోహదం చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘ నాయకులు, నేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ గ్రామాలలో మొక్కలు నాటిన మంత్రి పొన్నం ప్రభాకర్

**ప్రభాతవార్త ఎల్కతుర్తి:** మండలంలోని జిలుగులు గోపల్పూర్ గ్రామాలను సందర్శించి స్వచ్ఛదనము పచ్చదనము కార్యక్రమంలో భాగంగా వివిధ గ్రామాలలో మొక్కలను నాటిన రోడ్డు రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎంపీడీవో, ఎంపీఓ సంబంధిత అధికారులను నీటి సమస్యలు ఇతర సమస్యల గురించి వారిని అడిగి తెలుసుకొని గ్రామాల్లోని ప్రజలకు ఎలాంటి లోటు లేకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ఎంపీడీవో ఇన్ విజయ్ కుమార్, ఎంపీఓ గజ్జల విమల, మిషన్ భగీరధ ఏఈ సుభాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, గోలి రాజేశ్వరరావు, తంగెళ్లపల్లి రమేష్, సంతాజి రమేష్, జోగిరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.



# పుట్టిన శిశువుకు తల్లిపాలే సంపూర్ణ ఆరోగ్యం

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*జనగామ టౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త :* పుట్టిన శిశువుకు తల్లిపాలు సంపూర్ణ ఆరోగ్యాన్ని కలుగచేస్తాయని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా జిల్లాలో ఈనెల 1నుంచి 7వ తేదీ వరకు నిర్వహించే ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యతపై బుధవారం మాత శిశు ఆరోగ్యకేంద్రంలో గర్భిణీలకు, బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు ముర్రుపాలు తాగించాలని, అవి శిశువుకు అమృతంతో సమానం అని, దీంతో చిన్నారుల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తల్లిపాలలో శిశువుకు కావాల్సిన అన్నిపోషక పదార్థాలన్నీ పూర్తి



మోతాదులో ఉంటాయని, మొదటి ఆరునెలలపాటు కేవలం తల్లిపాలు మాత్రమే తాగించాలని, ఆరునెలల తరువాత అదనపు ఆహారంతోపాటు రెండుసంవత్సరాల వరకు తల్లిపాలు పట్టడం వలన బిడ్డకు మేధస్సు అభివృద్ధి చెందుతుందన్నారు. తల్లిపాలు తాగే పిల్లలు ఆరోగ్యంగా పెరుగుదలతోపాటు రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని, పిల్లలకు సౌకర్యంగా ఎలాపాలు ఇవ్వాలో పద్ధతులను గర్భిణీలు, బాలింతలకు ఆశాకార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్ల సహాయంతో గ్రామాలలో ప్రత్యేక అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రసూతి వార్డులో ఉన్నటువంటి బాలింతలను కలిసి వారియోగక్షేమాలను తెలుసుకుని వారికి తల్లిపాలపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఆస్పత్రులలో వసతుల గురించి కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, ఎంసీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ గోపాలరావు, మెడికల్ కాలేజీ సూపరింటెండెంట్ డాక్టర్ రవీందర్, డీఎంహెచ్ఓ అండ్ ఎంసీహెచ్‌స్టాఫ్ సీడీపీఓ రమాదేవి, ఏసీడీపీవో సత్యవతి, పోషణ్ అభియాన్ జిల్లా సమన్వయ కర్తలు రాజశేఖర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది, సఖి సిబ్బంది పాల్గొన్నారు.

## సృజనాత్మకత వెలికితీసే ప్రక్రియే ఇన్నోవేటర్

**- ప్రతీ ఒక్కరూ ఇన్నోవేటర్స్‌గా వెలుగొందాలి**

**-జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

*జనగామ టౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త :*



ప్రతీ ఒక్కరిలో సృజనాత్మకథ నిబిడీకృతమై ఉంటుందని దానిని వెలికితీసే ప్రక్రియే ఇన్నోవేటర్ కార్యక్రమం అని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్ వద్ద ఉన్న ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఇన్నోవేటర్స్ ప్రచార కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పాఠశాల నుంచి నెహ్రూపార్కు వరకు ప్లకార్డులను చేతబూని నినాదాలు చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ పింకేష్‌కుమార్ మాట్లాడుతూ చదువుతో నిమిత్తం లేకుండా సరికొత్త ఆవిష్కరణలతో విభిన్న అంశాలను సులభతరమైన పద్ధతుల్లో కనుగొనే వారినే ఇన్నోవేటర్స్ అంటారని, ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు. ప్రతీ ఒక్కరిలో సృజనాత్మకత నిబిడీకృతమై దాగి ఉంటుందని దానిని వెలికితీసే ప్రక్రియే ఇన్నోవేటర్ కార్యక్రమం అని, ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఇన్నోవేటర్‌గా రాణించాలంటే మెదడుకు పదునుపెట్టే పలు అంశాలను సులభతరమైన పద్ధతుల్లో రూపొందించి అందించాలన్నారు. కార్యక్రమంలో జీసీడీఓ గౌసియాబేగం, ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఈడీఎం గౌతమ్, ఎస్ఐ తిరుపతి, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ మధు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## గుంతలమయమైన రోడ్డుకు మరమ్మతులు

*జనగామ టౌన్, ఆగస్టు 7 ప్రభాతవార్త :* పెంబర్తి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం నుంచి రైల్వేస్టేషన్ వరకు గుంతలమయమైన ప్రధాన రహదారితో ప్రజలు ఇబ్బందులకు గురవుతుండగా కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బంద్రు సిద్దులు ఆధ్వర్యంలో రోడ్డును తాత్కాలికంగా మరమ్మతులు చేయించారు. ఈకార్యక్రమంలో మండల ఈసీ మెంబర్ అంబాల సంపత్, మాజీ వార్డు సభ్యులు ఎండి.ఇబ్రహీం, గొలుసుల దుర్గాచలం, ఆత్మకూరు స్వామి, డి.రామ్ తదితరులు పాల్గొన్నారు.



## వ్యాసరచనలో ప్రతిభ కనబరిచిన రమ్య

*జనగామ కలెక్టరేట్, ఆగస్టు 7 ప్రభాతవార్త :*



చేనేత రంగం సుస్థిరత, ఆవిష్కరణలు అనే అంశంలో వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన వాణి హైస్కూల్‌కు చెందిన టెన్త్ విద్యార్థిని నూకల రమ్యను బుధవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా శాలువా, మెమెంటోతో సత్కరించారు. ఈసందర్భంగా విద్యార్థిని రమ్యను పాఠశాల ప్రిన్సిపాల్ సుమలత, ఉపాధ్యాయులు అభినందించారు. అదేవిధంగా బిషప్ తుమ్మబాల పాఠశాలకు చెందిన టెన్త్ విద్యార్థిని కె.యశస్విని తృతీయస్థానంలో విజేతగా గెలుపొందారు. ఈసందర్భంగా కలెక్టర్ శాలువా, మెమెంటో అందచేశారు. ఈసందర్భంగా పాఠశాల హెచ్‌ఎం వై.బాల ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

**-బొమ్మ నరసింహులుకు సన్మానం..:**

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా జౌళిశాఖ ఆధ్వర్యంలో కలెక్టర్‌చే కళాకారులను సన్మానించారు. ఈసందర్భంగా బొమ్మ నరసింహులును సన్మానించారు. ఈకార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు వేముల బాలరాజు, వల్లాల శ్రీనివాస్, గణపురం నగేష్, గాడిపెల్లి మార్కండేయ, సొసైటీ అధ్యక్షులు చేనేత కళాకారులు పాల్గొన్నారు.

## తల్లిపాలే సంపూర్ణ ఆహారం

*దేవరుప్పుల, ఆగస్టు 7 ప్రభాతవార్త :* తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ఈనెల 1నుంచి 7వ తేదీవరకు వారోత్సవాలను నిర్వహించారు. ఈసందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతపై తల్లిపాలు బిడ్డకు ఎంత అవసరమే అవగాహన కల్పించినట్లు వైద్యాధికారి పూజ తెలిపారు. బుధవారం వారోత్సవాల సందర్భంగా మండలకేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో వైద్యాధికారి పూజ ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ పుట్టిన మొదటి గంటలో తల్లిపాలు (ముర్రుపాలు) అమృతం లాంటివని అవి వారికి సంపూర్ణ ఆహారం అని అందులో అనేక పోషకవిలువలు కలిగి ఉండి బిడ్డకు వ్యాధినిరోధక శక్తి కటుతుందని తెలియచేశారు. పుట్టిన బిడ్డకు ఆరునెలల పాటు తల్లిపాలు సంపూర్ణ ఆహారమని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం వసంత, అంగన్‌వాడీ టీచర్లు సులోచన, అంజమ్మ, ఆశా కార్యకర్తలు, జ్యోతి, పుష్ప, అనిత, శోభ, అండాలు పాల్గొన్నారు.





## ఆడెపు రమేష్‌కు బదిలీ వీడ్కోలు

*చిల్పూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త :*



చిల్పూరు మండలకేంద్రంలో అత్యంత ప్రసిద్ధి గాంచిన శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో బుధవారం దేవస్థానంలో గత 18సంవత్సరాలుగా పనిచేసిన జూనియర్ అసిస్టెంట్ ఆడెపు రమేష్‌ను రీజినల్ జాయింట్ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయశాఖ హైదరాబాద్ ఉత్తర్వుల మేరకు సాధారణ బదిలీ ప్రక్రియలో భాగంగా పాలకుర్తిలోని శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంకు బదిలీ అయ్యారు. ఈసందర్భంగా వారికి అర్చకులు, సిబ్బంది శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఈవో బి.లక్ష్మీప్రసన్న, ఆలయ ముఖ్య అర్చకులు బి.రవీందర్‌శర్మ, అర్చకులు శ్రీరంగాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

*తరిగొప్పుల, ఆగస్టు 7 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలోని అబ్దుల్‌నాగారం అంగన్‌వాడీ 1,2 కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బి.రంగమ్మ హాజరై తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని తల్లిపాల గురించి తల్లులకు వివరించారు. అనంతరం పిల్లలకు అన్నప్రాసన చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ప్రేమ, ఆసియాబేగం, శ్రీవాణి, ఆశ శోభ, మహిళా సంఘం సీఏ స్వప్న, అంగన్‌వాడీ టీచర్లు రేణుక, మంజుల, తల్లులు, గర్భిణీలు, ఆయాలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

*పాలకుర్తి, ఆగస్టు 7 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు మాచర్ల సారయ్య అధ్యక్షతన గుడివాడ చౌరస్తా నుంచి రాజీవ్ చౌరస్తా వరకు ర్యాలీతో వచ్చి అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్నిమారినా కూడా నేతన్నల బతుకు మాత్రం మారడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. నేతన్నలంతా కూడా ప్రతిరంగంలో ముందుండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల చేనేత కార్యదర్శి దేవసాని కృపాకర్, చిదురాల ధనుంజయ్, పెనుగొండ రమేష్, బైరు భార్గవ్, మేడారపు సుధాకర్, వైట్ల రంగయ్య, చిలక మారి సోమేశ్వర్, కూరపాటి సుదర్శన్, రాపోలు తిరుపతి, వరప్రసాద్, చిదురాల మార్కండేయ, దేవసాని నరేష్, పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చేయూత

*తరిగొప్పుల, ఆగస్టు 7 ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని అంకుషాపురం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన తాటికొండ నర్సయ్య అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. దహన సంస్కారాల నిమిత్తం కాంగ్రెస్‌పార్టీ నాయకుడు బైకాని బాలరాజు యాదవ్ రూ.5వేలు అందచేశారు. అలాగే దశదిన కర్మ కొరకు బుధవారం 50కేజీల బియ్యంను గ్రామ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో అందచేశారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు మాదాసు భిక్షపతి, బటస్టు సురేందర్‌రెడ్డి, కొయ్యడ శ్రీనివాస్, సదానందం, మల్లేశం, రాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ డిక్లరేషన్‌కు అనుగుణంగా నిధులు కేటాయించాలి

నర్సంపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ అనుగుణంగా నిధులు కేటాయించాలని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, నర్సంపేట పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు గౌడ్‌లు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం స్థానికన ఎమ్మార్వో కార్యాలయంలో డిటి రేణుకి వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో చేవెళ్ల నిర్వహించిన ఎస్సీ డిక్లరేషన్‌లో ఇచ్చిన ప్రధాన హామీలైన అంబేద్కర్ అభయ హస్తం,ఎస్సీ కార్పోరేషన్ ద్వారా స్వయం ఉపాధికి రుణాలు,షెడ్యూలు కులాల సాంఘీక సంక్షేమ వసతి గృహాల పునర్నిర్మాణం తదితర అంశాలు రాష్ట్రబడ్జెట్లలో ఏలాంటి నిధులు



కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ డిమాడ్లతో నెరవేర్చి ఎస్సీలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ బిజెపి ఎస్సీ మోర్చా ద్వారా విన్నపం ఎస్సీ ఉపకులాల మాల మరియు మాదిగ కార్పోరేషన్లకు సంవత్సరానికి 750కోట్లు కేటాయించాలి. అంబేద్కర్ అభయహస్తం కింద ప్రతి కుటుంబానికి 12లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయాలన్నారు.ప్రతి ఎస్సీ కుటుంబానికి శాశ్వత ఇల్లు నిర్మాణానికి రూ.5లక్షలు ఆర్థిక సహాయం అందజేయాలి. ఎస్సీ హాస్టల్ పునర్నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించాలి అని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో అన్ని కలెక్టరేట్ ముట్టడిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శిలు కొంపెల్లి రాజేందర్, గూడూరు సందీప్, వరంగల్ జిల్లా ఎస్సీ మోర్చా కో కన్వీనర్ కునమల పృథ్వీరాజ్, ఓబీసపీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, కౌన్సిలర్ జుర్రు రాజు, సీనియర్ నాయకులు పొదిల్ల రామచందర్, ఉపాధ్యక్షులు వల్లాజీ నరేందర్, కార్యదర్శి ఠాకూర్ విజయ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలి

నర్సంపేట,ఆగస్టు 7, ప్రభాతవార్త



మహిళలకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని ఏఐఎఫ్‌డిడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగల రాగసుధ అన్నారు. పసిపిల్లలు మహిళలపై జరుగుతున్న అఘాయి త్యాలను అరికట్టాలని,ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి అర్హులైన మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇవ్వాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగల రాగసుధ డిమండ్ చేశారు.బుధవారం ఏఐఎఫ్‌డిడబ్ల్యూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మహిళా సమస్యలపై నర్సంపేట తసీల్ధార్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించి కార్యాలయ అధికారి ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మెమోరండం సమర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళలకు అనేక ఆశాజనకమైన హామీలు ఇచ్చి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చి 9నెలలు గడుస్తున్నా నేటికీ హామీలను అమలు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు గడ్డం స్వరూప, పుట్టపాక సునీత, బెజ్జంకి అచల, జన్ను విజయ, పిట్టల పద్మ, సమ్మక్క, లక్ష్మి, విమల, పుష్ప లతో పాటు మహిళలు పాల్గొన్నారు.

## ట్యాంక్ బండ్‌పై పాపన్న విగ్రహం వెంటనే ఏర్పాటు చేయాలి

**-మోకుదెబ్బ రమేష్ గౌడ్**

నర్సంపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త



హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై తొలి దళిత బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వెంటనే ఏర్పాటు చేయాలని గౌడ జన హక్కుల పోరాటం సమితి మోకు స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు.నర్సంపేట మండలం సర్వాపురం గ్రామంలో జిల్లా కమిటీ సమావేశం బుధవారం జరిగింది.ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం పాపన్న గౌడ్ ఏర్పాటు కోసం స్థలం జీఓ జారీ చేసి సేకరించి ఏర్పాటు చేయలేదన్నారు.ప్రస్తుత ప్రభుత్వం ఈ నెల 18లోపు పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేసి అధికారికంగా అక్కడనే జయంతి కార్యక్రమం నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు.అణగారిన వర్గాలకు రాజ్యాధికారంతోనే సామాజిక న్యాయం జరుగుతుందని నిరూపించిన వీరుడు పాపన్న గౌడ్ అని ఆయన అభివర్ణించారు.ఈ నెల 18 నుండి 25 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రాలలో గౌడ సంఘాల నాయకులు,ప్రజలు బహుజన వార్గలతో కలిసి పెద్ద ఎత్తున నిర్వహించాలని రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జాతీయ ప్రధాన కార్యదర్శి గుల్లపెల్లి ఉమేందర్ గౌడ్, రాష్ట్ర నాయకులు గంప రాజేశ్వర్ గౌడ్, శీలం వీరన్న గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోడిగే మల్లేశం గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి జునూరి నరేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి కొండి రాము గౌడ్, మండల కార్యదర్శి గందసిరి సాంబరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత మగ్గం వర్క్స్ శిక్షణ ప్రారంభోత్సవం

నర్సంపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త




నర్సంపేట పట్టణంలో ప్రతిభ స్వచ్చంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ సహకారంతో బుధవారం మహిళలకు ఉచిత మగ్గం వర్క్స్ మరియు టైలరింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమం సంస్థ కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎఫ్ఎంఎం సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు ఉచిత మగ్గం శిక్షణ ద్వారా ఆర్థికంగా ఎదిగి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని స్వయం సమృద్ధిని సాధించాలని పిలుపునిచ్చారు.ఎంతో ఖర్చు పెట్టి నేర్చుకొనే మగ్గం నైపుణ్య శిక్షణను సంస్థ ద్వారా ఉచితంగా అందిస్తున్నట్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మగ్గం వర్క్స్ ద్వారా వ్యాపారం చేసి లాభాలు గడించి కుటుంబ పోషణకు చేదోడుగా ఉపయోగించుకోని ఆర్థికంగా ఎదగాలని కోరారు.అనంతరం మహిళలకు ఉచితంగా మగ్గం శిక్షణకు సంబంధించి మెటీరియల్ సంస్థ డైరెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రతిభ సంస్థ అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్, ఎఫ్ఎంఎం ప్రాజెక్టు ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్, సంస్థ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ బత్తుల కరుణ,కన్స్యూమర్ ఫోరమ్ విజిలెన్స్ కమిటీ మెంబరన నాగేల్లి సారంగం గౌడ్, స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, మగ్గం ట్రైనర్ నాడెం లక్ష్మి, స్వచ్ఛంద సంస్థ వాలంటీర్ మొగిలిచెర్ల రాము సేవక్, ఎఫ్ఎంఎం సంస్థ ప్రాజెక్టు మేనేజర్ అజయ్ కుమార్, సంస్థ సిబ్బంది రవి మరియు శిక్షణ కొరకు వచ్చిన మహిళలు పాల్గొన్నారు.

## సివిల్ హాస్పిటల్ సందర్శించి పండ్లు పంపిణీ చేసిన సిడిపివో

నర్సంపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త



అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల ముగింపు రోజు సందర్భంగా నర్సంపేట సెక్టార్ పరిధిలో ప్రాజెక్టు సిడిపివో మధురిమ ఆధ్వర్యంలో బుధవారం సివిల్ హాస్పిటల్‌లో సందర్శించి 25మంది స్త్రీలకు పండ్లు,25మంది పిల్లలకు దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాస్పిటల్ సూపరిడెంట్ డాక్టరన గోపాల్ మాట్లాడుతూ ఐసిడిఎస్ చేస్తున్న ఈ కార్యక్రమం చాలా గొప్పదని తల్లులకు అవగాహన కల్పించడంలో ఐసిడిఎస్,వైద్యశాఖ రెండు శాఖల సమన్వయంతో ఎంతో అవసరమని తెలిపారు.అనంతరం ప్రదర్శనగా మున్సిపల్ కార్యాలయంనకు వెళ్లి ఐకెపి కార్యాలయంలో ఐకెపి ఆర్‌పిలు మరియు ఎస్ఎల్ఎఫ్ అధ్యక్షులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో సిడిపివో మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే వచ్చే ముర్రుపాలు ఒక టీకా లాంటిదని ఆ పాల మీద ఉన్న అపోహాలను తొలగించి ముర్రుపాలు పట్టించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేస్తున్నామని ఇది ప్రతి ఒక్కరూ ప్రచారసాధకులుగా ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ గోపాల్, సిడిపివో మధురిమ, ఏసిడిపిఓ హేమలత, కౌన్సిలర్స్ అంజలి, కీర్తి రెడ్డి, ఎలకంటి విజయ్ కుమార్, శీలం రాంబాబు, టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు ఆడెపు రమాదేవి, హెల్త్ ఎడ్యుకేటర్ మార్త, ఏఎన్ఎం కవిత, శ్రీరామోజు మురళి, సూపర్వైజర్, అంగన్వాడీ టీచర్స్, ఆశా కార్యకర్తలు, ఆపిలు, ఎస్ఎల్ఎఫ్ అధ్యక్షురాల్లు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## 10వ వార్డులో పోచమ్మ తల్లి బోనాలు

నర్సంపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలో 10వ వార్డులో శ్రావణ మాసంలో బోనాలు పండుగ మొదటి వారం బుధవారం పోచమ్మ తల్లికి పూజలు నిర్వహించారు.భక్తులు బోనాలు సమర్పించారు.ప్రతి బుధవారం ప్రతి ఆదివారం శ్రావణ మాసం మొత్తం బోనాల పండుగ జరుపుకునేలా ఏర్పాట్లు పూజారు చేశారు.

## మాదన్నపేట చెరువు ప్రాంతాన్ని సందర్శించిన ఏసిపి

నర్సంపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త



మాదన్నపేట చెరువు ప్రాంతాన్ని ఏసిపి సందర్శించారు.వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్, ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ ఆదేశాల ప్రకారంగా బుధవారం నర్సంపేటలో నర్సంపేట ఏసిపి మరియు నర్సంపేట ఇన్స్పెక్టర్ నర్సంపేటలోని లోతట్టు ప్రాంతాలైన ఎన్టీఆర్ నగర్ మరియు మాదన్నపేట చెరువు ప్రాంతాన్ని సందర్శించారు.గత రెండు రోజులుగా కురిసిన వర్షాల కారణంగా మాదన్నపేట చెరువు మత్తడి పోస్తుంది.కావున ప్రజలు ఎవ్వరు కూడా నీటి ప్రాంతాల్లో చేపలకి గానిఇ ఈతలకు గాని వెళ్లకూడదన్నారు.మరియు రోడ్డుపైన నీళ్లు వెళుతుంటే వాటిని దాటడానికి ప్రయత్నం చేయకుడదన్నారు.ఏమైనా అత్యవసర పరిస్థితులు కనుక ఉన్నట్లయితే 100 నెంబర్‌కు కాల్ చేయగలరని సూచించారు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

నర్సంపేట, ఆగస్టు 7,ప్రభాతవార్త

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా బుధవారం నర్సంపేట బట్టల వర్తక సంఘం ఆధ్వర్యంలో శ్రీ మార్కండేయుని చిత్ర పటానికి పూలమాల వేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బాల్నే జగన్ మాట్లాడుతూ గౌరవ భారత ప్రధాని నరేంద్ర మోడీ 2015 ఆగస్టు 7ను జాతీయ చేనేత దినోత్సవంగా ప్రకటించారన్నారు.చేనేత వస్త్రాలు ప్రజలందరూ ధరించాలని నిండైనా భారతీయతకు నిజమైన అందాన్ని ఇచ్చే చేనేత వస్త్రాలు దరిద్దాం భారతీయ చేనేత దినోత్సవం సంధర్భంగా చేనేత రంగ పరిశ్రమల కోసం ప్రతి ఒక్కరం పునరంకిదమైదాం అని సంతోషం వ్యక్తం పరిచారు.ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షులు కుచన రవీందర్, సదానందం, ఉపేందర్, కృష్ణ రెడ్డి, వెలుదండి వెంకన్న, బంక పరమేష్, శివరామకృష్ణ, రవి, గొట్టిముక్కులా శ్రీను, ఏకాభ్రం, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల ద్వారా విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



భూపాలపల్లి రూరల్, ఆగస్టు 7, (ప్రభాతవార్త)

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి నిష్ణాతులైన ఉపాధ్యాయ బృందాలు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నారని కాబట్టి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలోని పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కోరారు. గొర్లవీడు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు డి. అనిత అధ్యక్షతన ఉపాధ్యాయ బృందం సమిష్టిగా ఆర్థిక చేయూత అందించి విద్యార్థులకు ఉచితంగా బెల్టులు, షూస్, టై, ఐడి కార్డులు, డైరీలు, మరియు ఎస్ఎంహెచ్ఎస్ మెటీరియల్ అందజేసి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొని విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాల విద్యకు బడ్జెట్లో అధిక నిధులు కేటాయించి అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా మౌలిక వసతులు కల్పించిందని ఇటీవల పాఠశాలలకు ఉచిత విద్యుత్ సౌకర్యం మరియు పరిశుభ్రం కోసం నెలవారీగా నిధులు కేటాయించిందని భవిష్యత్తులో ఆవాస ప్రాంత విద్యార్థులక రవాణా సౌకర్యం కల్పించి ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను ప్రభుత్వ పాఠశాలలో అందించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని కాబట్టి తల్లిదండ్రులందరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని తమ పిల్లలు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా గొర్లవీడు ఉపాధ్యాయ బృందాన్ని ఆదర్శంగా తీసుకొని మిగితా పాఠశాలలో కూడా ఉపాధ్యాయులు మంచి నిర్ణయాలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. గత సంవత్సరం గొర్లవీడు ప్రభుత్వ పాఠశాలలో చదివి త్రిబులన ఐటీ బాసర విద్యా సంస్థకు ఎంపికైన అక్షితను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ మాట్లాడుతూ పాఠశాలలో నెలకొన్న ప్రహరీ గోడ నిర్మాణం వాటర్ ప్లాంట్ ఏర్పాటు క్రీడా మైదానం చదివిన చేయడం అసంపూర్తిగా ఉన్న మన ఊరు మనబడి పనులకు పూర్తి చేయడానికి మరియు టాయిలెట్స్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరగా ఎమ్మెల్యే సత్వరమే స్పందించి నిధులు కేటాయిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షల విభాగం అధికారి మందుల రవీందర్ రెడ్డి, డిపిఓ నారాయణరావు, డిఎల్పిఓ వీరభద్రం, ఎంపిఓ నాగరాజు, గ్రామస్తులు రామినేని రవీందర్, సదయ్య ఉపాధ్యాయులు రేగురి సుభాకర్ రెడ్డి, దేవదాస్ జయప్రకాష్, మాలతి, మేనక, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం-పచ్చదనంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-గణపురంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర**

గణపురం, ఆగస్టు 7, (ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం గణపురం మండల కేంద్రంలో నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మండల అధికారులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి మొక్కలను నాటారు. అనంతరం ప్రధాన రహదారిపై అధికారులు కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చీపురు చేతపట్టి రోడ్డుపై ఉన్న చెత్తను శుభ్రం చేశారు. అనంతరం మాట్లాడుతూ...స్వచ్ఛమైన పర్యావరణాన్ని యధావిధిగా ముందు తరాలకు అందించాలని అన్నారు. పచ్చదనం పరిశుభ్రతతో గ్రామాలు విరాజిల్లినప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఆరోగ్యవంతమైన గ్రామాలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణలో మొక్కలు నాటి పర్యవరణాన్ని కాపాడాలని కోరారు. లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..

నిరుపేదలక కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో గణపురం మండల పరిధిలోని లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. అనంతరం లబ్దిదారులందరికి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, వైస్ ఎంపీపీ అశోక్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి చోటేమియా, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దూడపాక శంకర్, మాజీ ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, గణపురం పంచాయతీ కార్యదర్శి విజేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి మామాండ్ల మల్లికార్జున గౌడ్, గణపురం మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, చెల్పూర్ మాజీ సర్పంచ్ కొత్త పద్మా వెంకన్న, కాంగ్రెస్ పార్టీ యూత్ జిల్లా నాయకులు పోశాల మహేష్, సోషల్ మీడియా ఇన్చార్జ్ జోదు ప్రదీప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ పంపిణీ

భూపాలపల్లి, ఆగస్టు07, (ప్రభాతవార్త)



జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భూపాలపల్లి పట్టణంకు చెందిన నిరుపేద ముస్లీం సొదరికి ఉచితంగా కుట్టు మిషన్ను బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా జిల్లా సీనియర్ సివిల్ జడ్జీ జయరాంరెడ్డి హాజరై పట్టణంలోని రాజీవ్నగర్లో నివసిస్తున్న మహ్మద్ కైరున్కు కుట్టుమిషన్ను అందజేయటం జరిగింది. చిన్న తనంలో భర్తను కోల్పోయి నిరుపేద కుటుంబంలో ఉన్న మహ్మద్ కైరున్ పరిస్థితిని గుర్తించిన ఫౌండేషన్ ఉపాధి కల్పన నిమిత్తం 9 వేల విలువైన కుట్టుమిషన్ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి మాట్లాడుతూ నిరుపేద ముస్లీం మహిళ కైరున్ కూతురు విద్యకు అయ్యే ఖర్చును సైతం ఫౌండేషన్ భరిస్తుందని భరోసా కల్పించారు. ఇటువంటి మంచి కార్యక్రమంకు భాగస్వాములను చేయటం పట్ల జడ్జీ జయరాంరెడ్డి ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జీ రాంచదర్రావు, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి బల్ల మహేందర్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహ్మద్ ఫాజిల్, కో ఆప్షన్ మెంబర్ ఇర్ఫాన్, నాయకులు హబీబ్, షబ్బీర్ఖాన్, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాతి పోషన్న, చింతకింది రాజు, బోనాల మదు, నేర్పాటి అశోక్, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘంలో వసూళ్ల పర్వం

**-ఆరికట్టకపోతే ఆందోళనే**

**-బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్**

చిట్యాల, ఆగస్టు 7, (ప్రభాతవార్త)

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో వసూళ్ల పర్వం కొనసాగుతుందని బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు పంట రుణాలను మూడు దశల్లో మాఫీ చేసి తిరిగి రుణాలను అందిస్తుందని చెప్పారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నా డిసిసిబి బ్యాంకు ద్వారా పంట రుణాలను తీసుకునేందుకు రైతులు పిఎసిఎస్ ద్వారా వడ్డీ డబ్బులు చెల్లించి రుణానికి సంబంధించిన డాక్యుమెంట్స్ తయారుచేసి ఇవ్వాల్సి ఉంటుంది. ఇక్కడ రైతుల నుండి సిబ్బంది, అందిన కాడికి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. అమాయక రైతుల నుండి అక్రమంగా వసూలు చేస్తూ రైతులను నిండా మంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వసూళ్ల పర్వంపై దృష్టి సారించి నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వెంకటేష్ గౌడ్ హెచ్చరించారు. ఈ విషయమై పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి వివరణ కోరగా కార్యాలయంలో రైతుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తన దృష్టికి రాలేదని, వస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని వివరణ ఇచ్చారు.

## జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

**-నాయకపోడ్ సేవా సంఘం అధ్యక్షులు రాంనేని వెంకట్రాజం**

మహాముత్తారం, ఆగష్టు 7, (ప్రభాతవార్త)



ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని రేపు అనగా శుక్రవారం మహాముత్తారం మండలంలోని యామన్‌పల్లిలో కొమురంభీం విగ్రహానికి పాలాభిషేకం, అనంతరం పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని నాయకపోడ్ సేవా సంఘం అధ్యక్షులు రాంనేని వెంకట్రాజం బుధవారం ప్రకటనలో పిలుపునిచ్చారు. కావున మండలంలోని ఆదివాసీలు అందరూ పెద్ద ఎత్తున తరలి రావాలని వెంకట్రాజం పిలుపునిచ్చారు.

# మందకృష్ణ మాదిగ స్వాగతోత్సవ ర్యాలీకి తరలి రావాలి

**-ఎమ్మార్పీఎస్ కాటారం మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ**

కాటారం, ఆగష్టు 7, (ప్రభాతవార్త)



మాదిగ, మాదిగ ఉపకులాల చిరకాల వాంఛ ఎస్సీ వర్గీకరణ సాధనకర్త మందకృష్ణ మాదిగ ఈనెల 13న హైదరాబాద్‌కు రానున్న నేపథ్యంలో స్వాగతోత్సవ ర్యాలీకై కాటారం మండలం నుండి మాదిగ జాతి బిడ్డలు, మాదిగ ఉపకులాల ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని ఎమ్మార్పీఎస్ కాటారం మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ కోరారు. మాదిగల ఆకాంక్షను సాధించిన వ్యక్తి మందకృష్ణ మాదిగ అని ఆయనకు స్వాగతం పలకడానికి తెలుగు రాష్ట్రాల్లోని నలుమూలాల నుండి మాదిగలు, మాదిగ ఉపకులాల ప్రజలు తరలివస్తున్నట్లు పేర్కొన్నారు. లక్షల డప్పులతో జరిగే స్వాగత కార్యక్రమానికి ప్రతి మాదిగ జాతి బిడ్డ తమవంతు బాధ్యతగా తరలివచ్చి విజయవంతం చేయాలని చిరంజీవి మాదిగ పిలుపునిచ్చారు.

# మున్సిపాలిటి పరిధిలో హరితహారం

భూపాలపల్లి, ఆగస్టు07, (ప్రభాతవార్త)



తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలో హరితహారం కార్యక్రమంను చేపట్టారు. మున్సిపల్ కమీషనర్ టి రాజేశ్వర్ బుధవారం పట్టణంలోని వివిధ వార్డులలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డులలో నెలకొన్న ప్రధాన సమస్యలను వార్డు కౌన్సిలర్ల నుండి తెలుసుకొని అప్పటికప్పుడు పరిష్కరించారు. వర్షపు నీరు నిలువ ఉన్న చోట తొలగించటం జరిగింది. జంగేడు హైస్కూల్, ఆకుదారివాడలలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ పి సునిల్, మున్సిపల్ ఇంజనీర్ బి మానస, ఇంచార్జీ మేనేజర్ వి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# టాస్ ప్రవేశాలకు సెప్టెంబర్ 10 ధరఖాస్తులకు గడువు

భూపాలపల్లి, ఆగస్టు07, (ప్రభాతవార్త)

తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం కింద పది, ఇంటర్ ప్రవేశాలకు ఈనెల 8 నుంచి సెప్టెంబర్ 10 వరకు ధరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు వెబ్‌సైట్‌ను, డిఈఓ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

# విద్యార్థులను సొంత పిల్లల లాగా చూసుకోవాలి

**-ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**

మహబూబాబాద్,ఆగస్టు7,ప్రభాతవార్త



విద్యార్థులను సొంత పిల్లల లాగా చూసుకోవాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్‌కు సూచించారు. బుధవారం జిల్లాకేంద్రంలోని స్థానిక సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో డార్మెటరి గదిని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కూల్‌లోని తరగతి గదులను, హాస్టల్లోని వసతులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలేజి యాజమాన్యం పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అజాగ్రత్త పాటించవద్దన్నారు. పిల్లల ఆరోగ్యం, చదువు, ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. హాస్టల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా తక్షణమే తన దృష్టికి తీసుకరావాలన్నారు. విద్యార్థినిలు క్రమశిక్షణతో ఉంటూ జీవిత లక్ష్యాల ను నెరవేర్చుకోవాలన్నారు. మీకు ఎలాంటి ఆపద వచ్చినా వెన్నంటే నునుంటానిని వారికి ఎమ్మెల్యే భరోసా కల్పించారు. పదోవ తరగతి విద్యార్థినిలు 10/10 తెచ్చుకున్న వారు నా సొంత నిధుల నుండి బహుమతులను అందజేస్తానని ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఘనపురం అంజయ్య, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కళాశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో పొంగిపొర్లుతున్న వాగులు,వంకలు

**-చెరువులను తలపించేలా పంటపొలాలు**

**-వరదలకు కొట్టుకపోతున్న వరిపొలాలు**

**-రైతు కంట కన్నీరు**

బయ్యారం,ఆగస్టు7,ప్రభాతవార్త



మండలంలో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు బయ్యారం మండలంలోని పందిపంపుల, మసివాగు, తిమ్మాపురం ఊడుగుల వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తుండడంతో ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో రైతుల వ్యవసాయ పనులకు ఆటంకం ఏర్పడింది. బయ్యారం పెద్దచెరువు పొంగి పొర్లుతుండడంతో పొలాల్లోకి వరదనీరు చేరి పంటపొలాలు కొట్టుకపోయి మేటలు వేశాయి. అదేవిధంగా వందలాది ఎకరాల పత్తి, మొక్కజోన్న పంటలు నీట మునుగడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెద్దగుట్టపై గల పాండవుల జలపాతంపై నుండి వరదనీరు పడడంతో పర్యాటక ప్రాంతంగా మారింది. జిల్లావ్యాప్తంగా ఏకదాటిగా కురుస్తున్న వర్షానికి చెరువులు, కుంటలు నిండి పొంగిపొర్లుతున్నాయి.

# విద్యాశాఖ అధికారిని తక్షణమే సస్పెండ్ చేయాలి

**-యుటిఎఫ్ ధర్నాకు ఎస్ఎఫ్ఐ మద్ధతు**

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఆగస్టు7,ప్రభాతవార్త

జిల్లా విద్యాశాఖ అధికారిని తక్షణమే తొలగించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ గుగులోతు సూర్యప్రకాష్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఎమ్మార్వో సెంటర్ ఎదుట యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు చేపట్టిన ధర్నాకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సూర్యప్రకాష్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు అక్రమ డిప్యూటేషన్‌లు ఇస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల చెపట్టిన బదిలీల్లో తక్కువ విద్యార్థులు ఉన్నచోట ఎక్కువమంది ఉపాధ్యాయులను నియమించి ఎక్కువ విద్యార్థులు ఉన్నచోట తక్కువమంది ఉపాధ్యాయులను నియమించారని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ప్రకటనలు చేస్తున్న విద్యాశాఖ అధికారి ప్రకటనలకే పరిమితమయ్యారని ఆచరణలో శూన్యం అన్నారు. తన వ్యక్తిగత స్వలాభం కోసం విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని వెంటనే అధికారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సంఘం నాయకులు వీరన్న, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు వసతులు ఏర్పాటు చేయాలి

**నామలపాడు ఏకలవ్య పాఠశాలను సందర్శించిన**

**-ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య**

బయ్యారం,ఆగస్టు7,ప్రభాతవార్త



మండలంలోని నామలపాడు ఏకవల్య పాఠశాలను బుధవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి వసతుల కల్పనను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పెట్టే భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాల కారణంగా సీజనల్ వ్యాదులు ప్రబలకుండా చూడాలన్నారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా పిల్లలను కంటికిరెప్పలా కాపాడుకోవాలన్నారు. పాఠశాలలో నీటి వసతులను పరిశీలించి ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీజ, మిషన్ భగీరథ ఏఈతో మాట్లాడి మిషన్ భగీరథ ద్వారా వచ్చే నీటి పాఠశాలకు సప్లై చేసే విధంగా తక్షణమే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. మండల అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ పిల్లలకు మెరుగైన సౌకర్యాలు అందేలా చూడాలన్నారు. ఎమ్మెల్యే వెంట తహశీల్దారు విజయ, ఇంచార్జ్ ఎంపిడివో దైవాదీనం, సిఐ రవికుమార్, ఎస్సై తిరుపతి, సోమేశ్, సీతారాంరెడ్డి, రామ్మూర్తి, గోపాల్‌నాయక్, కిరణ్, నాగరాజు, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

బయ్యారం,ఆగస్టు7,ప్రభాతవార్త



సైబర్ నేరాల పట్ల విద్యార్థి నిలు అప్రమత్తంగా ఉండాలని సిఐ రవికుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూ ర్బా వసతి గృహంలో ఎస్సై తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడుతూ స్మార్ట్‌ఫోన్‌ల వలన అనేక అనర్థాలు ఉన్నాయన్నారు. పలు రకాల యాప్స్‌లను చూసుకోకుండా ఓపెన్ చేయడం వలన సైబర్ నేరగాళ్లు మన డబ్బులను మనకు తెలియకుండానే కాజేస్తున్నారన్నారు. అనవసర యాప్‌ల జోలికి వెళ్లోద్దన్నారు. మైనర్ బాలికలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అనుమానం కలిగిన వెంటనే 100కు డయల్ చేయాలన్నారు. విద్యార్థినిలు కష్టపడి చదువుకొని వృద్ధిలోకి వచ్చి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పేరు తీసుకరావాలన్నారు. ఎస్సై తిరుపతి మాట్లాడుతూ అపరిచితుల నుండి వచ్చే ఎస్ఎంఎస్, ఈమెయిల్, వాట్సప్‌ల ద్వారా లింకులను ఓపెన్ చేయెద్దన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కు కాల్‌చేయాలన్నారు. అనంతరం విద్యార్థినిలకు క్రీడాసామాగ్రిని పంపిణీ చేశారు. హాస్టల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

# జన విజ్ఞాన వేధిక కమిటీ ఎన్నిక

కురవి,ఆగస్టు7,ప్రభాతవార్త





మండల జన విజ్ఞాన వేధిక నూతన కమిటీని ఎన్నికల అధికారి వై.ఉమాదేవి ఆధ్వ ర్యంలో ఎన్నుకున్నారు. కమిటి అధ్యక్షు రాలిగా తేలుకుంట్ల సునిత, ప్రధాన కార్యదర్శిగా వెంపటి విజయ్‌రాజ్, కోశాధికారిగా దర్గయ్యలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తమ ఎన్నికకు సహకరించిన వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తడకమల్ల బ్రహ్మం, లింగంపల్లి దయానంద్, మంగపతిరావు, ఆగుర్తి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏ.ఆర్ ఎస్సైగా పదోన్నతి పొందిన భాస్కర్

మహబూబాబాద్,ఆగస్టు7,ప్రభాతవార్త



జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న జి.భాస్కర్ ఏ.ఆర్ ఎస్సైగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా బుధవారం జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

# స్వచ్ఛదనం-పచ్చదనంలో ప్రజలను భాగస్వాములను చేయాలి

**-ఎంపిడివో విజయ**

మరిపెడ,ఆగస్టు7,ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలను భాగస్వాములు చేసినప్పుడే విజయవంతం అవుతుందని మరిపెడ ఎంపిడివో విజయ అన్నారు. బుధవారం మండలంలోని ఉల్లెపల్లి గ్రామంతో పాటు 43గ్రామాల్లో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా వీదులను శుభ్రపరిచి రోడ్లపై ఉన్న ముళ్ల కంచెలను తొలగించి ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులను శుభ్రపరుచాలన్నారు. ప్రభుత్వ సంస్థలను, బహిరంగ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచినప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కృష్ణమూర్తి, ఎంపిడివో సూపరింటెండెంట్ యాకుబ్, మండల పంచాయతీ అధికారి సోమలాల్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రఘువీరారెడ్డి, రవినాయక్, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యాశాఖ అధికారిని మర్యాదపూర్వకంగా కలిసిన టిజిజెఎల్ఎ

గార్ల, ఆగష్టు7 ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి(డిఐఈఓ)గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సిహెచ్ మదార్‌ను గార్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న అద్యాపకులు, టిజిజెఎల్ఎ 475 అసోసియేషన్ జిల్లా అద్యక్షులు వేముల రవీందర్, ప్రధాన కార్యదర్శి రవికిరణ్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్ప గుచ్చాలు అందించి, పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈసందర్భంగా పదవీ బాధ్యతలు చేపట్టినందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ కమిటిసభ్యులు, తదితరులున్నారు.

# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

తొర్రూరు,ఆగస్టు 07,ప్రభాతవార్త



జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా బుధవారం వేడుకలను తొర్రూరు మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీకి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మండల సంఘం అధ్యక్షుడు కోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మానవులు ధరించే వస్త్రాలు మన పద్మశాలీలు తయారు చేయడం పద్మశాలీల గొప్పతనం అని,అగ్గిపెట్టెలో పట్టే అంత చీర తయారు చేయడం నైపుణ్యం ఉన్న పద్మశాలీలు ఇప్పటికీ బ్రతుకుతెరువు కోసం సూరత్, భీమండి వెళ్లడం జరుగుందన్నారు.ప ద్మశాలీలకు చేయుతగా ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు అందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘనాయకులు సోమశేఖర్, సోమయ్య,మండల ప్రధాన కార్యదర్శి పులేందర్, ఉపాధ్యక్షుడు పరమేష్,జిల్లా నాయకులు యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు జగన్, అధ్యక్షుడు ఉమేష్,ప్రధాన కార్యదర్శి హరిప్రసాద్,కోశాధికారి వెంకట్, సహాయ కార్యదర్శి విక్రం, వెంకట్, సహాయ కార్యదర్శి వనం మోహన్, పెద్ద వంగర మడల ప్రధాన కార్యదర్శి సంతోష్,శ్రీ మార్కండేయ చేనేత సంఘం అధ్యక్షుడు భాస్కర్,ప్రధాన కార్యదర్శి శ్రీవణ్, కోశాధికారి స్వామి,కులస్తులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## సమాజ హితమే లయన్స్‌సేవలు

తొర్రూరు,ఆగస్టు 07,ప్రభాతవార్త




సమాజ హితమే లక్ష్యంగా లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు పరంపర కొనసాగుతుందని లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ కుందూరు వెంకట్ రెడ్డి తెలిపారు.లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి నూతన పాలకర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం డివిజన్ కేంద్రంలోని లయన్స్‌క్లబ్ భవనంలో నిర్వహించారు.సేవా తరుణి నూతన అధ్యక్షురాలు మాధవ పెద్ది వాణి,ప్రధాన కార్యదర్శి ఆమంచి రాధిక,కోశాధికారి గాదె మణిలతో ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర ్నర్ లయన్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య ప్రమాణస్వీకారం చేయించారు.ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ సమాజంలోని అట్టడుగు వర్గాలకు లయన్స్ క్లబ్,సేవా తరుణి సంస్థలు అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయన్నారు.ముఖ్యంగా అందత్వ నివారణే లక్షంగా ఉచిత కంటి వైద పరీక్షలు,ఆరోగ్య శిబిరాలు,క్లబ్ సభ్యుల వివాహ,జన్మదిన కార్యక్రమాల సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెకండ్ వైస్ డిస్టిక్ గవర్నర్ లయన్ సుధాకర్ రెడ్డి,మాజీ గవర్నర్లు డాక్టర్ రాజేందర్ రెడ్డి,తమ్మెర లక్ష్మి నరసింహారావు,ఆర్‌సిలయన్ ఆర్ వెంకట్‌రెడ్డి,జిల్లా క్యాబినెట్ సెక్రటరీ సయ్యద్ హాబీబ్,లయన్ ఆర్ వెంకన్న,జిల్లా క్యాబినెట్ కోశాధికారి నివేదిత రెడ్డి,ఎఫ్ డబ్ల్యూ సి చైర్ పర్సన్ డాక్టర్ వి.శారద,జోన్ చైన్ పర్సన్ ఆర్.శ్రీదేవి,అడిషనల్ క్యాబినెట్ సెక్రటకరీ కిరణ్ కుమార్,ఇతర ప్రతినిధులు ఆర్ వెంకన్న,డాక్టర్ నాగవాణి,టి.వెంకట్‌రెడ్డి,వజనపల్లి శైలజ ,శ్రీదేవి రెడ్డి,రజిని,రాజ సుకన్య,పద్మావతి,రేణుక రెడ్డి,రజితలు పాల్గొన్నారు.

## ఎంపి వద్దిరాజు రవిచంద్ర చేయూత

ఇనుగుర్తి, ఆగస్టు 7, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కొనతం రామనర్సమ్మకు మెరుగైన చికిత్స అందించేందుకుగాను రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సిఎంఆర్‌ఎఫ్ నిధుల నుండి రూ.2లక్షల50వేల ఎల్‌ఓసి అందచేశారు.కాగ రామనర్సమ్మ నిమ్స్ అస్పత్రిలో చికిత్స పొందుతున్న క్రమంలో మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు.

## మండల కేంద్రంలో పచ్చదనం..స్వచ్ఛదన

ఇనుగుర్తి, ఆగస్టు 7, ప్రభాతవార్త

మండల కేంద్రంలో బుధవారం స్వచ్ఛదనం..పచ్చదనం కార్యక్రమంలో బాగంగా గ్రామంలోని బజార్లలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా సైడు కాలువల్లోని చెత్తచెదారం,మట్టిని తొలగించారు.ఈ కార్యక్రమంలో జిపి కార్యదర్శి లక్ష్మికాంత్,సిబ్బంది,ఐకేపి విఓఏలు తదితరులు పాల్గొన్నారు.



## వాట్సప్ గ్రూప్ ద్వారా విరాళాల సేకరణ

చెన్నారావుపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త



మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి అండగా నిలిచేందుకు వాట్సాప్ ద్వారా దాతలు విరాల సేకరణ చేపట్టారు. గ్రామానికి చెందిన హేమలత ప్రవీణ్ దంపతుల కుమారుడు యతిన్‌తేజ్‌కి బ్రెయిన్ స్టోక్ సంబంధిత వ్యాధి సోకి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నారు. విషయం తెలుసుకున్న ఉప్పరపల్లి వ్యాపార ఉద్యోగ అసోసియేషన్ సభ్యులు ఆదుకునేందుకు వాట్సాప్ ద్వారా ఏకమయ్యారు. గ్రూప్ అడ్మిన్ పులి దేవేందర్ ముదిరాజ్, గ్రామ మాజీ సర్పంచ్ అందె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విరాళాలు చేపట్టగా రూపాయలు 47వేలు సేకరించారు. అట్టి డబ్బులను వారి కుటుంబ సభ్యులకు బుదవారం అదించారు. ఆర్థికసాయం అందజేసిన దాతలందరికి గ్రామ గ్రూప్ సభ్యులందరికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రూప్‌సభ్యులు దాతలు వట్టె రవికిరణ్, తాటికొండ కోటి, పరికి మధుకర్, పరిపండ్ల యాకం, టీవీబ్రం, ఉడుగుల సాంబయ్య, అనుమాండ్ల ఉపేందర్, కటుకూరి రాజు, పోస్ట్ సాంబరెడ్డి, అందె తిరుపతి, సమ్మెట కృష్ణారెడ్డి, బోయిన కుమారస్వామి, రాజగౌడ్, శ్రీకాంత్, వట్టె గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముర్రు పాలతో చిన్నపిల్లలు ఆరోగ్యవంతం

దుగ్గొండి, ఆగస్టు 7, ప్రభాతవార్త



ముర్రుపాలతో చిన్నపిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారని అంగన్వాడీ టీచర్ ఒదె అరుణాదేవి, సోమ స్వరూప అన్నారు. మండలంలోని తిమ్మంపేట అంగన్వాడి కేంద్రంలో బుదవారం అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గ్రామ పురువీదుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లులకు బిడ్డ పుట్టన వెంటనే ముర్రుపాలు పట్టించాలన్నారు. ఆరు నెలల వరకు తల్లిపాలు పిల్లలకు ఇస్తే ఎదుగుదల ఉల్లాసంగా ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. తల్లిపాలతో బిడ్డలకు ఎలాంటి వ్యాదులు దరిచేరవన్నారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నపిల్లలను చేర్పించి భలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సరిత, ఆశా కార్యకర్తలు రమ, శారద, విజయ, మోడెం ప్రశాంతి, తల్లులు పాల్గొన్నారు.

## కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రటరిని కలిసిన నాయకులు

దుగ్గొండి, ఆగస్టు 7, ప్రభాతవార్త

హైదరాబాద్ ఒలంపిక్ భవన్లో తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జగదీశ్‌యాదవ్‌ని నూతన కమిటీ బాద్యుల హనుమకొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ అజీజ్‌ఖాన్, సెక్రటరీ ఆకుల సారంగపాణి, వరంగల్ జిల్లా అధ్యక్షులు రాంరెడ్డి, సెక్రటరి, అబ్దుల్లాఖాన్, మహేందర్‌రెడ్డి, మల్లికార్జున్, మహ్మద్ అక్తర్, కందుల సృజణ్‌కాంత్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు.

## నూతన జిపిగా రాముతండ ఏర్పాటు

ఇనుగుర్తి, ఆగస్టు 7, ప్రభాతవార్త




మండలంలో నూతన గ్రామ పంచాయతీగా రాముతండాను ఏర్పాటు చేసినట్లు ఉత్వర్యూలు వెల్లడైనట్లు విశ్వసనీయ సమాచారం.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రామునాయక్ మాట్లాడుతూ.... రాముతండాను నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయడం సంతోషదాయకం అన్నారు.తండాను జిపిగా ఏర్పాటు చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్,మాజీ సిఎం కేసిఆర్ కృషితోనే నేడు రాముతండ గ్రామపంచాతీగా ఏర్పాటైందన్నారు.

## ఆగాపేట,నిదానపురంలో ఉచిత వైద్య శిభిరం

దంతాలపల్లి,ఆగస్టు 7, ప్రభాతవార్త



మండలంలోని ఆగాపేట,నిదానపురం గ్రామాల్లో బుధవారం జనవికాస సంస్ద ఆధ్వర్యంలో తొర్రూరు మల్టిస్పెషాల్టీ హస్పటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మెడికెర్ అస్పత్రి డైరక్టర్ మాట్లాడుతూ...సీజనల్ వ్యాదుల దృష్ట్య గ్రామాల్లో ఉచిత వైద్య శిభిరాలను నిర్వహిస్తున్న జనవికాస సేవలు మరువలేనివన్నారు.ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎండి డా.నరేష్, కిరణ్, కవిత, సందీఫ్, జనవికాస సంస్ద మేనేజర్ సుఖన్య, యాకలక్ష్మి, నాయకులు యాకాంతం,మౌనిక,నిర్మల,అశావర్కర్లు యాకలక్ష్మి,కోమటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పొంగి పొర్లుతున్న ఆకేరువాగు

చిన్నగూడూరు,ఆగస్టు7,ప్రభాతవార్త



మండల కేంద్రం శివారు ఆకేరువాగు ఇటీవల కురిసన వర్షాలకు పొంగి పొర్లుతూ పరవళ్లు తొక్కుతుంది.గత రాత్రి కురిసిన వర్షానికి ఆకేరు వరద ప్రభావం పెరగడంతో వాగుపై నిర్మించిన చెక్‌డ్యాం పై నుండి నీరు ఉరకలేస్తుంది. ఈ క్రమంలో ఆకేరువాగు ప్రాంతమంతా జలజల రాగాలతో ప్రకృతిని పులకరింపజేస్తూ చూపర్లను ఆకర్షిస్తుంది. చాలా రోజుల తర్వాత ఆకేరువాగు జలకల సంతరించుకోవడంతో చుట్టుప్రక్కల ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి నీటి అందాలను వీక్షిస్తూ తమ ఫోన్‌లో బందించుకుంటున్నారు.గలగల పారే సెలయేరు,ఊరు మెచ్చిన ఆకేరు ఈ ప్రాంత రైతుల కన్నీరు తుడిచే వరప్రదాయని అంటూ రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## జిన్నెల వాగుపై బ్రిడ్జి నిర్మించాలి

చిన్నగూడూరు,ఆగస్టు7,ప్రభాతవార్త

మండల కేంద్రం నుండి పగిడిపల్లి,గుండంరాజుపల్లి గ్రామాలకు వెళ్లే రహదారి మార్గంలో ఉన్న జిన్నెల వాగు బుధవారం ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి వాగు ఉదృతంగా ప్రవహిస్తుంది. దీంతో రాకపోకలు బంద్ అయ్యాయి. అత్యవసర సమయంలో ఆసుపత్రికి వెళ్లాలన్నా ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని బిజెపి ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గంధసిరి మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నవీన్, మల్లయ్య, నాగన్న, ముఖేష్ తదితరులు ఉన్నారు.

# గుడుంబాను ఉపేక్షించేది లేదు

**-సారాయి తయారీ, విక్రయం చేస్తే కఠిన చర్యలు**

**-గుడుంబా స్థావరాలపై పోలీస్, ఎక్సైజ్ దాడులు**

**-62లీటర్ల సారాయి, 140కిలోల నల్లబెల్లం, 20కిలోల పటిక స్వాదీనం**

**-అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్‌రావు**

*మరిపెడ,ఆగస్టు7,ప్రభాతవార్త*

ప్రజల ప్రాణాలను హరిస్తున్న గుడుంబా మహమ్మారిని ఉపేక్షించేది లేదని, సారాయి తయారు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవని అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్‌రావు హెచ్చరించారు. బుధవారం తెల్లవారుజామున మండలంలోని సోమ్లతండా, బాల్యతండా, దుబ్బతండాల్లోని గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్, పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 62లీటర్ల సారాయి, 140కిలోల నల్లబెల్లం, 20కిలోల పటిక స్వాదీనం చేసుకొని 1100లీటర్ల బెల్లంపానకాన్ని ధ్వంసం చేశారు. ఈ తయారికి పాల్పడ్డ పదిమందిపై కేసు నమోదు చేసి తహశీల్దారు కార్యాలయంలో బైండోవర్ చేశారు. అదేవిధంగా ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాదీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ మాట్లాడుతూ నిషేదిత నల్లబెల్లం, సారాయి వ్యాపారాలు చేస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని చర్యలు తీసుకుంటామన్నారు. మానుకోటను గుడుంబా రహిత జిల్లాగా మార్చేందుకు ప్రజలు సహకరించాలన్నారు. సారాయి మహమ్మారితో చాలా కుటుంబాలు వీదిన పడ్డాయని ప్రజలు దీనికి దూరంగా ఉండాలన్నారు. ప్రభుత్వ నిషేదిత కార్యకలాపాలపై నిఘా ఉంచామన్నారు. అనంతరం ఆయా తండాల్లో



సారాయి వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ దాడుల్లో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి కిరణ్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రవీణ్, ఎక్సైజ్ సిఐ శ్రీనివాసరెడ్డి, ఎస్సైలు నీరజ, నాగయ్య, మరిపెడ ఎస్సై గంద్ర సంతోష్, పోలీస్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# నకిలీ వైద్యులపై కేసు నమోదు

*నర్సంపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త*

నకిలీ వైద్యులుగా చలామణి అవుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇద్దరిపై కేసు నమోదైంది.తెలంగాణ వైద్య మండలి రిజిస్ట్రార్ డాక్టర్ లాలయ్య కుమార్ ఆదేశాల మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు సమాచారం.ఇదిలా ఉండగా కొన్ని రోజుల కిందట ఉన్నత వైద్య అధికారులు నర్సంపేటలో తనిఖీలు చేపట్టారు.చికిత్స చేయడానికి అర్హత లేకుండా డాక్టర్ అని బోర్డు పై పెట్టుకుంటూ,ఎలాంటి అనుమతి లేకుండా వైద్యం చేస్తున్నట్లు గుర్తించడంతో ఈ ఘటన చోటు చేసుకుంది.ఈ సంఘటనపై నర్సంపేట పట్టణ సీఐ వివరణ కోరగా నర్సంపేట పట్టణానికి చెందిన కే.జయేందర్ రెడ్డి, ఎన్.శ్యామ్ రాజు అనే ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు సీఐ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ వైద్య మండలి పబ్లిక్ రిలేషన్ కమిటీ సభ్యుడు డాక్టర్ నరేష్ మాట్లాడుతూ ఎలాంటి అర్హత లేకుండా డాక్టర్ అని బోర్డులపై పెట్టుకుంటూ వైద్యం చేస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించడం కోసమెరుపు.

## పచ్చదనం కోసం విరివిగా మొక్కలు నాటాలి

*గంగారం, ఆగస్టు 7, ప్రభాతవార్త*



పచ్చదనం కోసం ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటాలని గంగారం ఇంచార్జి ఎఫ్ఆర్ఓ కర్ణానాయక్ అన్నారు. స్వచ్ఛ, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు స్థానిక కస్తూర్బా గాంధీ గురుకులంలో అటవీశాఖ ఆధ్వర్యంలో విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అడవుల వలన మానవాళికి కలిగే లాభాలు, అంతరించిపోవడం వల్ల కలిగే నష్టాలు, పర్యావరణ పరిరక్షణలో మానవుని యొక్క పాత్ర అనే అంశంపై వ్యాస రచన నిర్వహించారు. ఈ సందర్భంగా కర్ణానాయక్ మాట్లాడుతూ పచ్చదనం ప్రాముఖ్యత గురించి విద్యార్థినులకు వివరించారు. వ్యాసరచన అనంతరం క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులతో పాటు సర్టిఫికెట్లు అందజేసారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సతీష్, ఎఫ్ఎస్ఓలు లక్ష్మణ్, బాలు, వెంకన్న, రాములు, రామదాసు, ఎఫ్‌బిఓలు పాల్గొన్నారు.

## ఆశ్రమపాఠశాల హెచ్‌ఎంగా కాంతారావు

*గంగారం, ఆగస్టు 7, ప్రభాతవార్త*



గంగారం గిరిజన బాలికల ఆశ్రమోన్నత పాఠశాల హెచ్‌ఎంగా కల్తీ కాంతారావు బుధవారం భాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు యాకలక్ష్మి ఇంచార్జి భాధ్యతలు నిర్వహించగా రెగ్యులర్ హెచ్‌ఎంగా కాంతారావు విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆదివాసీ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు బుధవారం విధుల్లో చేరిన హెచ్‌ఎంకు స్వాగతం పలికారు. పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు ముడిగ రాంచందర్, మొల్కం లక్ష్మీనర్సు, యాకలక్ష్మి, జెజ్జరి వెంకటేశ్వర్లు, మూడిగ సుధాకర్, చుంచ రంజిత్ పాల్గొన్నారు.

## రోడ్డుపై నీటిని తొలిగింపు

*కొత్తగూడ అగస్టు 7 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో పచ్చద ˇనం పచ్చదనం లో భాగంగా బుధవారం పంచాయితీ కార్యదర్శి సుమన్ ఆదేశాలతో కొత్తగూడ గ్రామప ˇంచాయితీ కార్మికులు తహశీ ల్దార్ కాం ్యాయం పోకుండా బురదతో నిండిఉన్న నీటిని లేకుండా డ్రైనేజిలోకి మళ్లించారు.చెత్తాచెదారం ను తోలగించారు బాల్య శంకర్,గూడెల్లి రవి, ప్రశాత్,రాంచదర్ ఉన్నారు.

## విద్యార్థులతో అడవుల వలన లాభ నష్టాల పై వ్యాసరచన,

**చిత్రలేకణ పోటీలు నిర్వహించిన :ఎఫ్ఆర్ఓ వాజహత్**


*కొత్తగూడ ఆగస్టు 7 ప్రభాతవార్త*



సచ్ఛదనం పచ్చదనం లో భాగంగా మండలంలో పొగుళ్ళపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం విద్యార్థులతో అడవుల వలన లాభ.నష్టాల పై వ్యాసరచన,గ్లోబల్ వర్మింగ్ మీద చిత్రాలేకణ పోటీలను మండల అటవి శాఖ అధికారి వాజహత్ ఆద్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులవలన జీవకోటికి కలిగే లాభాలు మరియు అంతరించి పోవడం వల్ల కలిగే నష్టాల పై రాసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.అనంతరం విద్యార్థులకు చెట్ల యొక్క ప్రాముఖ్యత మరియు వన్యప్రాణి సంరక్షణ గురించి తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాధానోపాధ్యాయులు విష్ణువర్ధన్,సెక్షన్ ఆఫీసర్లు రాకేష్, శివాజీ,పద్మారావు,ఎఫ్‌బిఓ లు రాకేష్ వర్మ,రజిని,పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి సమాజాభివృద్ధికి కీలకం

*కొత్తగూడ ఆగస్టు 7 ప్రభాతవార్త*




ఉపాధ్యాయ వృతి సమాజాభివృద్ధికి కీలకం మని ఉపాధ్యాయులు రమణయ్య,గోపాలపురం పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు కల్తీ ఎల్లయ్య అన్నారు.బుధవారం మండలంలోని గోపాలపురం శివారు కొత్తగుంపు పాఠశాలలో గత తొమ్మిదేళ్ళుగా ఉపాధ్యాయ విధులు నిర్వహించి బదిలీ పై వెళ్లిన సిద్దబోయిన నాగేశ్వర్‌రావు కు శాలువాలతో ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు తెలిపారు.ఎల్లయ్య మాట్లాడుతూ మెరుగైన సమాజాభివృద్ధికి ఉపాధ్యాయులు పాత్ర కీలకమన్నారు.భవిషత్తు సమాజాన్ని తరగతి గదిలో తీర్చి దిద్దే అదృష్టం ఒక ఉపాధ్యాయులకు మాత్రమే దక్కుతుందన్నారు.ఎంతో మంది శిష్యులను మేధావులందించిన గురువుగా సంతోష పడే గొప్ప మనసున్న వ్యక్తి ఒక గురువు మాత్రమేనన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణయ్య,తుర్స శ్రీరాములు,సిఆర్‌పి ఉపేందర్,ఎపిపిసి చైర్మన్, అంగన్‌వాడీ టీచర్,ఎండిఎం ఆయా పాల్గొన్నారు.

## ప్రమాధవశాత్తు చెక్‌డ్యాంలో పడి వ్యక్తి మృతి

*దంతాలపల్లి, ఆగస్టు 7, ప్రభాతవార్త*

మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన దొరపల్లి పెంటయ్య (50) మంగళవారం మద్దిరాల మండలం పోలుమల్ల గ్రామంలో బంధువుల ఇంట్లో పంక్షన్‌కు వెళ్ళి తిరిగి బుధవారం ఇంటికి వస్తున్న క్రమంలో కాలినడకన దొనకొండ గ్రామం మీదుగా పాలేరువాగు చెక్‌డ్యాంపై నడుచు కుంటూ వస్తుండగా ప్రమాద కాలు జారి డ్యాంలో మృతి చెందాడని మృత ˆని కుమారుడు దొరపల్లి ఏకసా ్వమి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తు న్నామ ని,శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం శవపంచనామకు తరలించిన ˇట్లు స్దానిక ఎస్సై పి రాజు తెలిపారు.

## బస్టాండ్ ప్రాంగణంలో వన మహోత్సవం పాల్గొన్న ఎమ్మెల్యే, ఐటిడిఎ పిఓ

*గూడూరు, ఆగస్టు 7, ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మూడో రోజు గూడూరు ఆర్టీసి బస్టాండ్ ప్రాంగణంలో వనమహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ ఏటూర్‌నాగారం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిణి చిత్రమిశ్రాతో కలిసి మొక్కలు నాటారు. గ్రామాల్లో పచ్చదనం వెల్లివిరిసేలా ప్రజలు విరివిగా మొక్కలు నాటాలని, అధికారులు ఆ దిశగా ప్రజలను ప్రోత్సహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి, తహసిల్దార్ స్వేత, ఎంపిడిఓ వీరస్వామి, ఎంపిఓ సత్యనారాయణ, కార్యదర్శి బీమానాయక్, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు రమేష్‌చందర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, వాంకుడోతు కొమ్మాలు, వర్కింగ్ ప్రసిడెంట్ శ్రీపాల్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు బొల్లికొండ మధు, మార్కెట్ వైస్‌చైర్మన్ నరేష్‌రెడ్డిలతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగంపై రైతులు అవగాహన పెంచుకోవాలి

*గూడూరు, ఆగస్టు 7, ప్రభాతవార్త*

విద్యుత్ సమస్యల పరిష్కారం-రైతు భద్రతా సూత్రాల లక్ష్యంగా విద్యుత్‌శాఖ నిర్వహిస్తున్న పొలంబాట కార్యక్రమం బుధవారం గూడూరు శివారు వడ్డెరగూడెంలో ఏర్పాటు చేసారు. వర్షంలో సైతం ఈ కార్యక్రమం ఏర్పాటు చేయగా పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్, డివిజనల్ ఇంజనీర్ విజయ్‌లు మాట్లాడుతూ రైతులు నాణ్యమైన మోటార్లు, వైర్లు మాత్రమే ఉపయోగించాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా రైతులు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు, తడి చేతులతో మోటార్లు, స్విచ్‌బోర్డులు తాకవద్దని, విద్యుత్ కనెక్షన్లకు తప్పనిసరిగా ఎర్తింగ్ చేయించుకోవాలని సూచించారు. మోటార్లు పని చేయనప్పుడు రైతులు మరమ్మతులను స్వంతంగా చేసుకోకుండా విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలన్నారు. మొటార్లకు రైతులు తప్పనిసరిగా కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలని దీనివల్ల ట్రాన్స్‌ఫార్మర్లపై భారం పడకుండా, అవి కాలిపోకుండా ఉంటాయని అన్నారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎడి కవిత, విద్యుత్ సిబ్బంది, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చేనేత వస్త్రాలు చిరస్థాయిగా నిలిచిపోవాలి

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా






ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత, జౌళిశాఖ ఆధ్వర్యంలో బుధవారం జనగామ బస్టాండ్‌నుంచి కలెక్టరేట్ వరకు నిర్వహించిన ర్యాలీలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ముఖ్య అతిథిగా హాజరై నేతన్నలకు స్ఫూర్తినిచ్చారు. ర్యాలీ అనంతరం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన చేనేత ఉత్పత్తుల స్టాల్‌ను కలెక్టర్ పరిశీలించి వస్త్రాల వివరాలను, ధరలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన సమావేశంలో చేనేత వస్త్రధారణపై కలెక్టర్ అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేనేత కార్మికులకు చాలా మేధాశక్తి ఉంటుందని, వస్త్రాల తయారీలో నేతన్నలు నిరంతరం శ్రమిస్తారని, కార్మికులకు వ్యాపారపరంగానే కాకుడా కుటుంబ పరంగా కూడా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. చేనేత వస్త్రాల నాణ్యతను కాపాడుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. సాంప్రదాయ వస్త్రాలతోపాటు మారుతున్న అభిరుచులకు తగ్గట్టుగా డిజైన్‌లు ఉండాలని, అలాగే వాటిని ఎక్కడ మార్కెటింగ్ చేస్తే ఎక్కువ డిమాండ్ వస్తుందో అక్కడ చేనేత వస్త్రాలు అమ్మకాలు జరగాలన్నారు. మహిళా శక్తిపథకం ద్వారా చేనేత మహిళా కార్మికులు లబ్ధిపొందాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, మున్సిపల్‌చైర్‌పర్సన్ పోకల జమున, కౌన్సిలర్ భూలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి, హ్యాండ్లూమ్ రెవెన్యూ, వ్యవసాయ ఇతర శాఖలకు చెందిన జిల్లా అధికారులు, చేనేత సంఘాలకు చెందిన అధ్యక్షులు, కార్మికులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమపార్జనలో చేనేత ఒక సాధనంగా నిలిచింది...

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జాతీయ చేనేత దినోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..

చేనేత రంగంలో విశిష్ట కృషి చేసిన కార్మికులకు కలెక్టర్ ఘన సన్మానం...

ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి

జాతీయ చేనేత దినోత్సవం సందర్బంగా బుధవారం ఐడిఓసీ కార్యాలయపు సమావేశపు హాలులో ఏర్పాటు చేసిన జాతీయ చేనేత దినోత్సవంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా చేనేత రంగంలో విశిష్ట కృషి చేసిన చేనేత కార్మికులను జిల్లా కలెక్టర్ శాలువాతో ఘనంగా సత్కరించారు. చేనేత దినోత్సవంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర సముపార్జనలో చేనేత ఒక సాధనంగా నిలిచిందని అన్నారు. భారత స్వాతంత్ర ఉద్యమంలో చేనేత అహింసాయుత ఉద్యమానికి నాంది పలికిన చేనేత రంగానికి ఒక రోజు ఉండాలని ఆగస్ట్ 7ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారత స్వాతంత్ర్య ఉద్యమం జరుగుతున్న సమయంలో విదేశీ వస్త్రాలను బహిష్కరించాలన్న లక్ష్యంతో స్వదేశీ ఉద్యమం వచ్చినట్లు పేర్కొన్నారు. 1905 సంవత్సరం ఆగస్టు 7న స్వదేశీ వస్తువుల బహిష్కరణపై జరిగిన సమావేశంలో విదేశీ వస్త్రాలు బహిష్కరించడంతో పాటు దేశీయ ఉత్పత్తుల పునరుద్ధరణకు పిలుపునిచ్చారు. అలా విదేశీ వస్తు బహిష్కరణకు కీలకరోజైన ఆగసుట 7వ తేదిన జాతీయ చేనేత దినోత్సవంగా ఘనంగా జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు.

జిల్లాలో మగ్గాలు బట్టలు నేసే కార్మికులు చాలామంది ఉన్నారని అన్నారు. మహాదేవపూర్ మండలంలో దసలి పట్టుతో తయారయ్యే బట్టలు విదేశాలకు ఎగుమతి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్బంగా చేనేత కార్మికులు తన దృష్టికి తెచ్చిన సమస్యలకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. తన క్షేత్రస్థాయి పర్యటనల్లో నేత కుటుంబాలను సందర్శిస్తానని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఖాజా మొయినుద్దీన్, ప్రధాన కార్యదర్శి భీమనాథుని సత్యనారాయణ, టేకుమట్ల చేనేత సహకార సంఘం సొసైటీ చైర్మన్ మాచర్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.





# అంగన్వాడీ ఉన్నతీకరణ పనులను పరిశీలించిన కలెక్టర్



హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త: పలివేల్పులలోని అంగన్వాడీ కేంద్రం ఉన్నతీకరణలో భాగంగా చేయుచున్న పనులను త్వరతగా పూర్తి చేయాలని అధికారులను హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. బుదవారం డివిజన్ వన్‌లో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు అంగన్వాడీ ఉన్నతీకరించడంలో భాగంగా ఇక్కడ జరుగుతన్న మైనర్ రిపేర్లు, టాయిలెట్లు నిర్మాణ రంగులు వేయడంలను పరిశీలించారు. రిపేర్‌లు ఏమైనా ఉంటే త్వరతిగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి అబ్దుల్‌హై, ఇంచార్జి డిడబ్ల్యూవో భాగ్యలక్ష్మి, సిడిపివో విశ్వజా, ఏఈ రవీందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే దుగ్గిరాల వెంకట్రావు దళిత పక్షపాతి

## మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రభాతవార్త ఎల్కతుర్తి: ఎల్కతుర్తి మండలంలోని గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే దుగ్గిరాల వెంకట్రావు 34వ వర్ధంతిని పురస్కరించుకొని ఈ సందర్భంగా రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పూలమాలతో సత్కరించి మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే దుగ్గిరాల వెంకట్రావు దళిత పక్షపాతి అని దళితుల కోసం పోరాటం చేసిన వ్యక్తి అని, కమ్యూనిస్టు సిద్ధాంతాలాపై మక్కువ ఉండి హుజురాబాద్ శాసనసభ నుండి ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రజ సమస్యల కోసమే పోరాడి అసువులు భాషారని అన్నారు. వెంకట్రావు మండల ప్రజలకు, గ్రామస్తుల కోసమే కాకుండా ఇంద్రంగర్ గ్రామము ఏర్పడడానికి వెంకట్రావు బడుగు బలహీనవర్గాలకు ఇంద్రమ్మ పక్క గృహాలు ఏర్పాటు చేసిన చరిత్ర ఉందని ఆయన తెలిపారు. మండలానికి దుగ్గిరాల సేవాలు మరువలేనివాని అన్నారు. ఈ కార్యక్రమంలో దుగ్గిరాల వెంకట్రావు కమిటీ నాయకులతో పాటు ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, గోలి రాజేశ్వరరావు, తక్కల్లపల్లి స్వామిరావు, సంతాజి, డాక్టర్ రమేష్, కోదాడి ప్రభాకర్ రావు, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు పెండ్యాల తిరుపతి, గొర్రె మహేందర్ తదితరులు పాల్గొని వెంకట్రావు సేవాల గురించి కొనియాడారు.



# బిడ్డకు తల్లిపాలు శ్రేయస్కరం

## జిల్లా వైద్యాఆరోగ్య శాఖ అధికారి కళావతిబాయి



మహబూబాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త

పిల్లలకు ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే త్రాగించాలని బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరం అని మహబూబాబాద్ జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి అన్నారు. తల్లిపాల వారోత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం స్థానిక ఇందిరానగర్ ఉపకేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు త్రాగించాలన్నారు. ముర్రుపాలలో ప్రోటీన్లు, రోగనిరోదకశక్తిని పెంచే గుణం ఎక్కువగా ఉంటాయన్నారు. వీటికి తోడు విటమిన్ ఎ,బిలు, తగినంత ఐరన్ కూడా ఉంటుందని ముర్రుపాల బిడ్డకు సంజీవని వంటివన్నారు. పగలు, రాత్రి కలిపి బిడ్డకు కనీసం 8నుండి 10సార్లు పాలు ఇవ్వాలని, బిడ్డ శరీరం పూర్తిగా తల్లిఒడిలో ఉండడం వలన చక్కటి ఆసరా లభిస్తుందన్నారు.

ఈ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న మాట్లాడుతూ ముర్రుపాలతో శిశువు చక్కగా పెరుగుతుందని ఈ పాలలో జీర్ణశక్తి బాగా ఉంటుందన్నారు. తల్లిపాలు బిడ్డను శ్వాసకోస వ్యాదులు, అలర్జీలు, అస్తమా, చర్మవ్యాదుల నుండి రక్షిస్తాయన్నారు. ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ లీలావతి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అత్యంత సహజమైన, సురక్షితమైన, పుష్టికరమైన ఆహారం అన్నారు. సీసా పాలు త్రాగే పిల్లల కన్నా తల్లిపాలు త్రాగే పిల్లలు ఎక్కువగా బలంగా, తెలివిగా ఉంటారన్నారు. కేవలం తల్లిపాలు మాత్రమే బిడ్డ మానసిక, శారీరక వికాసానికి తొడ్పడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో బస్తి దవాకాన వైద్యాధికారి డాక్టర్ శివ, మాస్‌మీడియా అధికారి ప్రసాద్, 18,9వ వార్డు కౌన్సిలర్లు ఎడ్ల వేణు, హరిసింగ్, మార్నేని కిరణ్, సబ్‌యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, రామారావు, దీనదయావతి, అశ్విని, కళావతి, మాధవి, విజయ, మంగమ్మ, రేణుక, మోహమూద, గర్బిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి సినారే పురస్కారానికి ఎంపికైన బిల్ల మహేందర్

హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:



హనుమకొండ జిల్లాకు చెందిన ప్రముఖ కవి రచయిత, ఉపాధ్యాయుడు బిల్ల మహేందర్‌కు రాష్ట్ర స్థాయిలో అందించే సినారే పురస్కారం-2024 ఎంపికయ్యారని సంస్థ అధ్యక్షులు మాడకెల్లి రాములు, నిర్వాహకులు డా. పోరెడ్డి రంగయ్య తెలిపారు. హైదరాబాద్‌లోని మహాకవి సినారే కళాపీఠం ప్రతి సంవత్సరం డా. సి. నారాయణ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయిలో సాహిత్య రంగంలో విశేష కృషి చేసిన వారిని ఎన్నిక చేసి ఈ పురస్కారాన్ని అందిస్తున్నారు. దానిలో భాగంగా జిల్లా నుండి మహేందర్‌కు ఈ సంవత్సరానికి పురస్కారం లభించింది. గత పదిహేనేండ్లుగా మహేందర్ వివిధ ప్రక్రియలలో సాహిత్య సేవ చేస్తున్నాడు.

ఇప్పటి వరకు వివిధ సామాజిక, సమకాలీన అంశాలపై ఆరు కవితా సంపుటాలతో పాటుగా తన సంపాదకత్వంలో నాలు సంకలనాలను అచ్చువేశాడు. ఈ నెల 10వ తేదిన హైదరాబాదద్‌లో సినారే కళాపీఠం వారి ఆధ్వర్యంలో తెలంగాణ తొలి సాహిత్య అకాడమీ పూర్వ అధ్యక్షులు డా. నందిని సిద్దారెడ్డి, అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో అతిథులచే మీదుగా ఈ సత్కారం జరపబడుతుందని నిర్వాహకులు తెలియజేశారు. మహేందర్‌కు పురస్కారం లభించడం పట్ల ఓరుగల్లు కవులు, రచయితలు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.

## తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత కేసిఆర్‌దే

### -మాజీ ఎంపిపి అరుణరాంబాబు

మరిపెడ,ఆగస్టు7,ప్రభాతవార్త



మండలంలోని 21తండాలను 48గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత మాజీ సిఎం కేసిఆర్‌దే అని మాజీ ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు అన్నారు. బుధవారం మున్సిపాలిటి కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో నూతన గ్రామపంచాయతీలుగా ఎంపికైన రూప్‌సింగ్‌తండా, రేఖ్యాతండా, ఎల్లారిగూడెం, అజ్మీర తండాలను ప్రకటించడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ల కాలంలో గ్రామాల, తండాల అభివృద్ధికి ఎమ్మెల్యేగా రెడ్యానాయక్ అందించిన సంక్షేమ ఫలాలు, చేసిన సేవలు మరువలేనివన్నారు. తెలంగాణ ప్రభుత్వం 500జనాభా కలిగిన గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేశారన్నారు. దీంతో గిరిజనులకు సర్పంచ్‌లు అయ్యే అవకాశం లభించిందని, తండాలను అభివృద్ధి చేసుకునే అవకాశం వారికే దక్కిందన్నారు. అనంతరం నూతన గ్రామపంచాయతీల ఏర్పాటు సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్, మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సీజనల్ వ్యాదులపై అప్రమత్తంగా ఉండాలి

### -ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వర్‌రావు

మరిపెడ,ఆగస్టు7,ప్రభాతవార్త



వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాదుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండి రోగాల భారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ నాగేశ్వర్‌రావు తెలిపారు. బుధవారం మండలంలోని పిహెచ్‌సి పరిధిలో ఉన్న తానంచెర్ల, బుర్హాన్‌పురం ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యసిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. దోమల నిర్మూలన, సీజనల్ వ్యాదులు ప్రబలకుండా పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, మురుగు కాలువల్లో నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉన్నచోట ఆయిల్‌బాల్స్ వేయాలన్నారు. దోమల వల్ల మలేరియా, చికెన్‌గునియా, డెంగ్యూ, ఫైలేరియా వంటి వ్యాదులు ప్రబలకుండా దోమల నివారణకై సర్వే నిర్వహించి యాంటి లారెల్ నీటి తొట్లలో, టైర్లు, కూలర్లు, ప్లాస్టిక్ కంటెయినర్లలో నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి, సూపర్‌వైజర్ సుదర్శన్, లక్ష్మి, ఝాన్సీ, ఏఎన్ఎంలు లలిత, రోజమణి, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

## చెక్‌డ్యాం మీదుగా పొంగిప్రవహిస్తున్న వరదనీరు నిలిచిపోయిన రాకపోకలు

గార్ల, ఆగష్టు7 ప్రభాతవార్త:



రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు, పైనుండి వస్తున్న వరదతాకిడితో గార్ల రాంపురం గ్రామ సమీనంలోని పాఖాలయేరు చెక్‌డ్యాం మీదుగా పొంగి ప్రవహించడంతో రాంపురం, మద్దివంచ గ్రామపంచాయితీల పరిది గ్రామాలకు గార్ల మండల కేంద్రానికి రాకపోకలు నిలిచిపోయాయి. చెక్‌డ్యాం మీదుగా వరదనీరు ఉపొంగి ప్రవహిస్తుండటంతో గార్ల బయ్యారం సిఐ భూక్య రవికుమార్ గార్ల ఎస్సై ఎన్. జీనత్‌కుమార్‌తో కలిసి సందర్శించి బారిగేట్లు ఏర్పాటు చేయించారు. చెక్‌డ్యాం సమీపంలోకి రాకూడదని, ఎటువంటి సహసాలు చేయరాదని వాహనాలను శుభ్రం చేయడం లాంటి పనులు చేయరాదని హెచ్చరించారు. పైనకురుస్తున్న వర్షాలకు వరదనీరు పెరిగే అవకాశాలు ఉండవచ్చని ప్రజలు జాగ్రత్తలు వహించాలని సూచించారు. చెక్‌డ్యాంమీదుగా రాకపోకలు సాగించకుండా పోలీస్‌బందో బస్తు ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు వరదనీటి తాకిడిని అంచనావేయాలని సూచించారు.

## ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

చెన్నారావుపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త



మండలంలోని సూర్యాపేట తండా గ్రామానికి చెందిన మృతుడు ఆటో డ్రైవర్ జాటోతు రవి కుటుంబానికి తోటి ఆటో డ్రైవర్లు తమవంతు ఆర్థిక సహాయం అందించారు. ఆటో డ్రైవర్ రవి ఇటీవలే మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆటో యూనియన్ విచారణ వ్యక్తం చేసి మరోసారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే తమ వంతు సహాయంగా మృతుని కుటుంబానికి 10వేల రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు సిద్ద ఉపేందర్, ముఖ్య సలహాదారులు నాంపల్లి సంపత్, యూనియన్ అధ్యక్షుడు బండారి సత్యం, ఉపాధ్యక్షులు సాదు రాజు, ప్రధాన కార్యదర్శి కొట్టం మోహన్, క్యాషియర్ ఉప్పుల రాజు, జాయింట్ సెక్రెటరీ అంద్ర చిన్నయ్య, కమిటీ మెంబర్లు కరెడ్ల శివ, జంగిల్ ప్రశాంత్, సుంకరి చిరంజీవి, వైనాల రాజేష్ పాల్గొన్నారు.

## ఆదివాసిలపై జరుగుతున్న దాఢులను అరికట్టాలి

గార్ల, ఆగష్టు7 ప్రభాతవార్త:




ఆదివాసి జాతిని జాగృతం చేసి వారి మనుగడకోసం పోరాడుతున్న వారిపై నిర్భాందాలు, దాఢులను అరికట్టాలని ఏఐటిఎఫ్ రాష్ట్రనాయకులు గుగులోత్ సక్రు డిమాండ్ చేశారు. ఆదివాసిల సమస్యలు, జరుగుతున్న దాఢులపై అవగాహన కల్పిస్తు బుధవారం మండల పరిధి కిష్టాపురం, నగరం గ్రామాలలో విస్తృతప్రచారం నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు అడవిలోని అత్యంతవిలువైన ఖనిజ సంపద అంతర్యాజీత మార్కెట్‌లో కోట్లల్లో ధరపలుకుతుందని ఈసంపదను కార్పోరేట్‌శక్తులు దోచుకపోతున్నారని, దోపిడికి వ్యతిరేకంగా పోరాటాలు సాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గిరిజనుల సాగులో ఉన్న పోడుసాగుదారులకు పాట్టాలివ్వాలని, ఐదవ, ఆరవ షెడ్యూల్ ఏరియాలో ఆదివాసులకు స్వయం పాలితమండలాలను ఏర్పాటు చేయాలని, షెడ్యూల్ ఏరియాలోని జల్‌జంగిల్ జమీన్లపై ఆదివాసులకు పూర్తిస్థాయిలో చట్టబద్దత హక్కులను కల్పించాలని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్టు ఎత్తిపోతల ద్వారా ఇచ్చే సాగునీరును భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల గిరిజనుల భూముల ఏజన్సి సాగునీరుకే ప్రధమప్రాముఖ్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల9న ఇల్లందు మండలం గార్ల, గూడూరు మండల కేంద్రాలలో, ఏజన్సి గ్రామాల్లో ఆదివాసిల హక్కులను కాపాడాలంటు సదస్సులు, ర్యాలీలు నిర్వహించడంతో పాటు కొమరంభీం విగ్రహాలకు నివాళ్ళు అర్పించాని అందుకు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో శేషయ్య, లక్ష్మీనారాయణ, కిషన్, రవి, మంగయ్య, తదితరులున్నారు.

## ముత్తమ్మకు నివాళులర్పించిన బీఆర్ఎస్‌నాయకులు

దేవరుప్పుల, ఆగస్టు 7 ప్రభాతవార్త :

దేవరుప్పుల మండలకేంద్రానికి చెందిన ఉడుగు ముత్తమ్మ (103) మరణించగా బుధవారం ఆమె భౌతికకాయాన్ని బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్, మాజీ ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం, మండలపార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. కార్యక్రమంలో మండలపార్టీ సీనియర్ నాయకులు కారుపోతుల భిక్షపతి, ఏల సుందర్, జోగుసోమనర్సయ్య, ఇనుముల రంగయ్య, భాషిపాక అబ్బయ్య, చింత యాదగిరి, తాటిపెల్లి మహేష్, గొడిశాల మల్లేశ్, సారంగపాణి, అశోక్‌రెడ్డి, ఉప్పల్‌రెడ్డి, కారుపోతుల శ్రీను పాల్గొన్నారు.



## ప్రపంచ ఆదివాసి దినోత్సవంను జయప్రదం చేయాలి

భూపాలపల్లి, ఆగస్టు07, ప్రభాతవార్త



తుడుందెబ్బ, ఆదివాసి గిరిజన సంఘం, నాయకపోడ్ సేవా సంఘం ఆద్వర్యంలో ఆగస్టు 9న జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవంను జయప్రదం చేయాలని ఆయా సంఘాల నాయకులు పిలుపు ఇచ్చారు. తుడుందెబ్బ జిల్లా అద్యక్షులు బద్ది సమ్మయ్య, వర్కింగ్ ప్రసిడెంట్ గొరిగే కిరణ్‌కుమార్, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్, ఆదివాసి జేఏసి జిల్లా కన్వీనర్ కుడిమెత చిన్న సమ్మయ్య మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవంను పురస్కరించుకొని ఆగస్టు 9న కాటారం మండల కేంద్రంలో భారీ ర్యాలీ, సభ నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ సభకు ఆదివాసి ప్రజానికం అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఆగస్టు 9న నిర్వహించే ఆదివాసి దినోత్సవంకు ప్రభుత్వ పరంగా నిధులను కేటాయించాలని, గిరిజన విద్యా సంస్థలకు సెలవు మంజూరు చేయాలని కోరుతూ బుధవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశామన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్ని మండల కేంద్రాల్లో భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించటం జరుగుతుందన్నారు. ఆదివాసి దినోత్సవానికి ఆదివాసి సంస్కృతి, సాంప్రదాయాలు, కళలు ఉట్టిపడే విధంగా ప్రదర్శన ఉంటుందని, అదే విధంగా అంతరించి పోతున్న తెగలను, సంస్కృతిని, సాంప్రదాయాలను, కళలను, భాషను పరిరక్షించుకోవాల్సిన భాద్యత ఆదివాసి పౌరులపై ఉందన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అనేక సమస్యలు ఉన్నందున అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండటం జరుగుతుందని, కావున ఈ దినోత్సవాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి జిల్లాలో డిటిడిఓ కార్యాలయంను ఏర్పాటు చే యాలని కోరారు. అదే విధంగా నాన్ షెడ్యూల్ గ్రామాలను షెడ్యూల్ ఏరియాలో కలపాలని, నాయకపోడ్ తెగకు ఎస్టీ జాబితాలో ప్రత్యేక సీరియల్ నెంబర్ కేటాయించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు భీముని శరత్, ముంజం సారయ్య, పిల్లి నాగయ్య, త్రిగేసి రాజేశం, కాలినేని సాంబయ్య, గంట శేఖర్, మేకల తిరుపతి, సూదుల శంకర్, అశోదుల కుమార్, మడకం సురేష్, మదకం నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

చెన్నారావుపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త



చెన్నారావుపేట మండల కేంద్రంలో బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బుధవారం అందించారు. గ్రామానికి చెందిన మర్రి రమేష్ కుమారుడు మర్రి నవీన్ అనారోగ్యానికి గురై ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందాడు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో సీఎంఆర్ ద్వారా 2లక్షల 50వేల రూపాయలు మంజూరయ్యాయి. అట్టి సిఎం రిలీఫ్ ఫండ్ ఎల్‌ఓసిని స్థానిక కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఎల్‌ఓసి రావడానికి కృషి చేసి తన కుటుంబానికి సహకరించిన ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్లపల్లి నర్సయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చేవ్వ వెంకన్న, జేపాల్ రెడ్డి, చిట్టె రవి, ప్రతాప్ రెడ్డి, యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు లక్క రాజు, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలను వృదాకానివ్వం

దుగ్గొండి, ఆగస్టు 7, ప్రభాతవార్త

అమరవీరుల త్యాగాలను ఎప్పుడు మరిచిపోమని ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు అన్నారు. మండలంలోని రేబల్లె గ్రామంలో బుదవారం గటిక వీరస్వామి 33వ వర్థంతి సందర్భంగా ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరుల ఆశయాలను ఎప్పుడు కొనసాగిస్తామన్నారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే అమరజీవి మద్దికాయల ఓంకార్ బడుగు,బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. గ్రామ గ్రామాన ఎంసిపిఐయు పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరు నిరంతరం పాటుపడాలన్నారు. నాయకులు పేరబోయిన చేరాలు, గీసపాక కొమురయ్య, పేరబోయిన ఐలోని, గటిక మొగిళి, సుధాకర్, లాసాని బాబురావు, సిరబొమ్మల భాస్కర్, పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

చెన్నారావుపేట, ఆగస్టు 7, (ప్రభాతవార్త



మండలంలోని అమినాబాద్ మోడల్ హైస్కూల్లో చెన్నారావుపేట పోలీసు వారి ఆధ్వర్యంలో బుధవారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. స్వచ్ఛదనం,పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటేందుకు నెక్కొండ సీఐ చంద్రమోహన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నాటిన మొక్కలను కాపాడుకొని పర్యావరణాన్ని పెంపొందించాలన్నారు. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థులు చదువులతోపాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అరుణ్, వైస్ ప్రిన్సిపాల్ శేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్కూల్‌కు కంప్యూటర్ అందజేసిన సంఘమిత్ర ట్రస్ట్

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 7, (ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకు వారికి అవసరమయ్యే సాంకేతిక పరిజ్ఞానం కొరకై జంగేడు ప్రభుత్వ పాఠశాలకు బుధవారం కంప్యూటర్ సిస్టంను సమకూర్చినట్లు సంఘమిత్ర ట్రస్ట్ చైర్మన్ గుర్రపు రవీందర్ మరియు హరికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా జంగేడు ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు చిలువేరు అశోక్ మాట్లాడుతూ తమ ఆహ్వానం మేరకు సంఘమిత్ర ట్రస్ట్ ముందుకు వచ్చి విద్యార్థులకు కంప్యూటర్ సిస్టం అందించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు వసతుల కల్పనకు దాతలు ముందుకు రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం మరియు ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## కోటగుళ్లకు రూ.5వేలతో పూజ సామాగ్రి వితరణ

గణపురం, ఆగస్టు 7, (ప్రభాతవార్త



మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళకు గణపురం వాస్తవ్యులు వ్యాపార రీత్యా వరంగల్‌లో నివాసం ఉంటున్న వెనిశెట్టి పంచాక్షరయ్య, రాజకుమారి, బచ్చు పున్నమ్ చందర్ లత, బాదం రాజేంద్రప్రసాద్ శైలజ దంపతులు రూ. 5 వేలతో స్వామివారికి పూజా సామాగ్రిని అందజేశారు. శ్రావణమాసం చవితి బుధవారం పర్వదినం సందర్భంగా స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించి పట్టువస్త్రాలను సమర్పించారు. అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని పూలమాలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయానికి పూజ సామాగ్రి అందజేసిన దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## సచ్ఛ పచ్చదనంలో భాగస్వాములు కావాలి

పాలకుర్తి, ఆగస్టు 7 (ప్రభాతవార్త :

పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలో స్వచ్ఛ పచ్చదనం కార్యక్రమంలో ఎంపీడీవో రాములు పాల్గొని పరిసరాల పరిశుభ్రత, సైడ్‌కాలువలను వాటిలో కూరుకపోయిన చెట్లను తొలగించడంవల్ల పరిశుభ్రంగా ఉంటుందన్నారు. అలాగే తాగునీరు కలుషితం కాకుండా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలన్నారు. దోమల నుంచి అరికట్టేందుకు చెత్తా చెదారం తొలగించాలని, అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ రాకేష్, కార్యదర్శి లింగయ్య, బెల్లి దేవేందర్, గ్రామసిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లుతున్న ఆలయ ఉద్యోగులకు సన్మానం

పాలకుర్తి, ఆగస్టు 7 (ప్రభాతవార్త :



పాలకుర్తి మండలకేంద్రంలో శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసి బదిలీపై వెళ్లుతున్న ఆలయ ఉద్యోగులు ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న ఆలయ అర్చకులు సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆలయ ఈవో మాట్లాడుతూ ఉద్యోగి బదిలీ సహజమని, ఆలయ అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. ఆలయంలో పనిచేసిన జూనియర్ అసిస్టెంట్ బండారు శ్రీనివాస్, సిద్దేశ్వరస్వామి ఆలయం కొడ్వటూరుకు బదిలీకాగా, బోనగిరి అశోక్ శ్రీకోదండ రామస్వామి ఆలయం నవాబుపేటకు బదిలీ అయ్యారు.

## జోరువానలు..పొంగిపొర్లుతున్న వాగులు

కరకగూడెం,(ప్రభాతవార్త:



జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. కరకగూడెం మండలంలో బుధవారం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలకు వాగులు, వంకలు పొంగుతున్నాయి. మండలంలోని పలు గ్రామాలకు రాకపోకలకు అంతరాయంఏర్పడింది. పంటలకు కూడా నష్టం వాటిల్లుతోంది. పొంగుతున్న వాగులను అధికారులుపరిశీలించారు. ఘటనా స్థలాలవద్ద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ప్రజలను అప్రమత్తం చేశారు. భారీ వర్షాలు ఉన్నందున రహదారులు కోతకు గురవుతున్నాయని అత్యవసరమైతే తప్పా బయటకు రావద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగప్రసాద్. ఇంచార్జ్ ఎంపీడీవో కుమార్, ఎస్ఐ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు..

## సిఎం సహాయనిధి నిరుపేదలకు వరం : ఎమ్మెల్యే

డిండి, ఆగస్టు 7,(ప్రభాతవార్త

ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేద కుటుంబాలపాలిట వరమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పేర్కొన్నారు. బుధవారం డిండి మండలకేంద్రంలోని ఈజె గార్డెన్‌లో జరిగిన సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా 67 మంది లబ్ధిదారులకు 20లక్షల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు రాజేష్‌రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, పిఏసిఎస్ చైర్మన్ జాలె నర్సింహారెడ్డి, బుచ్చిరెడ్డి, పార్టీ నాయకులు భాస్కర్‌రెడ్డి, నాగార్జున రెడ్డి, జంగారెడ్డి మాజీ సర్పంచ్ మేకల సాయమ్మ కాశన్న, బాదమోని శ్రీనివాస్‌గౌడ్, గుర్రం రాములు, మూడవత్ భీముడు లక్పతినాయక్, లక్ష్మారెడ్డి, రామ లక్ష్మయ్య, పర్వతాలు, పోషాల్, పోలం లక్ష్మణ్, వావిళ్ళ సలయ్య, ఏం ఎ ఖలీం, గడ్డమీది సాయి, పున్న దినేష్, సాయిబాబా, ఉమర్ ఖాదర్ రహీం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయం అంటే అంటే పండుగ

డిండి, ఆగస్టు 7,(ప్రభాతవార్త

డిండి మండల పరిధిలోని వీరబోయినపల్లి గ్రామ సమీపంలో డిండి లిఫ్టు ఇరిగేషన్ టన్నుల భూమి పూజ కార్యక్రమానికి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి డిండి లిఫ్టు ఇరిగేషన్ టన్నెల్‌కు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఈ ప్రాజెక్టు ద్వారా మత్స్య కార్మికులకు, రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. 9నెలలలో ప్రాజెక్టును పూర్తి చేసి రైతులకు సాగు నీరు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ, అన్నిశాఖల అధికారులు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, పార్టీ అధ్యక్షులు రాజేష్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి దేవేందర్ రావు, సిరాజ్ ఖాన్, జాలె నర్సింహారెడ్డి, పాల్గొన్నారు.

## కూలీల కొరత.. ఖర్చుల మోత

### జోరందుకున్న వ్యవసాయ పనులు

### వరినాట్లకు దొరకని కూలీలు

### ఎకరానికి 6 వేలకు పైగా వ్యయం

### ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్న కూలీలు

కరకగూడెం,(ప్రభాతవార్త:



ఈ ఏడాది వానలు సమృద్ధిగా పడడంతో చెరువులు నిండాయి. పంటలకు సరిపడా నీరు ఉండడంతో మండలంలో రైతాంగం పెద్ద ఎత్తున సాగుకు సిద్ధమైంది. అన్ని ప్రాంతాల్లో వరినాట్లు జోరందుకోవడంతో కూలీలకు డిమాండ్ ఏర్పడింది. నాటు వేసేందుకు కూలీలు దొరక్క ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఎకర పొలంలో నాటు వేసేందుకు రూ.5 వేలలోపు అవుతుండేది. ఈ ఏడాది కూలీల కొరతతో ఎకరానికి రూ 6 వేల నుంచి 7 వేల వరకు ఖర్చు చేయాల్సి వస్తుంది. నాటు వేసేందుకు మహిళలకు రూ 350. పురుషుడికి 500 ఇస్తున్నారు గ్రామాల్లో మహిళలు జట్టుగా ఏర్పడి ఎకరానికి రూ.5500 నుంచి 6 వేల వరకు తీసుకుంటున్నారు. దూరమైతే ఆటో ఖర్చులను రైతులే భరించాల్సి వస్తుంది. కూలీల కొరత తీవ్రంగా వేధిస్తోంది దాంతో పలువురు రైతులు తమ పొలాల్లో నాటు వేసేందుకు ఇతర ప్రాంతాలనుంచి రప్పించుకుంటున్నారు తాజాగా కరకగూడెం మండలంలో వరినాట్లు వేసేందుకు ప్రత్యేకంగా బెంగాల్ నుంచి కూలీల దిగుమతి చేసుకుంటున్నారు. పది మంది చొప్పున మగవారు బృందాలుగా ఏర్పడి ఎకరాకు ఇంత అని గుత్తా మాట్లాడుకుంటున్నారు. ఎకరాకు 5500 తీసుకుంటున్నారు. 10 మంది బృందం కూలీలు ఒక్కరోజులో మూడెకరాల వరకు నాట్లు వేస్తున్నారు. స్థానికంగా ఉన్న కూలీలకు కూలి రేట్లు అధికంగా ఉండడంతో రైతులంతా బయటనుంచి కూలీలను తెచ్చేందుకు మొగ్గు చూపుతున్నారు. సాధారణంగా స్థానికంగా ఒక మగ మనిషికి

ఒక్కరోజు కూలీ కింద వెయ్యి రూపాయల నుంచి పన్నెండు వందల వరకు ఇస్తుండగా ఆడవారికి ఐదు వందలనుంచి ఏడు వందల వరకు ఇస్తున్నారు పైగా పనికూడా సాగడం లేదని రైతులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో స్థానికులకంటే ఇతర ప్రాంతాల వారే బెటర్ అని భావిస్తున్న రైతులు ఇతర ప్రాంతాలనుంచి కూలీలను తీసుకవస్తున్నారు అంతే కాదు బెంగాల్ నుంచి వస్తున్న మగవారి బృందం నాటును నిటారుగా నిలబడేటట్లు వేయడంతో దిగుబడి అధికంగా వస్తుందనే నమ్మకం కూడా రైతులలో ఏర్పడింది. అన్నిటిని బేరీజు వేసుకుంటున్న రైతులు బెంగాల్ కూలీలే బెటర్ అని భావిస్తున్నారు

**ముదురుతున్న నార్లు**

కూలీల కొరతతో రైతులు పోసుకున్న వరినార్లు ముదిరిపోతున్నాయి. 20 రోజుల నుంచి 40 రోజులలోపు వరినాట్లు వేసుకోవాల్సి ఉండగా కూలీలు దొరక్క నాటుకు ఆలస్యమవుతోంది. నారు పోసుకొని రెండు నెలలు దాటుతున్న దొరకని పరిస్థితి ముదిరిన నాటు వేస్తే దిగుబడిపై ప్రభావం పడే ప్రమాదం ఉండడంతో వ్యయం ఎక్కువైనా తప్పని సరి పరిస్థితుల్లో నాటు వేసేందుకు అదనంగా చెల్లించి కూలీలను తీసుకొనివచ్చి నాటు వేయించుకుంటున్నారు. ఆయా ప్రాంతాల్లో రైతులు రవాణా ఖర్చులు భరించి ఇతరు ప్రాంతాల నుంచి కూలీలను తీసుక వెళ్లి నాట్లు వేయించు కుంటున్నారు.

**అందరూ ఒకేసారి నాట్లు వేయడంతోనే ఇబ్బంది**

మండలంలో ఈ ఏడాది వానాకాలంతో 16 వేల ఎకరాల్లో వరి సాగు అవుతుందని అంచనా ఇప్పటి వరకు సుమారు 10 వేల ఎకరాల్లో నాట్లు పూర్తి ఆయ్యాయి. అందరూ ఒకేసారి నాట్లు వెయ్యడంతో కూలీల కొరత ఏర్పడుతోంది రైతులు వరి సాగే కాకుండా మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేసుకోవాలని వెద జల్లే పద్ధతి రైతులకు అవగాహన కల్పిస్తున్నాం రైతులు ఆందోళన చెందొద్దు ఆలస్యమైనా వరినాట్లు వేసుకోవచ్చు వ్యవసాయ అధికారి చటర్జి కరకగూడెం మండలం

**వలస కూలిలతో..వేయించా**

**ముంజాల సాయిబాబా**

ఈ ఏడాది 50 ఎకరాల్లో వరిసాగు చేస్తున్నాను నాటు వేసేందుకు కూలీల కోసం ఎంతతిరిగినా దొరకడం లేదు ఇతర ప్రాంతాల నుంచి ఆటోలలో తీసుకొస్తున్నందుకు వారితో ఎకరాకు రూ.6 వేలు ఖర్చు అయ్యింది నాటు వేసే మిషన్లు అందుబాటులో ఉంటే బాగుంటుంది..